30-7Pg1exHMNWJQE.qxd:30-7Pg1exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1

సోపతి
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 181 పేజీలు: 12 వెల: 6.50

అక్టోబర్ 4 నుండి 12 దాకా తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు 3లో

కోచింగ్ సెంటర్‌లో అంతా నరకమే 5లో



సోమవారం శ్రీశైలం డ్యాం మూడు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదలచేస్తున్న దృశ్యం

## శ్రీశైలానికి పోటెత్తిన వరద

# తెరచిన 3 గేట్లు


### సాగర్‌కు పరుగులిడుతున్న కృష్ణమ్మ

### నిండు కుండలా రిజర్వాయర్

**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త:** శ్రీశైలం జలశయం అంటేనే గుర్తుకు వచ్చేది బహుళార్ధసాదక ప్రాజెక్టుగా పేరొందింది.ఈప్రాజెక్టు ప్రజల దాహార్తిని తీర్చేందుకు,పంటపొలాలకు సాగునీటికి, జలవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మించబడింది.ఈక్రమంలోనే జలశయంకు ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా అత్యధిక క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసే >>2

# పాస్ పుస్తకాలపై ఇక రాజముద్ర

- రైతులు, భూ యజమానులకు క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్‌పుస్తకాలు
- తన బొమ్మ కోసం రూ. 15 కోట్లు వృధా చేసిన జగన్
- రెవెన్యూ కార్యాలయాల్లో మార్పులు తెస్తాం
- ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేందుకు కొత్త చట్టాలు అవసరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జులై29, ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు,భూయజమానులకు అందించే పట్టాదారు పాస్ పుస్తకాలపై కచ్చితంగా రాజముద్ర ఉండాలని సిఎం చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశించారు. పట్టాదారు పుస్తకం చూస్తే రైతులకు భరోసా కలిగించేదిగా ఉండాలన్నారు.పార్టీల రంగులు,నేతల ఫోటోలు ఉండకూడదని చంద్రబాబు స్పష్టం చేసారు..రెవెన్యూ,రిజిస్ట్రేషన్ల శాఖలపై సిఎం చంద్రబాబు సమీక్షను సోమవారం నిర్వహించారు. రెవెన్యూశాఖలో ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో అత్యంతలోతుగా చర్చించారు. తాము రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకం నమునాను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఆయన కొన్ని సూచనలు చేసారు.మదనపల్లి ఆర్డీఎ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ దస్త్రాలు దగ్ధం వంటి ఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు,గత అయిదేళ్లల్లో తెచ్చిన చట్టాలు ,దుర్వినియోగమైన తీరు, సంస్కరణలు పేరుతో చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానం, భూవివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు,భూకబ్జాలు అరికట్టేందుకు కొత్త చట్టాలు తీసుకుని వచ్చే అంశాలు ఈ సమీక్షల్లో చర్చించారు.

మదనపల్లె ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, గత అయిదేళ్లలో తెచ్చిన చట్టాలు, దుర్వినియోగమైన తీరు,సంస్కరణల పేరుతో చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానం, భూవివాదాలు పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భూ కబ్జాలు అరికట్టేందుకు కొత్త చట్టాలు తెచ్చే అంశాలు చర్చకు వచ్చాయి, ఏపీ భూమి హక్కు చట్టం,రీసర్వే,విద్యుత్తు సంస్థలు, వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు. పేదలకు సెంటు స్థలాలు,రెవెన్యూ వ్యవహారాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై రెవెన్యూ అధికారులు అందించిన నివేదిక సిఎం చంద్రబాబు క్షుణంగా అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏం జరిగిందో తెలియనంతగా రెవెన్యూ అధికారులున్నారా అని ప్రశ్నించారు.నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నమునా టైట్లింగ్ యాక్ట్ స్ఫూర్తికి భిన్నంగా గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రూపొందించింది.ఆ చట్ట నిబందనలతో ప్రజల భూములకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ప్రమాదకరమైన ఈ చట్టాన్ని ఎక్కడ ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని రాలేదు.భూముల రీసర్వే నిర్వహణకు సమయం ఇవ్వనందున తుది రికార్డుల్లో అనేక తప్పులు దొర్లాయి.రాజముద్రకు బదులుగా భూముల హక్కుల పత్రాలపై జగన్ ఫోటోలు వేయడాన్ని ప్రస్తావిస్తూ ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. విశాఖ పట్టణంలో రామానాయుడు స్టూడియోను నిబంధనలకు విరుద్ధంగా నివేశన ప్రాంతంగా మార్చడం, వివాదస్పద సీబీపీఎస్‌సీ భూముల్లో మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణకు భవన నిర్మాణ ప్రాజెక్టులకు ఎలా అనుమతినిచ్చారు.రూ.65కోట్లు విలువైన టిడిఆర్ బాండ్‌లు జారీ చేసారు. ఎన్‌సిసి, దసపల్లా, హయగ్రీవ భూములు స్వాహా చేసారు. శారదా పీఠానికి కొత్తవలసలో అత్యంత విలువైన 15 ఎకరాలు భూమిని ఎకరం రూ.1చొప్పున కేటాయించారు. కేటాయింపు జరిగి 20 ఏళ్లు దాటిన ఎసైన్డ్‌భూములపై యాజమాన్య హక్కులు కల్పించేలా గత ప్రభుత్వం చేసిన చట్టం మేరకు 9,93,284 ఎకరాలును 22(ఎ), జాబితానుంచి తప్పించారు.ఆ తరువాత అధికార పార్టీ నాయకులు ఈ భూములన్నింటిని తక్కువ ధరకు కొట్టేసారు. తీవ్ర అవకతవకలకు పాల్పడిన నలుగురు తహసీల్దార్లు డిస్మిస్, నిర్భంద పదవీ విరమణ,10 మంది హోదా తగ్గింపుకు సిసిఎల్ఎ ఆదేశాలిస్తే ఎందుకు గత ప్రభుత్వం వారికి శిక్షను తగ్గించింది అనే అంశంపైన సమాచారం అవసరమన్నారు. సాగు భూముల్లో అక్రమ లేఅవుట్లు వేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయేతర భూములుగా మార్చేసుకున్నారు.,నాన్ ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చే భూములను 22(ఎ) జాబితాలో పెట్టించి,వారిపై వత్తిడి తెచ్చి >>2

## మదనపల్లె సబ్‌కలెక్టరేట్ దగ్ధంపై

# ముమ్మర దర్యాప్తు

### ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

### వైఎస్సార్సీ నాయకుల ఇళ్ల సోదాలతో బిగుస్తున్న ఉచ్చు



ఆర్డీఒ మురళి



ఆర్డీఒ హరిప్రసాద్



సీనియర్ అసిస్టెంట్ గౌతం

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనలో దస్త్రాల దహన కేసుకు సంబంధించి గత వారం రోజులుగా సిఐడి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తుచేస్తున్నారు. ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు ఎంఎస్.మురళి, హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజలను ప్రభుత్వం సస్పెండ్‌చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటికే ఈ అగ్నిఘటనకు సంబంధించి వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు పంపి, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో దగ్ధమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్ల వివరాలు, అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి ఘటన రోజే డిజిపి ద్వారక తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయిన్నర్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణలు మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రమాద సంఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే.

వారం రోజుల తరువాత ఈ ప్రమాదానికి కారకులుగా పేర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. ఓ వైపు ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం, వైఎస్సార్సీ నేతల ఇళ్లల్లో పోలీసులు గత నాలుగు రోజులుగా సోదాలు చేస్తున్నారు. మంత్రి అనుచరునిగా పేర్కొంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డి, పిఎ శశికాంత్, మాజీ ఎమ్మెల్యే >>2

## అర్హులైన పేదలకు 2029కల్లా ఇళ్లు

### -మంత్రి పార్థసారధి



**విజయవాడ, జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి 2029 నాటికి కల్లా శాశ్వతంగా ఉండే ఇళ్లు కట్టించి ఇస్తామని సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖాలమంత్రి కొలసు పార్థసారథి స్పష్టం చేసారు. సచివాలయంలో ఆయన ప్రసార, ప్రచురణమాధ్యమాలసమావేశ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ మరో వంద రోజుల్లో 1.25లక్షల మందికి గృహనిర్మాణాల లక్ష్యంగా ఇళ్లనిర్మాణం జరుగుతుందన్నారు. ఏడాదిలో 8.25లక్షల గృహాలను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కేంద్ర పథకాల ఆసరాతో >>2



బొబ్బిలి ఎంఎల్ఏ బేబినాయన తీసిన పులుల ఫోటోల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## శ్రీశైలం నుంచి శేషాచలందాకా

# అటవీ కారిడార్

### పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

### 'గ్లోబల్ టైగర్స్ డే'లో డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పులుల సంరక్షణ విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులను ఆదేశించారు. వాటి సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉందన్నారు. అడవుల నుంచి పులులు జనజీవన స్రవంతిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.శ్రీశైలం నుంచి శేషాచలం వరకు అటవీ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.గ్లోబల్ టైగర్స్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరి లోని అరణ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్ రాష్ట్రంలో పులుల సంరక్షణ, అభయారణ్యంలో చేపడుతున్న చర్యలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్, నల్లమల్ల అరణ్య ప్రాంతాల్లోని పులుల >>2

# 2న కేబినెట్ భేటీ

**విజయవాడ.జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఆగస్టు2 నిర్వహించనున్నారు. ఉదయం 11గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఈ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఇటీవల కేంద్ర ఆర్థిక ప్రణాళికలో రూ.15వేల కోట్లు నిధుల కేటాయింపు,అమరావతి,పోలవరం,ఇసుక ,మద్యం పాలసీలు ఇతరంశాలపై లోతుగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా ఆయా శాఖల నుంచి కీలక సమాచార దస్త్రాలను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించినట్లు సమాచారం.

# వైద్య రంగానికి పెద్ద పీట



సోమవారం అనంతపురంలో సర్వజన ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విప్లవాత్మక మార్పులు

### రోగులకు చిరునవ్వుతో వైద్యసేవలు అందించాలి

### రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్‌యాదవ్ పరిశీలించి డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి మంత్రి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అనేక మంది రోగులతో మాట్లాడడం జరిగిందని, అనేక ఇబ్బందులు లోటుపాట్లు వాస్తవమని, పరిమితంతో కూడిన మౌలిక సదుపాయాలు, పడకల సంఖ్య మెడికల్ స్టాఫ్, పారామెడికల్, ఫార్మసీసిబ్బంది కొరత ఉన్న అనంతపురం జిజెహెచ్ వారు నాణ్యమైన సేవలు అందిస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఈ ఆసుపత్రి ఉన్నప్పటికీ >>2

## ఆగస్టు 15న 100

# అన్న క్యాంటీన్లు

**విజయవాడ, జులై29,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ ప్రాంతాల్లో ఆగస్టు 15న వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగిలిన 83 క్యాంటీన్లను సెప్టెంబరు నెలాఖరుకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. 183 క్యాంటీన్లను ఒకే రోజు ప్రారంభించాలని మొదట భావించినా కొన్ని చోట్ల భవన నిర్మాణ పనుల్లో జాప్యమయ్యే అవకాశం ఉందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీంతో రెండు విడతల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2014-19లో టిడిపి హయాంలో రూ.5కే పేదలకు భోజనం అందించడానికి ఏర్పాటుచేసిన అన్న కాంట్యీన్లను గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసింది. క్యాంటీన్ల భవనాలను వార్డు సచివాలయాలకు, మున్సిపల్ కార్యాలయాలకు కేటాయించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే వీటిని తిరిగి తెరవడానికి ఏర్పాట్లు చేస్తోంది. క్యాంటీన్ల భవనాలకు మరమ్మతులు చేసి, వాటిలో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు విడుదల చేసింది. గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన, అసలు పనులే ప్రారంభించనిచోట కొత్త క్యాంటీన్ భవన నిర్మాణాలకు టెండర్లు పిలిచి పనులు అప్పగించింది. తొలివిడతగా వంద క్యాంటీన్లను స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడానికి ఇటీవల టెండర్లు కూడా పిలిచారు. మొత్తం ప్రక్రియను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తి చేయాలని పుర, నగరపాలక సంస్థలకు ప్రభుత్వం ఆదేశించింది.

# గంగ రిజర్వాయర్ వద్ద ప్రమాదం

### ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు మృతి, విషాదంగా మారిన సరదా



రిజర్వాయర్‌లో గాలింపు చర్యలు జరుపుతున్న దృశ్యం

**దువ్వూరు, జులై 29, ప్రభాతవార్త:** దువ్వూరుకు సమీపంలోని చల్లబసాయిపల్లె సమీపం వద్ద గల తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన రిజర్వాయర్-1 వద్ద ముగ్గురు యువకుల సరదా విషాదంగా మారింది. వివరాల్లోకి వెళితే చల్లబసాయిపల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ వద్దకు ప్రతి రోజు సందర్శకులు వస్తూ ఉంటారు. అక్కడ సరదాగా గడిపేందుకు భోజనాలు చేసి అక్కడే ఈత కొడుతూఉంటారు. అందులో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన పవర్‌హౌస్ రోడ్డుకు చెందిన ఎస్.కె ముదసీర్(22), మౌలానా ఆజాద్ వీధికి చెందిన పట్నం రహమతుల్లా(23), సుందరాచార్యుల వీధికి చెందిన వేంపల్లి షాహీద్(23)లు సరదాగా ఆదివారం మధ్యాహ్నం అక్కడికి వెళ్లారు. ముగ్గురు యువకులు తమ మోటార్ సైకిల్‌లను సమీపంలోని గోశాల వద్ద ఉంచి రిజర్వాయర్ నీటి వద్దకు వెళ్లి సరదాగా సెల్ఫీ దిగారు. సరదాగా దిగిన సెల్ఫీని ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో స్నేహితులకు, తెలిసిన వారికి >>4

## సచివాలయ ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎ పెంపు

**విజయవాడ, జులై29, ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయం, హెచ్‌ఒడి కార్యాలయ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్తను చెప్పింది,వారి ఇంటి అద్దె రాయితీ(హెచ్‌ఆర్‌ఎ)ని ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతంఉన్న 16శాతం హెచ్‌ఆర్ ఎను 24 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మొత్తం రూ.25 వేలకు మించకుండా వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థికశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తమకు పెరిగిన ఇళ్ల అద్దెలను దృష్టిలో ఉంచుకుని హెఆర్‌ఎను పెంచాలని సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని >>2



సోమవారం హైదరాబాద్‌లో విజయమ్మతో భేటీ అయిన జెసి ప్రభాకర్ రెడ్డి

# విజయమ్మతో జెసి ప్రభాకర్‌రెడ్డి భేటీ

## ఎపి రాజకీయాల్లో మరో సంచలనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై29:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. వైఎస్సార్ అధినేత వైఎస్ జగన్, ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తల్లి విజయమ్మతో జెసి బ్రదర్స్‌లో ఒకరైన టిడిపి సీనియర్ నేత ప్రభాకర్‌రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో విజయమ్మ ఇంట్లో ఈ సమావేశం జరిగింది. విజయమ్మను ఆప్యాయంగా పలకరించిన జెసి... ఆమె యోగక్షేమాలు అడిగడి తెలుసుకున్నారు. ఇద్దరూ మర్యాదపూర్వకంగా ఆప్యాయంగా మాట్లాడుకున్నట్లు బయటకు వచ్చిన ఫోటోలను బట్టి తెలుస్తోంది. విజయమ్మ, జెసి కుటుంబం మధ్య బంధుత్వం కూడా ఉండటంతోనే ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసినట్లు చెబుతున్నారు. ఇద్దరూ చాలా సేపు భేటీ అయినప్పటికీ వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న విషయాలు మాత్రం తెలియరాలేదు.

విజయమ్మ ఆరోగ్యం బాగాలేదన్న సమాచారం తోనే ఆమెను పలకరించేందుకు వెళ్లారని ప్రభాకర్‌రెడ్డి అనుచరులు చెబుతున్నారు. ప్రభాకర్‌రెడ్డి కూడా ఈ విషయంపై మాట్లాడక పోవడంతో వారి మధ్య ఏం చర్చకు వచ్చిందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.

# ముమ్మర దర్యాప్తు

>> నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, సర్పంచ్ భర్త అక్కులప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లునుకూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈకేసులో క్లూ లభిస్తే వైఎస్సార్సీ నేతలకు ఉచ్చు బిగిస్తుందని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోనే మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదం సంచలనం రేపింది. స్వయాన సిఎం చంద్రబాబునాయుడు స్పందించి ఈ ఘటనపై నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. భూ బాధితులు కూడా సబ్‌కలెక్టరేట్‌లోని అధికారులకు ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కూడా భూ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవర్గంపై ఆరోపణలు ఎక్కువుగా వస్తు న్నాయి. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన కీలకమైన వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయనున్నట్లు విశ్వసనీయ సమచారం. సస్పెండ్‌కు గురైన ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌న కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిసింది. సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనకు సంబంధించి కర్నూల్ రేయింజ్ డిఐజి కొయాప్రవీణ్, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు విచ్చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# హెచ్‌ఆర్‌ఏ పెంపు

>> డిమాండ్ చేస్తున్నారు. అయితే 12వ పీఆర్సీ సిఫారసులు ఇంకా రానందున 2025 జూన్ వరకు ఈ హెచ్‌ఆర్‌ఎ అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో నివాశితముంటున్న సచివాలయ ఉద్యోగులకు మంచి ఊరట లభిస్తుంది.

# ఇక రాజముద్ర

>> చాలా తక్కువ ధరలకు కొట్టేసారు. ఇళ్లస్థలాల్లో భారీ దోపిడికి పాల్గద్దారు. ఈ స్థలాల కోసం అధికార పార్టీ నేతలు తక్కువ ధరలకు స్థలాలు కొని అధిక ధరలకు విక్రయించారు. ఈ వ్యవహారాలపై అధికారులకు అవగాహనలేదని ఎలా అనుకోవాలన్నారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న అవినీతి అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసామన్నారు. రెవెన్యూశాఖలో అనేక అవకతవకలున్నాయి, ఇవ్వన్ని మన దృష్టిలోకి రావాల్సి ఉందన్నారు. ఇంకా లోతుగానే అధ్యయనం చేయండి. గత ప్రభుత్వ పెద్దలు, వారికి సహకరించిన అధికారులు తదితరంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి , రెవెన్యూ శాఖను కచ్చితంగా ప్రక్షాలన చెద్దామని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు, ఇప్పటికే ఈ శాఖ గురించి విడుదల చేసిన శ్వేత పత్రం ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేలా కొత్త చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉంది, ఎటువంటి కొత్త చట్టాలు తేవాలని అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో చర్చించారు. గత అయిదేళ్లలో రెవెన్యూ శాఖలో తెచ్చిన చట్టాలపై అధికారులతో చర్చించారు. పెరిగిన భూవివాదాల నేపథ్యంలో ప్రజలకు సమస్యలకు పరిష్కారం కోసం తీసుకుని రావాల్సిన చర్యలపై చర్చించారు. ల్యాండ్ గ్రాబింగ్ అరికట్టేందుకు కొత్త చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందా, ఎటువంటి చట్టాలు తీసుకుని రావాలనే దిశలో అధికారులు ఆలోచన చేయాలన్నారు. అసైన్డ్ భూముల సమస్యలపైనా రెవెన్యూ శాఖ అధ్యయనం చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయంలో భారీగా భూపందేరాలు చేసారు. ప్రైవేటు వ్యక్తులకు భూములు దోచిపెట్టారన్నారు. దోచిపెట్టిన భూముల్ని వెనక్కి తీసుకోవడంపై అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. జగన్ పేరిట 77 లక్షల సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేసారు. జగన్ పేరిట 77లక్షల సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసారు. వాటిని తొలగించేందుకు రూ.15కోట్లు ఖర్చవుతుంది. క్యూఆర్‌కోడ్‌తో కొత్త పాస్ పుస్తకాలు తయారీ జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వ కాలంలో ప్రజల పాస్ పుస్తకాలపై తన బొమ్మల కోసం రూ.15కోట్లు వృధా చేసారు. జగన్ బొమ్మ ఉన్న 77లక్షల గ్రానైట్ రాళ్ళను ఏమీ చేయాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ఆ రాళ్ళపై బొమ్మలు చెరపడానికి మరో 15కోట్లు ఖర్చు అవుతుందని తాత్కాలికంగా అంచనా వేసినట్లు తెలిపారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

**ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు**

పేదల ఇళ్ల పథకానికి ఒక్క రూపాయి సొంతంగా కేటాయించకుండా ఐదేళ్లపాటు కాలం గడిపిన గత ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం అప్రమత్తమైందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఎన్నికల ముందు కేంద్రంతమ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్రానికి పంపించింది. వైకాపా ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన జాప్యం, వాటిపై జగన్ బొమ్మలు వేయడం పై నివేదిక తెప్పించుకుంది. దీంతో 2024-25 నుంచి అమలు చేయనున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సవరించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటి నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు పథకానికి సంబంధించిన డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపింది. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చూస్తే... ఈ పథకం కింద కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు అందనుంది. ఇందులో కేంద్రం తన వాటాగా రూ.2.50 లక్షలు అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కచ్చితంగా మరో రూ.1.50 లక్షలు ఇవ్వాలని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పీఎంఏవై -2.0 పథకం కింద ప్రధాని మోడీ 3 కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కోటిఇళ్లు నిర్మిస్తారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్థల్లోని పేదలకూ ఈ పథకం వర్తించనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 23 పట్టణాభివృద్ధి సంస్థలున్నాయి. ఇక్కడి పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు అందనుందని వివరించారు.

**ఏవియేషన్ కార్పొరేషన్‌లో అక్రమాలపై సిఎం ఆరా**

గత ప్రభుత్వంలో వివిధ శాఖల్లో అవినీతి జరిగిందని సిఎం చంద్రబాబు ఆరోపించారు. జరిగిన అవకతవకలుపై సవివరంగా వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తూవచ్చారు. గత ప్రభుత్వంలో ఏవియేషన్ కార్పొరేషన్ అక్రమాలపై ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. 2019-14 మధ్య కాలంలో ఏవియేషన్ కార్పొరేషన్ లావాదేవీలపై ఆరా తీస్తోంది. అప్పటి ఏవియేషన్ కార్పొరేషన్ ఎండీ భరత్ రెడ్డి అక్రమాలపై త్వరలో విజిలెన్స్ విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ అప్పటి ఎండీ భరత్ రెడ్డి కేంద్రంగా అక్రమాలు జరిగాయని ప్రభుత్వానికి కీలక సమాచారం అందిందట..దీంతో మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనలు నిబంధనలకు విరుద్ధంగా జరిగిన కార్పొరేషన్ వ్యవహారాలపై దృష్టి సారించిందట కూమటి ప్రభుత్వం తప్పుడు సమాచారంతో నిబంధనలకు విరుద్ధంగా నిధులను డ్రా చేసినట్టు వెల్లడిఅయినట్టుగా తెలుస్తోంది. ఏడాదికి రూ.3 కోట్లు చొప్పున కర్నూలు ఎయిర్ పోర్టు మెయిన్టెన్సు కాంట్రాక్టును భరత్ రెడ్డి తన కుటుంబ సభ్యులకు కట్టబెట్టారని అభియోగాలు ఉన్నాయి. భరత్ రెడ్డి కేంద్రంగానే ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్‌లో కూడా భారీగా అక్రమాలు జరిగాయని భావిస్తోంది ప్రభుత్వం.



గంగమ్మకు వాయనం ఇస్తున్న అధికారులు

# పోటెత్తిన వరద

>> ప్రక్రియ కోనసాగించారు. శ్రీశైలం జలాశయానికి వచ్చిచేరుతున్న వరద నీటిని జలశయం ఇంజనీర్లు అంచనవేస్తు డ్యాం గరిష్ట స్థాయి మట్టంకు చేరువలో ఉండగానే జలశయం ఉన్నాతాధికారులు క్రెస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేసే ప్రక్రియ చేప్పట్టారు. క్రెస్ట్‌గేట్లను తేరచే ముందు డ్యాంలో ముందస్తుగా దిగువ ప్రాంతాంలో ఉన్న మత్యకారులను అప్రమత్తం చేసేందుకు సైరన్‌లో మొగించారు జలశయం ఇంజనీర్లు. తదుపరి జలాశయం ఇంజనీర్లు డ్యాం వద్దకు చేరుకోని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జలశయం పైకి ఎక్కి గంగమ్మ తల్లికి వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చారు. తదనంతరం కృష్ణమ్మకు పూలు, సారె, రవిక, కుంకుమ, పసుపు, గాజులు, తదితర వంటివి వాయనం అందించారు. తదుపరి జలాశయం ఛీఫ్ ఇంజనీరు ఖాధర్‌బాషా, ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, ఇఇ మొహన్‌దాస్ తదితరులు డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను 6,7,8,నెంబర్ కలిగిన క్రెస్ట్‌గేట్లను బటన్ నోక్కి ప్రారంభించారు. ఈ నేపధ్యంలోనే ఒక్కోక్కగేటు 10 అడుగుల ఎత్తు మేరకు మూడింటిని తేరచి 76,056 క్యూస్యేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేసారు. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న కృష్ణమ్మ బిరబిరా తిరుగుతూ నాగార్జున సాగర్‌కు తరలిపోతుంది. కాగా జాలువారుతున్న శ్రీశైలం జలశయం అందాలను చూసేందుకు యాత్రికులు రద్దిని తలపిస్తుంది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల దా ్వరా 3,08,464 క్యూసేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 18,267 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 1,40,478 క్యూసేక్కుల నీరు మొత్తం 4,67,210 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా నమొదు అయింది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్ సోమవారం సాయంత్రం 4 గంటల సమయానికి నీటిమట్టం 878.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 182.6050 టియంసిలుగా నమోదు అయింది.

అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమగట్టు జలవిధ్యుత్ కే ంద్రంలో టి.జి.జేన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూస్యేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి చేస్తు 27,823 క్యూసే క్కూల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వరద నీటి ప్రవాహావేగంపెరిగితే జలశయం ఇంజనీర్లు గేట్ల సంఖ్య పెంచే అవకాశం

# అర్హులైన పేదలకు 2029కల్లా ఇళ్లు

>> మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు సరసమైన ధరలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష జరిగిందన్నారు.

హైదారాబాద్‌లోని సంజీవరెడ్డి నగర్, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో నిర్దేశిత వర్గాలతో పాటు పాత్రికేయులకు ఇళ్ల సరసమై ధరలకు నిర్మించి ఇస్తామన్నారు. అందుకు తగినట్లుగా త్వరలోనే సర్వే నిర్వహించి సరసమైన ధరలకు ఇళ్లను నిర్మించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. పోలవరం ఆర్‌అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణానికి అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూల రీతిలో స్పందించారన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 918972
2nd Prize Rs.7000/- 69202
3rd Prize Rs.3500/-
00743 16314 17605 23345 39780
44257 46685 78770 83544 90883
4th Prize Rs.200/-
0085 1258 1987 4054 5789
6319 8468 8671 9522 9971
5th Prize Rs.100/-
1697 3768 4335 5364 6017
6887 7082 7570 7759 9305
6th Prize Rs.50/-
0021 1906 3664 5718 6976 8719
0282 1937 3902 5737 7268 8933
0349 1970 4009 5830 7280 9089
0469 2167 4074 5857 7381 9184
0501 2330 4080 5961 7397 9265
0569 2364 4150 5992 7453 9369
0701 2426 4854 6102 7479 9388
0770 2512 4972 6124 7811 9428
1013 3090 5023 6154 7962 9455
1189 3212 5123 6229 8079 9470
1260 3269 5164 6243 8148 9545
1310 3461 5278 6282 8346 9706
1507 3520 5315 6297 8504 9804
1584 3536 5351 6322 8531 9830
1739 3579 5439 6531 8629 9837
1783 3606 5507 6716 8661
1839 3614 5632 6719 8691

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 813091
2nd Prize Rs.7000/- 46740
3rd Prize Rs.3500/-
07261 24426 40584 45964 50888
62095 66057 87758 89651 90633
4th Prize Rs.200/-
0176 2121 2895 3160 3470
3660 3861 4710 6340 9431
5th Prize Rs.100/-
3478 3805 4279 5548 5934
6070 6285 6839 8917 8995
6th Prize Rs.50/-
0055 2090 3962 5747 7389 8884
0152 2115 4091 5760 7578 8899
0228 2169 4101 5763 7730 8942
0253 2248 4294 6038 7735 8967
0285 2366 4359 6123 7736 9141
0302 2435 4620 6281 7779 9157
0424 2623 4839 6287 7841 9186
0631 2635 4884 6376 7882 9200
0777 2779 4910 6606 7911 9387
0868 2904 5098 6627 7936 9415
0928 3015 5142 6666 8119 9540
0945 3179 5252 6746 8373 9580
1177 3452 5418 6755 8405 9603
1333 3464 5464 6777 8412 9696
1384 3494 5532 7201 8466 9719
2036 3767 5608 7293 8674
2067 3845 5701 7377 8714

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 398794
2nd Prize Rs.7000/- 34450
3rd Prize Rs.3500/-
20991 28309 32006 36940 44025
50493 71958 88939 91173 95722
4th Prize Rs.200/-
0322 1247 2470 2572 4070
4958 5818 6049 7844 9654
5th Prize Rs.100/-
1925 2394 3845 4630 6036
6440 7003 7703 7890 8247
6th Prize Rs.50/-
0030 1381 3746 5536 7727 9024
0062 1503 3801 5613 7805 9062
0086 1731 3879 5685 7818 9154
0152 1756 3916 5753 8044 9157
0426 1873 3921 5755 8093 9231
0503 1923 3977 5945 8113 9246
0694 1961 4051 6191 8168 9305
0734 1991 4257 6304 8257 9331
0738 2111 4427 6356 8265 9439
0860 2408 4581 6410 8282 9543
0868 2434 4835 6475 8289 9591
0904 2515 4841 6703 8391 9635
1130 2724 4947 6705 8405 9782
1160 2786 5017 6714 8440 9899
1309 2909 5113 6988 8448 9989
1316 3044 5298 7151 8926
1343 3219 5493 7331 8940

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 983822
2nd Prize Rs.7000/- 46227
3rd Prize Rs.3500/-
02783 04471 13754 14184 17550
18387 22913 67885 70912 82562
4th Prize Rs.200/-
1170 1376 2492 2787 5494
6741 6846 7338 9545 9727
5th Prize Rs.100/-
0882 3603 4695 5211 8031
8207 8707 9020 9125 9788
6th Prize Rs.50/-
0032 1782 3419 5115 6957 8539
0054 1786 3498 5337 7144 8948
0178 1991 3602 5785 7183 9044
0257 2181 3709 5815 7237 9140
0287 2244 3716 5857 7387 9197
0604 2430 3756 5942 7404 9311
0766 2459 3796 6096 7636 9384
0784 2564 3951 6104 7719 9515
0806 2652 4171 6110 7740 9530
0826 2677 4175 6281 7799 9626
0874 2797 4573 6313 7879 9686
1068 2802 4616 6347 8057 9797
1122 2836 4723 6393 8106 9845
1357 3168 4755 6522 8112 9886
1470 3306 4898 6551 8267 9960
1753 3315 4900 6722 8436
1769 3360 5078 6948 8517

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 329325
2nd Prize Rs.7000/- 91747
3rd Prize Rs.3500/-
11863 31777 39235 39360 39539
58918 62442 74672 82842 88291
4th Prize Rs.200/-
0371 0497 0649 1926 6805
7413 8582 8691 8922 9898
5th Prize Rs.100/-
0013 0229 1193 2244 3858
4607 5143 5543 6289 6664

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437841
2nd Prize Rs.7000/- 79259
3rd Prize Rs.3500/-
00939 09308 27412 40835 41702
43102 61749 62160 88121 94639
4th Prize Rs.200/-
0326 1163 1278 3658 4176
4201 4933 5414 8377 8657
5th Prize Rs.100/-
0268 0404 0892 1939 2386
2824 4048 5120 6150 7274

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/07/2024
M.R.P. ₹.2/-

6th Prize Rs.50/-
0175 1485 3499 5824 7435 8782
0231 1505 3675 6005 7442 8838
0352 1631 3778 6055 7464 8989
0368 1730 3883 6099 7483 9018
0643 1782 4008 6185 7527 9035
0679 1892 4570 6551 7721 9109
0700 1925 4777 6563 7969 9242
0709 2222 4785 6626 8117 9452
0777 2329 4790 6655 8124 9466
0836 2388 4810 6692 8298 9531
1104 3118 4962 6723 8465 9643
1136 3132 5008 6881 8568 9892
1279 3228 5130 6948 8569 9902
1325 3241 5136 7040 8573 9930
1361 3292 5295 7225 8694 9956
1363 3348 5472 7254 8716
1371 3497 5587 7296 8780

6th Prize Rs.50/-
0067 1935 3138 4858 6817 8197
0215 2021 3470 4867 6880 8251
0330 2066 3728 4962 6897 8427
0365 2204 3831 5011 7072 8436
0425 2223 3962 5150 7188 8506
0449 2241 3965 5155 7361 8516
0479 2292 4093 5323 7408 8675
0526 2316 4110 5498 7503 8828
0542 2393 4331 5701 7679 8940
1006 2401 4407 6013 7699 9275
1007 2403 4418 6045 7885 9366
1083 2446 4501 6191 7963 9560
1170 2571 4571 6214 8030 9628
1340 2740 4661 6319 8053 9708
1524 2750 4700 6403 8084 9768
1529 2804 4732 6406 8106
1624 2918 4765 6464 8181

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 168250
2nd Prize Rs.7000/- 56843
3rd Prize Rs.3500/-
18759 26122 40841 43822 48772
73079 77178 82139 88633 88848
4th Prize Rs.200/-
0690 0814 2502 3029 4917
5052 7220 7615 8492 9386
5th Prize Rs.100/-
0515 1146 2517 2639 4383
6470 7128 7538 7893 9115
6th Prize Rs.50/-
0060 1940 3665 5018 6740 7891
0110 2248 3687 5166 6806 7917
0203 2249 3704 5221 6894 8093
0287 2297 3718 5237 6966 8460
0466 2463 3866 5373 6976 8516
0478 2533 4072 5461 7040 8551
0572 2593 4167 5671 7045 8655
0577 2983 4282 5693 7058 8946
0613 2992 4408 5734 7134 9004
0698 3198 4441 5783 7177 9018
0754 3281 4515 5898 7217 9381
0786 3291 4687 5941 7323 9508
0852 3306 4751 6026 7479 9518
1137 3408 4777 6127 7566 9630
1607 3451 4820 6154 7581 9702
1734 3490 4827 6323 7797
1930 3505 4885 6564 7845

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 247913
2nd Prize Rs.7000/- 37257
3rd Prize Rs.3500/-
19118 19850 39973 45443 50124
71089 86331 91436 93393 98695
4th Prize Rs.200/-
1539 2610 3046 3143 5159
5272 5856 6099 8922 9972
5th Prize Rs.100/-
0593 0724 0841 1045 1281
4213 5016 6406 7180 9313
6th Prize Rs.50/-
0037 2180 3522 5289 7395 8375
0047 2286 3635 5322 7470 8534
0213 2330 3636 5749 7483 8649
0230 2386 3666 5762 7501 8907
0535 2788 3738 5967 7525 8940
0699 2988 3821 5994 7558 8941
0781 3029 3851 6132 7825 9149
0801 3100 4049 6189 7858 9179
0803 3110 4055 6236 7902 9270
0873 3121 4267 6426 7946 9308
1012 3150 4367 6572 7953 9627
1161 3155 4600 6586 7964 9634
1269 3225 4606 6670 8049 9728
1537 3310 4782 6838 8131 9859
1738 3442 4895 6858 8156 9994
1914 3456 4942 7024 8204
2047 3460 5231 7269 8340

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 843881
2nd Prize Rs.7000/- 98494
3rd Prize Rs.3500/-
19439 19559 32865 43406 54550
65677 76277 76797 87267 98376
4th Prize Rs.200/-
0182 1032 1321 1403 2830
4099 6852 8418 9192 9506
5th Prize Rs.100/-
0101 1123 2745 3559 5072
6347 6361 7461 8077 8452
6th Prize Rs.50/-
0111 1892 3081 4653 6714 8389
0334 2023 3129 4798 6754 8408
0429 2078 3133 4931 6912 8542
0461 2141 3457 5175 6924 8647
0513 2295 3646 5360 6926 8744
0679 2367 3772 5431 6927 8749
0765 2444 3842 5450 6949 8866
1006 2487 3969 5638 7013 8879
1145 2546 4005 5818 7172 8972
1295 2692 4059 5836 7214 9190
1360 2697 4119 6092 7320 9221
1372 2814 4179 6118 7518 9250
1393 2827 4335 6180 7682 9276
1408 2957 4358 6196 7726 9755
1428 2975 4391 6306 7866 9775
1657 3020 4414 6648 7876
1828 3058 4446 6692 8206

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218496
2nd Prize Rs.7000/- 64235
3rd Prize Rs.3500/-
18361 29407 29848 53448 53966
75659 86326 86588 86812 97974
4th Prize Rs.200/-
2773 3205 3745 4594 4695
7364 7605 7639 8010 9356
5th Prize Rs.100/-
2339 3407 3942 4961 5540
6184 6775 7343 8339 9612
6th Prize Rs.50/-
0022 1572 3332 5435 6695 8296
0495 1749 3533 5832 6776 8305
0532 1795 3673 5918 6906 8521
0631 2169 3683 5947 7012 8701
0636 2219 3747 5948 7013 8805
0684 2221 3983 6058 7062 9061
0755 2323 4126 6071 7071 9187
0791 2500 4147 6192 7136 9189
1062 2504 4592 6223 7221 9434
1293 2594 4707 6263 7258 9450
1328 2612 4766 6339 7390 9570
1342 2694 4780 6438 7394 9697
1384 2885 5106 6525 7693 9843
1409 3130 5226 6589 7694 9863
1461 3215 5309 6621 7861 9973
1500 3233 5391 6646 8005
1529 3272 5434 6647 8111

# వైద్య రంగానికి పెద్ద పీట

>> 560 బెడ్లు మాత్రమే ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రతిరోజు ఓపి 2వేలు నుంచి 3వేల వరకు రావడం ఇన్ పేషంట్లు కనీసం 1500 ఉండడం దీని కారణంగా ఫంక్షనల్ బెడ్స్ 1100 చేసి సేవలందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ సరైన సిబ్బంది లేకపోవడం బెడ్లు లేకపోవడం, మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడం అయినప్పటికీ నాణ్యమైన సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. అదే పరిస్థితుల్లో వస్తున్న పేషంట్లకు ఇబ్బందులు కలగడం వాస్తవమే 2019లో మెటర్నటీ చైల్డ్ హెల్త్ బ్లాక్ మంజూరు కాబడింది. దీని కోసం 300 కోట్లు మంజూరు కావడం జరిగింది కానీ ఈ నాటికి పునాదులు కూడా వేయలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పేదల ఆరోగ్యం గురించి మాత్రం చిత్తశుద్ధితో పని చేసిందో గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఎంసిహెచ్, సర్జికల్ బ్లాక్‌లను 2020లో మంజూరు చేయడం జరిగింది. వీటి పనులు మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు దాటినా ఇవి బేస్‌మెంట్ దశలోనే ఉన్నాయి. ఇవి పూర్తి అయి ఉంటే 1500 బెడ్లు పూర్తి అందుబాటులో ఉండేవి. దీని వల్ల రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేవి గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇంకా చాలా విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చిరునవ్వుతో వాళ్ల ఇబ్బందులను తెలుసుకొని వారికి కావాల్సిన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ ఆసుపత్రిలో మిల్క్ బ్యాంక్, పార్కింగ్, అటెండెన్స్ వస్తే నిల్చోవడానికి, మెడికల్ కాలేజీ ప్లే గ్రౌండ్ లేవని ఇలాంటి పరిస్థితుల్లో నిర్వహణ బాగుందని తెలిపారు. ఒక పాత్రికేయ మిత్రుడు సూపర్ స్పెషాలిటీ సేవలు ఏ రకంగా అందిస్తున్నారు, అనంతపురం ఆసుపత్రిలో అని అడగగా కరీంనగర్, జగిత్యాల నుంచి వచ్చిన పేషెంట్ 10 లక్షలు ఖరీదు చేసే న్యూరో సర్జన్ ఈ ఆసుపత్రిలో చేయడం జరిగిందని, పేషంటు సంతోషం వ్యక్తం చేయడం వీడియో తీసుకొని వచ్చామని పాత్రికేయ మిత్రుడు వీడియో చూపటం చాలా సంతోషం కలిగించిందని, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను నాకు సంతోషం కలిగించిందని తెలిపారు. ఇప్పుడు వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో అతిపెద్ద ఇన్సురెన్స్ స్కీంను పేరుతో 55 కోట్ల మంది ఉచిత వైద్యం అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని తెలిపారు. ఈ విషయమై ముఖ్య మంత్రి సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా అనంతపురం శాసన సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పలు సమస్యలు ఉన్నాయని, తమకు ఒకసారి పర్యటించాలని విజ్ఞప్తి చేయగా దీనిలో భాగంగా మంత్రి ఈ పర్యటనకు రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని శిశు సంజీవిని ప్రత్యేక నవజాత చికిత్స కేంద్రం, ఆర్థో వార్డు, స్టోర్ అండ్ రికార్డ్స్ రూమ్ పరిశీలించి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, మందులు ఎలా అందుతున్నాయని రోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్‌ఓ ఈబి.దేవి, ప్రభుత్వమెడికల్‌కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యారావు, ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డా.రవికుమార్, పలువురు డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారిడార్

>> సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను కార్యదక్షత్తో చేయాలన్నారు. శ్రీశైలం జలాశయం, సాగర్ మధ్య ఉన్న అభయారణ్యంలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైతే ప్రత్యేక అధికారులను నియమించుకోవాలన్నారు. పులులను వేటాడేందుకు ప్రయత్నించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పులులు అడవులు దాటి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వేళ అవి బయటకు వస్తే జనంపైకి రాకుండా ముందుగానే చర్యలుండాలన్నారు. ప్రత్యేక దృష్టిపెడితే అడవులనుంచి తప్పించుకుని వచ్చే పులులను గుర్తించి పట్టుకోవచ్చునన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన తీసిన పులుల ఫోటోలను పవన్ కల్యాణ్ తిలకించారు. ఎమ్మెల్యే అభిరుచిని పవన్ కొనియాడారు. ఒక్కో ఫోటో తీయడానికి ఎన్ని రోజులు పట్టింది, ఎలా తీశారు అనే అంశాలను బేబీ నాయనను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో పులులతో పాటు ఇతర వన్య ప్రాణులను మనం కాపాడుకోవాలన్నారు. అడవుల నరికివేతకు పాల్పడే వారిపైన చర్యలు ఉండాలన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ కల్యాణ్ చూసారు. ఈ ప్రదర్శనను అందరికి అందుబాటులోకి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుదైక కుటుంబంలోకే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతిని పరిరక్షించడానికి అధికారులు, ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందిస్తూ పవన్ రస్కిన్ బాండ్ రాసిన కవితకు తెలుగు అనువాదాన్ని చదివి విన్పించారు. పిసిసిఎఫ్‌ఎఫ్‌కు చిరంజీవికి పవన్ "సీక్రెట్ నెట్వర్క్ ఆఫ్‌నేచర్" పుస్తకాన్ని బహూకరిం చారు. అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, ఇతర ఉన్నతాధికారులు ఎకె నాయక్, ఖజూరియా, సుమన్, రేవతి, రాహుల్ పాండే, శాంతి ప్రియ పాండే, శరవణన్ పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి సా.4.45
కృత్తిక ఉ.10.22
వర్జ్యం రా.2.15-3.51
దు.ఉ.8.29-9.21, రా.12.00-12.52
శుభసమయం : ఉ.9.36-9.58,
సా.5.18-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలో ఏర్పడిన చికాకులు పరిష్కరించుకొంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం:** ఇంటా బయటా అనుకూలం. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**తుల :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును.

**ధనుస్సు:** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**మకరం:** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-7Pg3exHMNWJQECR.qxd:30-7Pg3exHMNWJQECR.qxd 1/1/02 6:26 AM Page 1



## అక్టోబర్ 4నుండి12వరకు

# తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవమ్ మాత్రమే జరగనుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు నిర్వహించే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండు దఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో)నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించనున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత



అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ప్రణాళికలు రూపొందించనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తొమ్మిదిరోజుల ఉత్సవాలకు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దు చేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి.

**తొమ్మిదిరోజులపాటు జరగనున్న వాహనసేవల వివరాలను కూడా టిటిడి సిద్ధం చేసింది.** అక్టోబర్ 4వతేదీశుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనంతో మొదలయ్యే స్వామి వారి వాహనసేవలు వరుసగా ఉదయం,రాత్రి కన్నులపండువగా జరుగుతాయి. రెండవరోజు అక్టోబర్ 5వతేదీ శనివారం ఉద యం చిన్నశేష వాహనం,రాత్రి హంసవాహనం,6న ఆదివారం ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 7వతేదీ సోమవారం ఉదయం కల్పవృక్షవా హనం,రాత్రి సర్వ భూపాలవాహనం,8న ఐదవరోజు మంగళవారం ఉదయం మోహనీ అవతారం,రాత్రి గరుడవా హనం, 9వ తేదీ బుధవారంఉదయం హనుమంతవాహనం, సాయంత్రంస్వర్ణరథం, రాత్రిగజవాహనం, 10వ తేదీ గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రికి చంద్రప్రభ వాహనం,11న శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, చిరవగా తొమ్మిదవరోజు శనివారం ఉదయం పల్లకీ ఉత్సవం, చక్రస్నానం, రాత్రికి ధ్వజావరోహణంతో పరిసమాప్తమవుతాయి.

## ఖజానా ఖాళీ చేసిన గత ప్రభుత్వం: మంత్రి నారాయణ



**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేదలు అనేక అవస్థలు పడ్డారని మంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు. రాజధాని గ్రామాల్లోని టిడ్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మా హయాంలో నాణ్యమైన సామగ్రితో టిడ్కో ఇళ్లను కట్టాం. టిడ్కో ఇళ్ల వద్ద అనేక వసతులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలను రచించాం. మా ప్రభుత్వ హయాంలో 5 లక్షల ఇళ్లకు అనుమతి ఇచ్చాం. 4.45 లక్షల ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. 2019 నాటికి 77,371 ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తి చేశాం. వైకాపా వచ్చాక టిడ్కో ఇళ్ల సంఖ్యను 2.62 లక్షలకు కుదించి అంతా పక్కన పెట్టేసింది. టిడ్కో ఇళ్ల వద్ద రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వసతిని మరో మూడు నెలల్లో కల్పిస్తాం. వైకాపా నేతలు మొత్తం ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు. ఏది చేయాలన్నా ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది. రాజధాని రైతులకు త్వర లోనే కౌలు మొత్తం విడుదల చేస్తాం. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాం కులను కోరతాం' అని నారాయణ తెలిపారు. ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులకు అండగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులందరికి వారికి కేటాయించిన ఇళ్ళు ఇచ్చే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.గత ప్రభుత్వం పట్టణ ప్రాంత ప్రజలను గృహాల పేరిట తీవ్రంగా మోసగించిందన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిదుకుంటూ లబ్దిదారులకు తగిన న్యాయం చేస్తామన్నారు.

## 10 రోజుల్లో జనసేనకు 10లక్షల సభ్యత్వాలు

### పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో రికార్డు సాధించింది.కేవలం 10 రోజుల నిర్దిష్ట కాలవ్యవధిలో 10లక్షలకుపైగా ఆ పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి.ఈ నెల 18 నుంచి 28వ తేది వరకు ఏపీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక డ్రైవ్‌గా నిర్వహించింది.ఈ నెల 18న విజయవాడ భవానిపురంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాజకీయ విభాగం ఇన్‌చార్జ్,రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల పార్టీ సభ్యత్వం ఉందని, అది 10లక్షలకు చేరాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు సందర్భంగా జెఎస్పీనేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల ఆదేశాలకు అనుగుణంగాను, పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను నాదెండ్ల పర్యవేక్షిస్తూ వచ్చారు.ఆదివారం నాటికి జనసేన కేంద్ర కార్యాలయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు జనసేన సభ్యత్వం 10లక్షలు దాటింది.ఇప్పటికే ఉన్న ఆరు లక్షల సభ్యత్వాన్ని రెన్యువల్ చేస్తూ కొత్తగా 5లక్షల మంది వరకు సభ్యులను చేర్చారు.ఎన్నికలకు ముందు పార్టీని వదిలివెళ్ళిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకునే విషయంలో పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగానే వ్యవహరించాలని జనసేన నేత స్పష్టం చేసారు.దాంతో వారిని వదిలి మిగిలిన వారిని సభ్యులుగా చేర్చుకున్నట్లు సమాచారం. సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను దాటిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజల సమస్యలపై స్పందించే మానవత్వం జనసేన పార్టీకి ఉందని ఆయన వ్యాఖ్యానించారు.ఎన్నికలముందు కొందరు స్వార్ద ప్రయోజనాల కోసం పార్టీ నుంచి వెళ్ళి పోయారని చెప్పారు.అటువంటి పరిస్దితుల్లో కార్యకర్తలు పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. నగర, పురపాలక ఎన్నికల కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని, ఇందుకోసం అంకిత భావంతో పని చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ విద్యాలయాలు

### అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్

### ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం

### కస్తూర్భా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్

**మంగళగిరి,జూలై 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు.గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి,మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు.ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని,ఎలాంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టంచేశారు. టీచర్లు,విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మంత్రి సందేశం,ఫోటోలు,పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు.స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల పదవీకాలం జూలైతో ముగియడంతో ఆగస్టులో మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలన్నారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత,మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని సూచించారు.ప్రభుత్వ స్కూళ్లలో టాయ్‌లెట్స్ నిర్వహణ మెరుగుపరాచలని,అందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సిబిఎస్ఈ స్కూళ్ళ పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మా ్యప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టుల భర్ీ_కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్,విధివిధానాలు ఖరారు చేయా ల్సిందిగా సూచించారు.సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు,రాష్ట్ర సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సోమవారం ఉండవల్లిలో 2024- 25 అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న మంత్రి లోకేష్

## పులులు వద్దు.. స్థలాలు కావాలి..

### సిఎం చంద్రబాబుకు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ బహిరంగ లేఖ

**తిరుపతి హెల్త్, జులై 29, ప్రభాతవవార్త:** పులులు వద్దు స్థలాలు కావాలని సిఎం చంద్రబాబుకు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ బహిరంగ లేఖ రాసారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఒకప్పుడు 50 వేల జనాభా, నేడు 5 లక్షలకు పెరిగింది. నిరుపేదలు, టిడిపి ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వర్కింగ్ జర్నలిస్టులు, పోలీసులు, 7 యూనివర్శిటీలో పనిచేసే అధ్యాపకులు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతి జూపార్క్ 7 వేల ఎకరాల్లో ఉంది. జూ పార్క్‌ను వడమాల పేటకు మార్చి అలిపిరి సమీపంలో అందరికీ ఐదు సెంట్ల ఇంటి జాగా కేటాయించాలన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ కార్పొరేషన్లు నిర్వీర్యం అయిపోయింది. తాళాలు వేసిన ఆఫీసులను వెంటనే తాళాలు తీసి, బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో దళిత నిరుద్యోగ యువతకు అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా లక్ష రూపాయిలు ఇస్తున్నారు. అదే విధంగా ఏపీలో అమలు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్డీయే ప్రభుత్వం చంద్రబాబు చెవిలో క్లారీఫ్లవర్స్ పెట్టిందన్నారు. చంద్రబాబుకు ఏపీ అంటే అమరావతి, పోలవరం అని అంటున్నారు. రాష్ట్ర అప్పులపై



ఎందుకింత అబద్ధాలు చెబుతున్నారు. వైసిపి, టిడిపి నాయకులు ఒక్కొక్కరు ఒక్కో లెక్క చెపుతున్నారు. జగన్ చెప్పేదానికి, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లు చెప్పే లెక్కలకు ఎంతో తేడా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల లెక్కల్లో వాస్తవాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్‌ను తగల బెట్టారు. ఇది కరెక్ట్ కాదన్నారు. ఆంధ్రాలో ఒక కుటుంబం, తెలం గాణలో ఒక కుటుంబం పదేళ్ళు అధికారాన్ని అనుభవించింది వేల కోట్లు సంపాదించారు. ఈ రెండు కుటుంబాల నిర్వాకం వల్ల నేడు తెలుగు ప్రజలు కష్టాలను పడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్ శాంతి యాదవ్, తేజోవతి, వెంకటేష్ గౌడ్, రావణ్, సృజన తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన జిల్లాలకు రూ.2,100 కోట్ల గ్రాంట్ విడుదల

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వెనుకబడిన జిల్లాలకు భారీగా నిధులు కేటాయిస్తామని ఇటీవల కేంద్ర ఆర్థిక ప్రణాళికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే సందర్భంలో ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ ప్రకటించారు.ఆ దిశలో నిధుల కేటాయింపు అంశాన్ని స్పష్టంచేసారు.అమరావతి అభివృద్ధితో సహ ఇతరంశాలకు రూ.15వేల ఓట్లు నిధులు కేటాయించినట్లు క్లారిటీ ఇచ్చారు.ఈ క్రమంలో ఏపీలో వెనుకబడిన ఆరు జిల్లాలకు రూ.2,100 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ ప్రతిపాదన చేసింది.జిల్లాకు రూ.300 కోట్ల చొప్పున 7 జిల్లాలకు సాయం చేసేందుకు గ్రాంటును విడుదల చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో ఒక ప్రశ్నకు బదులుగా వెల్లడించారు.

## గన్నవరం విమానాశ్రయం నుంచి పలు చోట్లకు విమానాలు నడపాలి

### టిడిపి ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి దేశంలోని పలు చోట్లకు విమానాలు నడపాలని తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని) కేంద్రానికి విజ్ఞప్తి చేసారు.కేంద్ర విమానాయన శాఖా మంత్రి కింజరపు రామ్మోహననాయుడికి చిన్ని స్వయంగా వినతి పత్రం అందజేసారు. విజయవాడ విమానాశ్రయం నుంచి వారణాసి., కోల్‌కత్తా, అహ్మదాబాద్,పుణే, బెంగుళూరుకు విమానాలు నడపాలని కోరారు.ఇండిగో సర్వే చేసిన ఈ మార్గాల్లో వెంటనే విమానాలు నడపాలని చిన్ని మంత్రిని అభ్యర్థించారు. అంతర్జాతీయ విమానాశ్రయంగా వున్న విజయవాడ డోమెస్టిక్ సర్వీసులతోపాటు మరికొన్ని విదేశాలకు నేరుగా సర్వీసులు పెంచాలని కోరారు.చిన్ని విజ్ఞప్తికి కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు సానుకూల రీతిలో స్పందించారు.

## జగ్గయ్యపేటలో సామాజిక భాగస్వామ్య దినోత్సవం

**జగ్గయ్యపేట, జూలై 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో శిక్ష సప్తాహ్ కార్యక్రమం 7వ రోజైన సోమవారం మధ్యాహ్నం సామాజిక భాగస్వామ్య దినోత్సవాన్ని పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జివిజె జిల్లాపరిషత్ బాలుర హైస్కూలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ముఖ్యఅతిధులుగా పాల్గొని విద్యార్థులకు భోజనాల వడ్డించటంతోపాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కాగా సామాజిక భాగస్వామ్య దినోత్సవ కార్యక్రమాలను జె అన్నవరం, తిరుమలగిరి, గండ్రాయి తదితర పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

**రెండో రైతుబజార్ ప్రారంభం:** జగ్గయ్యపేట పట్టణంలోని మిని బైపాస్ రోడ్డులో ఊర చెర్వు గట్టు ప్రాంతంలో గతంలో నిర్మించి ఖాళీగా మిగిలి పోయిన షెడ్లలో రెండో రైతు బజార్‌ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం ప్రారంభించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, సామినేనిమనోహర్, వేదులాపురి సైదా, కర్ల జోజి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంచేస్తున్న ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

## తిరుమల సమాచారం



## శ్రీవాణి భక్తులకు సులభంగా సేవలు

### టిక్కెట్ కేటాయింపునకు శాశ్వతస్థలం పరిశీలన

### టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు మరింత సులభంగా సేవలందించే దిశగా కార్యాచరణ సిద్ధంచేస్తు న్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. రోజువారీగా వెయ్యివరకు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేస్తుండగా 900 టిక్కెట్లు తిరుమలలోని గోకులం అతిథిగృహంలోని కౌంటర్‌లో కేటాయించి దాతలైన భక్తులు సులభంగా అందుకునేలా చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గోకులం అతిధిగృహంలో రోజువారీగా సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కోసం భక్తులు బారులు తీరుతున్నారు. వీరికి సౌకర్యాల కల్పన అంతంతమాత్రమే. ఈ కౌంటర్లు కొంతవరకు అసౌకర్యంగా ఉండటంతో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల జారీకి ప్రత్యేక కార్యాలయం, కౌంటర్‌లు ఏర్పాటుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ విషయంపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు దృష్టిసారించగా ప్రస్తుత నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అదే కోణంలో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కేటాయింపు కౌంటర్ శాశ్వత కార్యాలయంలో ఉండాలనే ఆలోచనతో ముందడుగు వేశారు. సోమవారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహం వెనుక ఖాళీస్థలం, ఆదిశేషు విశ్రాంతి గృహం సమీపంలోని టిటిడి కల్యాణమండపం ప్రాంతం, డిఎఫ్ఒ కార్యాలయం పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో ఇతర సేవలకు ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే శ్రీవాణి టిక్కెట్ల జారీ కౌంటర్లు విశాలమైన, అన్ని సౌకర్యాలతో పూర్తిస్థాయిలో మార్పు జరగనుంది. తిరుమలలో ఇప్పటికే మరమ్మతులు, ఆధునీకరణ పనులు పూర్తిచేసుకున్న అన్నమయ్యభవనంలోని సమావేశం మందిరాన్ని, గదులను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పరిశీలించారు. భక్తులకు అన్ని అధునాతన సౌకర్యాలతో గదుల ఆధునీకరణ జరిగిందని తెలిపారు.

ఈ తనిఖీల్లో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ శెల్వం, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఒ నంద కిశోర్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఉన్నారు.



## వీలైనంత త్వరగా భక్తులకు గోవిందుని దర్శనం

### రద్దీ సమయాల్లో క్యూలైన్ల నియంత్రణపై అదనపు ఇఒ దృష్టి

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలు మూలల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు గంటలతరబడి నిరీక్షణలేకుండా, త్వరగా స్వామి దర్శనం చేయించేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పనితీరు మొదలుపెట్టారు. ఇప్పటికే వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, అదనపు క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి నిరీక్షణ, భక్తుల ఇబ్బందులు గమనించిన అదనపు ఇఒ తిరుమలలోని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు, క్యూలైన్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు, క్యూలైన్లను అధికారులతో కలసి తనిఖీచేశారు. క్యూలైన్లలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎంత సమయం వేచివుంటున్నారు,ఎన్ని గంటలకు షెడ్లలోకి ప్రవేశించారు అనే వివరాలు ఆరా తీశారు.యాత్రికుల రద్దీని సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు నిర్దేశం చేశారు. అంతేగాక క్యూలైన్లు కొంత ఇబ్బందికరంగా ఉండటాన్ని, భక్తులకు అన్నప్రసాదాలు ఇచ్చే విధానం, అత్యవసర సమయాల్లో వెలుపలకు వచ్చే విధానాన్ని గమనించారు. ఈ క్యూలైన్లలో మార్పులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



## తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి టిటిడి సారె

### సమర్పించిన టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:**తమిళనాడు తిరుత్తణిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పర్వదినం పురస్కరించుకుని టిటిడి సారె అందించింది. సోమవారం ఆడికృత్తిక పర్వదినం ఎంతో ప్రాశస్త్యం కావడంతో సుబ్రమణ్యస్వామికి టిటిడి ఆనవాయితీగా సారె తీసుకెళ్ళి సమర్పించడం ఆనవాయితీ. సోమవారం ఉదయం టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పారుపత్తేదార్ తులసీ ప్రసాద్,వేదపారాయణదారులతో కలసి తిరుత్తణి ఆలయంకు చేరుకున్నారు. అక్కడ సుబ్రమణ్యాస్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్, జాయింట్ కమిషనర్ అరుణాచలం,ఆలయబోర్డుసభ్యులు,అర్చకులు ఘనస్వాగతం పలికి పట్టువస్త్రాలను స్వామివారికి అలంకరించారు. 2006వ సంవత్సరం నుండి టిటిడి తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి సారె అందించడం ఆచారంగా వస్తోంది. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతోఉండాలని ఇఒ పేర్కొన్నారు.

## ఆగస్టు 1నుండి నెలరోజులు శ్రీవారి పుష్కరిణి మూసివేత

### బ్రహ్మోత్సవాలకు ముందు మరమ్మతులు

**తిరుమల,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణిని ఆగస్టు 1వతేదీ నుండి 30వతేదీ వరకు నెలరోజుల పాటు మూసివేస్తున్నారు. ఆ నెలరోజులు భక్తులు స్నానాలాచరించేందుకు వరాహస్వామి ఆలయం సమీపంలో స్నాన కుళాయిలు ఏర్పాటుచేస్తారు. సాధారణంగా ప్రతి ఏటా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులపాటు స్వామి పుష్కరిణి మూసివేసి మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఈ ఏడాది అక్టోబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు చేస్తారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు.



పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7ఉండేలా చేస్తారు. టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. అలాగే ఏటా మూడు సార్లు స్వామివారి చక్రత్తాళ్వార్‌కు పవిత్ర పుణ్యస్నానాలను పుష్కరిణిలో జరిపిస్తారు.

30-7Pg6exHMNWJQE.qxd:30-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1







విజ్ఞాన గిరిపై స్వామివారి దర్శనానికి నీరక్షిస్తున్న భక్తులు

# దక్షిణ కైలాసంలో ఆడికృత్తిక సంబరాలు

## హారోం హరా.. కావళ్లతో కళ కళ

**శ్రీకాళహస్తి, జూలై 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా దక్షిణకైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తి పట్టణం సోమవారం సుబ్రమణ్యస్వామి ఆలయం కావళ్లతో కళకళ లాడింది. ఆడికృత్తిక సందర్భంగా పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్య స్వామి దర్శించుకోవడానికి వేలాది మంది భక్తజనం తరలివచ్చారు. వేకువ జాము నాలుగు గంటల నుంచే పుష్కరిణి కిటకిట లాడింది. సాయంత్రం మూడు గంటల నుంచి ఆల యంలో స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు తండోపతండాలుగా భక్తజనం తరలివచ్చారు. ఓవైపు స్థానికులు, మరోవైపు కావళ్లతో విజ్ఞానగిరి కిటకిటలాడింది. ప్రతి ఏడాది భక్తులకు దర్శిం చుకునేందుకు బస్టాండువైపు ఉన్న మెట్లను, దర్శనం తర్వాత బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్లను ఉపయోగించారు. దాంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలు సాగాయి. ఆలయ ఇఒ ఎన్వియస్ఎన్ మూర్తి, వారి సిబ్బంది డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, వెంకటస్వామి, లోకేష్‌రెడ్డి, నాగభూషణం యాదవ్, హరియాదవ్, దామోదరం వారి సిబ్బంది ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం నుంచే విజ్ఞానగిరిపై భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. ఇఒ స్వయంగా క్యూలైన్లను కొంత సేపు పర్యవేక్షిస్తు ఉండడం కనిపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. సుమారు 40వేల మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అంచనా. ట్రాఫిక్ నియంత్రణలో సిఐ నరసింహారావు, ఎస్ఐ అరుణ, ట్రాఫిక్ ఎఎస్ఐలు రియాజ్‌బాషా, జనార్థన్ నాయుడు వారి సిబ్బంది చొరవ చూపారు. ఇఒ ఎన్వియస్ఎన్ మూర్తికి ఇది మొదటి డిఎస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐ నరసింహారావు, ఎస్ఐ అరుణ సారథ్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆడికృత్తిక సందర్భంగా బిజెపి రాష్ట్రకార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఇంద్రవిమానంపై కుమారస్వామి దర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో సోమవారం కృత్తిక సందర్భంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఇంద్రవిమానంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక సందర్భంగా సోమవారం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో అలంకరించారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లను అలంకార గురుకుల్ రాజేష్ వారి సహాచరులు చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ కార్య నిర్వహణాధికారి ఎన్వియస్ఎన్ మూర్తి మొదటి పూజలు హారతులివ్వగా ఆలయ ఎఇఒ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవానికి బయలు దేరింది. బోయిలు మోసుకుంటూ తేరువీధిలోని వాహనాల మండపం వద్దకు తెచ్చారు. అక్కడ ఇంద్ర విమానంలో ప్రతిష్ఠించి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ ,దఫేదార్ రాజా వెంటరాగా ఉత్సవం సాగింది. నాలుగుమాడా వీధులతో పాటు బాబూ అగ్రహారంలలో భక్తులకు దర్శనం ఇచ్చారు.





మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పక్కన మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్

# వైద్యశిబిరంలో 1400మందికి వైద్యపరీక్షలు

**జగ్గయ్యపేట, జూలై 29, ప్రభాతవార్త :** అరుదుగా అన్ని విభాగాల్లో ఉచింతంగా వైద్యపరీక్షలు నిర్వహించటం, అవసరమైన వారికి వితరణతో మందులు అందివ్వటంతోపాటు శస్త్రచికిత్సలు చేయించుకోవల్సిన వారికి కూడా అండగా నిలుస్తూ మానవ సేవా సంస్థ చేపట్టిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు ప్రాంగణంలో మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్ కుమార్ ఏర్పాటుచేసిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు హాజరై పలు విభాగాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అనేక విభాగాల వైద్యులు మెగా వైద్యశిబిరంలో పాల్గొనటం వలన పేదలకు ఎంతగానో ఉపకరిస్తుందని అంటూ మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్‌ను అభినందించారు. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలు విస్తరించటంతోపాటు యువతకు సాఫ్ట్‌వేర్ రంగంలో చేయూత నందిస్తూ నిరుద్యోగులకు సహాయ, సహకారాలు అందించటం విశేషమన్నారు. కాగా ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈవైద్యశిబిరంలో 1,400ల మంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో శిబిర నిర్వాహకులు మానవ సేవా సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్‌కు ఎంఎల్‌ఏ రాజగోపాల్ ఆత్మీయ సన్మానంచేశారు. కాగా కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మేకా వెంకటేశ్వర్లు, సంగెపు బుజ్జిబాబు, అల్లి శ్రీనివాసరావు, గాలి చౌదయ్య, గోసిక శ్రీను, మోతుకూరి సాయి, మహేషవరపు సాయి, సంగెపు నరసింహారావు, గంజి కొండ, హైస్కూలు హెచ్ఎంఏ మాధవీలత, పలువురు ఉపాధ్యా యులు పాల్గొని సేవలందించారు. శిబిరంలోవైద్యులు వేణుగోపాలరెడ్డి, అమీన్, శ్రీకర్, రవిబాబు, బాషా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు నిర్ణయంపై
## రాష్ట్రగ్రామ రెవెన్యూ అధికారుల సంఘం హర్షం

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భూ కబ్జాలు, భూసర్వే పేరిట జరిగిన కోట్లాది రూపాయల అవినీతిపై, రీసర్వే లో రైతుల ఇబ్బందుల విషయంలో సుదీర్ఘంగా చర్చించి వాటిపై ఉన్నతస్థాయి అధికారులు వాస్తవాలు బయ టపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన భూహక్కు పత్రాలు రద్దు చేసి క్యూఆర్‌కోడ్ రాజముద్రతో పాస్‌బుక్ ఇస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించడంపై కూడా హర్షం వ్యక్తంచేశారు.

ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు సం ఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇదేరీతిలో వెబ్‌ల్యాండ్ వెంటనే పునరుద్దరించాలని వారు కోరారు.

# రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్




రైల్వే కాంట్రాక్టు కార్మిక సమస్యలపై డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నేతలు

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో జాతీయ స్థాయిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న దాదాపు ఎనిమిది లక్షల మంది రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధిని కాపాడి, ఉద్యోగ భద్రతను కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, నాయకులు మారుతి ప్రసాద్, కసాపురం రమేష్ తదితరులు మాట్లాడుతూ రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ కార్మికులకు కార్మిక చట్టాల మేరకు కనీస వేతనాల చట్టం మేరకు వివిధ విభాగాల పనిచేస్తున్న కార్మికులు రైల్వేలోని వివిధ పనులు చేస్తున్నారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పనులన్నీ శాశ్వత స్వభావం కల్గినవే అని వారన్నారు. ప్రతి ఏడాది రైల్వేలకు లక్షలాది కోట్లు రూపాయల ఆదాయం ఆర్జించడంలో రెగ్యులర్ సిబ్బందితోపా కాంట్రాక్ట్ కార్మికుల కృషి సైతం ఉందన్నారు. అయితే కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి మాత్రం ఘోరాతి ఘోరంగా, దారుణంగా ఉందన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి వాటిని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. అనేక చోట్ల కనీస వేతనాల చట్టం కంటే అత్యల్పంగా వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వరు, పిఎఫ్, ఇఎస్ఐల కోసం రికవరీ చేసిన సొమ్ము డిపాజిట్ చేయరు, కొందరు చేసే మోసాలు, అక్రమాల మధ్య రైల్వే కాంట్రాక్టు కార్మికుల బ్రతుకులు, సుడిగాలిలో దీపంలా ఉన్నాయన్నారు. అలాగే జీవితాల్లో అక్రమంగా కోతలకు పాల్పడుతున్నారు. పే స్కేలు గుర్తింపు కార్డులు, నియామక పత్రాలు ఇవ్వకుండా కొంత మంది వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. సంధర్భానుసారం పనులు, కాంట్రాక్టు మారినా పాత కార్మికులను పనుల్లో కొనసాగనివ్వకుండా అనేక అక్రమ పద్దతులకు కాంట్రాక్టర్స్ పాల్పడుతుంటే కార్మికులెవరైనా ప్రశ్నిస్తే ఉద్యోగాల నుంచి తొలగింపులు, కక్షసాధింపు చర్యలు బెదిరింపులు నిత్యకృత్యంగా ఉన్నాయన్నారు. కార్పోరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు పన్నుల్లో రాయితీలు, వారి బ్యాంకు రుణాల మాఫీ, వారి లాభాలు మరింత పెంచుకోవడానికి బిజెపి ప్రభుత్వం తోడ్పడింది. యజమానులకు అనుకూలంగాను, కార్మికుల శ్రమను మరింత దోపిడి చెయ్యటానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలను మార్చి 4లేబర్ కోడ్లు తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, కనీస వేతనాలు అమమలు ఉద్యోగ భద్రత లేబర్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదింపు హక్కు తదితరమైనవన్నీ ఇకపై కనుమరుగువుతాయి. యాజమానులు తమ ఇష్టానుసారం కార్మికులను పనుల నుంచి తొలగింపు, కార్మికుల ఉపాధి ప్రమాదంలో ఉన్నది, రైల్వే స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థల కమ్మేస్తున్నది. కొత్త ఉద్యోగాలు లేవి కాల్పించకుండా నిరుద్యోగుల సంఖ్య పెంచుతున్నది. బిజెపి ప్రభుత్వం యొక్క, ప్రైవేటీకరణ విధానాల ప్రభావం మన రైల్వే రంగంపై కూడా పడింది. నేడు రైల్వేలో 12.5 లక్షల మంది పర్మినెంట్ సిబ్బంది, మరో ఎనిమిది లక్షల మ ంది కాంట్రాక్ట్ కార్మికులు ఉంటే సగానికి సగం తగ్గించడానికి ప్లానులు రూపొందించి అమలుపరుస్తున్నది. అందుకనుగుణంగా 40 శాతం ఖాళీగా పర్మినెంట్ పోస్టుల రద్దు చేసి కాంట్రాక్ట్ సిబ్బందిని కూడా 25 శాతం నుంచి 50 శాతం వరకు కుదించాలని ఇటీవలే రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది. వెంటనే కాంట్రాక్టర్స్, కాంట్రాక్టు కార్మికులను చాలా మందిని తొలగించి కార్మికుల ఉపాధిని పోగొట్టి కడుపు కొడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు చైర్మన్/సిఇఒలకు వారు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారుల ద్వారా పంపారు. ఈ విషయమై తమరు జోక్యం చేసుకొని రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి కాపాడి వారికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, తిమ్మప్ప, జకీర్, ఓబులేషు, షాషా, సురేంద్ర రామునాయక్, రైల్వే వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీ, వెంకటేష్, అనిల్, హరిబాబు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడిని హత్య చేసిన ముగ్గురికి జీవిత ఖైదు

## అనంతపురం మహిళా కోర్టు తీర్పు
### దర్యాప్తు అధికారి, అడిషనల్ పిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం, జులై 29 ప్రభాతవార్త బ్యూరో:** ఆ నలుగురు స్నేహితులు, చిన్నచిన్న దొంగతనాలు చేయడం వీరికి రివాజు, వీరిలో పోలీసులకు ఒకరు చిక్కారు. మిగతా ముగ్గురు గురించి పోలీసులకు చెప్పడంతో స్నేహితుడని చూడకుండా నమ్మించి కర్కశంగా మిగతా ముగ్గురు హతమార్చారు. కళ్యాణదుర్గం యుపిఎస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ హత్య కేసులో అనంతపురంకు చెందిన మారుతి, హనుమంతు, స్వర్ణరాజులకు జీవత ఖైదు విధిస్తూ అనంతపురం మహిళా కోర్టు జడ్జి శోభారాణి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు.. జీవత ఖైదు పడిన ఈ ముగ్గురు, అనంతపురంకు చెందిన భీమేష్ మంచి స్నేహితులు, వీరంతా కలిసి చిన్నచిన్న దొంగతనాలు చేసేవారు. ఈక్రమంలో భీమేస్ పోలీసులకు చిక్కాడు, మిగతాముగ్గురు దొంగతనాలలో పాలు పంచుకున్నట్లు పోలీసులకు తెలియజేశారు.

ఈ విషయంలో కోపం పెంచుకున్న ముగ్గురూ బీమేష్‌ను 2015 ఫిబ్రవరి నెలలో కళ్యాణదుర్గం పట్టణ శివార్లలోని ధర్మవరం రోడ్డు సమీపంలో ఉన్న ఓ మామిడి తోటలోకి తీసుకెళ్లి ముగ్గురూ కలిసి తలపై రాయితో మోది శవం గుర్తు పట్టని విధంగా చంపేశారు. అప్పటి ఎస్సై జయనాయక్ హత్య కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ మన్సుద్దీన్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం మహిళా కోర్టు జడ్జి ముగ్గురికి జీవితఖైదు విధించారు. చెరో రూ.5 వేలు జరిమానా విధించారు.

ఈ కేసులో అడిషనల్ పిపి సృజన ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. డిసిఆర్‌బి సిఐ సుబ్రహ్మణ్యం, పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ సౌరెడ్డి, కానిస్టేబుల్ కృష్ణమోహన్‌లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నింధితులకు శిక్ష పడేందుకు తమవంతు కృషి చేశారు. వీరందరిని జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ అభినందించారు.

# బిఐఎస్ ప్రామాణికతపై అవగాహన సదస్సు




సదస్సులో ప్రసంగిస్తున్న బి శ్రీనివాసరావు

**విజయవాడ, జులై 29, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలల విద్యార్థులకు మరింత ఆరోగ్య పౌష్టిక ఆహారం అందించేలా బిఐఎస్ ద్వారా రూపొందించిన ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం సోమవారం విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమీషనర్ ఆఫ్ స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ మరియు సమగ్ర శిక్షణస్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఐఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఉపాధ్యాయులు మరియు ఆహార విక్రయదారులకు భారతీయ ప్రమాణాల ప్రకారం ఎలాంటి పరిశుభ్రమైన మరియు ఆహార భద్రతను నిర్వహించాలనే దానిపై అవగాహన కల్పించడం ముదావహమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 80వేల మంది ఆహార నిర్వహకులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ ఇవ్వడానికి బిఐఎస్ ప్రమాణాలను ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్విజ్ నిర్వహించి విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్, సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ ఎంఎజె వినోద్, బిఐఎస్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బిఐఎస్ క్వాలిటి కంట్రోల్‌పై పలు విభాగాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలల్లో పిల్లలకు ఆహారం తయారు చేసే వారికి గవర్నమెంట్ టీచర్లకు తయారీ విధానంపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో బిఐఎస్ అధికారులు భావన్నారాయణ, కృష్ణవీర్ , అనేక జిల్లాల గవర్న మెంట్ టీచర్స్, ఫుడ్‌కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ద్వారకా తిరుమల నుంచి ఆషాడం సారె



ద్వారకా తిరుమల దేవస్థానం బృందానికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ, కెఎస్ రామారావుకు ద్వారకా తిరుమలేశుని జ్ఞాపికనందిస్తున్న దృశ్యం, పూజలు నిర్వహిస్తున్న భక్తబృందాలు

**ఇంద్రకీలాద్రి, జులై 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి వద్దనుండి ఆషాడం సారె సోమవారం అందించారు. ద్వారకా తిరుమల ప్రధానార్చకులు భాను, ఏఇఓ దుర్గారావు, ఇతర అధికారులు బృందం ఆషాడం సారె సమర్పించడానికి దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా అక్కడ ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, మేళతాళాలు, మంత్రపఠనాలతో ఘన స్వాగతం పలికి దుర్గమ్మ వారి దర్శనానినికి ఏర్పాట్లు చేశారు. అనంతరం సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు. ద్వారకా తిరుమల నుండి వచ్చిన బృందానికి వేదాశీస్సులు, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల దేవస్థానం బృందం దుర్గమ్మ ఆలయ ఇఓ కెఎస్ రామారావును సత్కరించి ఆయనకు ద్వారకా తిరుమలవాసుని ప్రసాదాలు, మెమెంటో అందించారు.

**స్వర్ణతాపడం పనులకు 5లక్షలు విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు గుంటూరుకు చెందిన ఎస్ సాయివీణ మరియు కుటుంబసభ్యులు రు.5లక్షల విరాళాన్ని సోమవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తిశ్రద్దలతో ఆషాడం సారె:** దుర్గమ్మవారికి భక్తిశ్రద్దలతో భక్తబృందాలు సోమవారం ఆషాడం సారెను సమర్పించారు. మొత్తం 23 బృందాలవారు వెరసి 900మంది భక్తులు సారె సమర్పించారు.

**దుర్గమ్మ సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి కార్తిక్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మకు ఇంజనీరింగ్ విభాగం ఆషాడం సారె సమర్పణ:** దుర్గమ్మకు ఆలయంలోని ఇంజనీరింగ్ విభాగం ఆషాడం సారెను సోమవారం సమర్పించారు. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో పాల్గొని జమ్మిదొడ్డి వద్ద పూజలు నిర్వహించి కనకదుర్గానగర్ మీదుగా ఊరేగింపుగా సారెను అమ్మవారి ఆలయానికి తీసుకురాగా అక్కడ మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి చెంతకు తీసుకెళ్లారు. అమ్మవారి దర్శనానంతరం మహామండపంలోని 6వ అంతస్తుకు వెళ్ళి అక్కడ శ్రీ అమ్మవారి వద్ద ఆషాడం సారెనుంచి పూజలర్పించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం లింగం రమాదేవి, కోటేశ్వరరావు, రవీంద్రనాద్ ఠాగూర్, బొప్పన అశోక్ కుమార్, సిహెచ్ సునీల్, మస్తానయ్య, మాదాలవిజయకృష్ణ, ఎఇఓలు చంద్రశేఖర్, సుధారాణి, ఎన్‌రమేష్, జంగం శ్రీని వాస్, వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# గంగ రిజర్వాయర్ వద్ద ప్రమాదం

>> వాట్సాప్ ద్వారా పంపారు. ఈ ముగ్గురు యువకులు ఈత కోసం వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి చేరలేదు. తల్లిదండ్రులు స్నేహితుల ద్వారా ఆరా తీశారు. సెల్ఫీ ద్వారా చల్లబసాయిపల్లె రిజర్వాయర్ వద్ద ఉన్నారని గుర్తించి కుటుంబసభ్యులు మైదుకూరు, దువ్వూరు పోలీసులను ఆశ్రయించారు. రిజర్వాయర్ సమీపంలోనే సెల్‌ఫోన్‌లు, దుస్తులు ఆధారంగా గుర్తించి నీటిలో గల్లంతైనట్లు నిర్ధారణకు వచ్చారు. వెంటనే చిన్న సింగనపల్లెలో ఉన్న చాపలు బట్టే వారిని పిలిపించి బోట్ల ద్వారా వెతికించారు. అలాగే అగ్నిమాపక శాఖకు చెందిన సిబ్బంది కూడ గాలింపు చర్యలు చేపట్టారు. చాపాడు మండలం ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లను కూడ రప్పించారు. అనంతరం చిన్నసింగనపల్లెకు చెందిన చేపలు పట్టేవారి వలలకు రెండు మృతదేహాలు లభించాయి. అలాగే ఖాదర్ పల్లెకు చెందిన గత ఈతగాడు ఒక మృతదేహాన్ని వెలికితీశాడు. ముగ్గురు మృతదేహాలు బయటికి రాగా వారి బంధువులు, స్నేహితులు రోదించారు. సరదాగా గడింపేందుకు వెళ్లి విషాదంగా మారిపోయింది. సోమవారం ఉదయం 10గంటల నుండి గాలింపు బృందాలు గాలించగా రెండు గంటలకు ముగ్గరి మృతదేహాలు బయ టపడ్డాయి. మృతదేహాల గాలింపులో మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్, దువ్వూరు ఎస్ఐ శ్రీనివా సులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, సహకారం అందించారు. మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు మృతి చెందడం, అలాగే చేతికి వచ్చిన వారు మరణించడంతో వారి కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నారు. కేవలం సెల్ఫీ కోసం దిగి ఒకరికొరకు నీటిలో పడిపోయి ఉంటారని బావిస్తున్నారు. ఏది ఏమైన గత 10సంవత్సరాలుగా తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద తరచూ ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఆదివారం అక్కడ సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అందులో బాగంగానే ఈ యువకులు సరదాకోసం వచ్చి నీటిలో సెల్ఫీ దిగా ప్రమాదవశాత్తు మరణించారు. మృతదేహాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ, జులై 29:** సిబిఐ దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ కేసులో రెగ్యులర్ బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఢిల్లీ హైకోర్టు సోమవారం రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వరాదని సిబిఐ వాదించింది. తమ విచారణలో కొత్త విషయాలు వెలుగు చూశాయని, వాటిని కొత్త ఛార్జిషీటులో ప్రస్తావించామని, రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఉదయం దానికి దాఖలు చేసామని కోర్టుకు విన్నవించింది. తమ విచారణలో కేజ్రీవాల్‌పై మరికొన్ని సాక్ష్యాలు వెలుగు చూశాయని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. కేజ్రీవాల్ సహా ఆరుగురు వ్యక్తుల పేర్లు ఛార్జిషీటులో నమోదు చేసినట్లు అడ్వకేట్ డిపి సింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇందులో అయిదుగురిని ఇంకా అరెస్టు చేయలేదని అన్నారు. పి.శరద్‌చంద్రరెడ్డి, దుర్గేష్ పాఠక్, వినోద్ చౌహాన్, ఆశిష్ మాథుర్, అమిత్ అరోరా పేర్లు కొత్త చార్జిషీట్‌లో చోటు చేసుకున్నట్లు తెలిపారు. కంప్యూటర్‌లో సేవ్ చేసేందుకు ఎక్సైజ్ పాలసీ కాపీని విజయ్‌నాయకర్ తెచ్చినట్లు మనీష్ సిసోడియా కింద ఉండే ఐఎఎస్ అధికారి సి.అరవింద్ సాక్ష్యమిచ్చారని, ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ కూడా ఉన్నట్లు చెప్పారని, దానిని బట్టి ఈ కేసులో కేజ్రీవాల్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనే విషయం తెలుస్తోందని సిబిఐ న్యాయవాదివాదించారు. మంత్రివర్గం నేతగా ఎక్సైజ్ పాలసీపై కేజ్రీవాల్ సంతకం చేశారని, కేసులో ప్రధాన సూత్రధారి ఆయనేనని పేర్కొన్నారు. కాగా, సిబిఐ న్యాయవాది వాదనను కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తోసిపుచ్చుతూ, ఢిల్లీ ముఖ్యమంత్రిపై ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యం లేదన్నారు. విజయ్ నాయకర్ ప్రధాన నిందితుడిగా సిబిఐ చెబుతోందని, అయితే సిబిఐ కేసులో ఆయనకు చాలాకాలం క్రితమే బెయిల్ వచ్చిందని వాదించారు. కేజ్రీవాల్‌ను కేసులో సూత్రధారిగా సిబిఐ వాదిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడటం లేదని అన్నారు. 2021లో పాలసీని పబ్లిష్ చేశారని, ఎక్సైజ్ పాలసీ సంస్థాగత నిర్ణయమని చెప్పారు.

# కోచింగ్ సెంటర్లలో అంతా నరకమే

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సివిల్స్ విద్యార్థి లేఖ!


ఢిల్లీలో కోచింగ్ సెంటర్ ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్న విద్యార్థులు

**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్‌లో వరద నీరు చేరడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి సివిల్స్ విద్యార్థి ఒకరు లేఖ రాశారు.వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృతి సంచలనంగా మారింది. నగర అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారి మరణాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశారు. సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించారు. 'ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది. మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లితోంది. మాకు సురక్షితమైన వాతావరణం అవసరముంది. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం. దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం' అని పేర్కొన్నారు. తమతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయల గురించి వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నరకాసనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని వారి నిర్లక్ష్యం వల్లే ఈ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. తమతాజా నరకంలో జీవిస్తున్నట్లు లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కాగా .. ఇటీవల ఢిల్లీలోని రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్ మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. విద్యార్థుల ఆందోళనతో కోచింగ్ సెంటర్ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

### కోచింగ్ వ్యాపారంగా మారిపోయింది

#### రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్ల వ్యవహారం రాజ్యసభలో నేడు ప్రస్తావనకు వచ్చింది. దీనిపై తనఛాంబర్‌లో అన్ని పక్షాలతో మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఢిల్లీలోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో జరిగిన దుర్ఘటన నేడు రాజ్యసభలో స్వల్ప సమయం చర్చకు వచ్చింది. సభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ నేడు మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎప్పుడు న్యూస్ పేపర్ చదువుదామని తెరచినా రెండు పేజీలు ఈ సంస్థల ప్రకటనలే ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ సమంజసమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై అన్ని పక్షాలతో కలిపి ఇన్ ఛాంబర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించినట్లు వెల్లడించారు.


ఉత్తర కన్నడ జిల్లాలో కొండ చరియల పతనంతో అదృశ్యమైనవారికోసం గాలిస్తున్న భారతీయ నౌకాదళ సిబ్బంది

## వెనెజులా అధ్యక్షుడిగా మరోసారి
# నికోలస్ మదురో ఎన్నిక



**కరాకస్, జులై29:** వెనెజులా అధ్యక్షుడిగా నికోలస్ మదురో మరోసారి భారీ మెజారిటీ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఆ దేశ నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ అధిపతి ఎల్విస్ అమోరోసో ప్రకటించారు. మొత్తం 80 శాతం ఓట్లను లెక్కించగా మదురోకు 51.20 శాతం పోలైనట్లు తెలిపింది. ఆయన ప్రధాన ప్రత్యర్థికి కేవలం 44.02 శాతమే లభించాయి. ఈ ఎన్నికల కౌంటింగ్‌లో భారీగా అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఫలితాలను న్యాయస్థానంలో సవాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమ అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు మద్దతుగా ఏకమయ్యాయి. ప్రతిపక్షం ఇప్పటికే ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద వేల మంది మద్దతుదారులను పిలిపించాయి. వారు కౌంటింగ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి ఫలితాలను ప్రకటించేందుకు ఇలా చేసింది. కానీ పోలీసులు వాటా కేంద్రాల వీరిని వెళ్లగొట్టారని గొంజాలెజ్ వర్గం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. వేతనాల్లో కోత, ఆకలికేకలు, వలసలు, చమురు పరిశ్రమలో సంక్షోభం వంటి సమస్యలతో కునారిల్లుతున్న వెనెజువెలాలో మొత్తం ఓటర్లు దాదాపు 1.70 కోట్లు. ప్రజా వ్యతిరేకతను మదురో కూడగట్టుకొన్నట్లు ప్రతిపక్షాలు చెబుతున్నాయి. బరిలో ఎనిమిది మంది అభ్యర్థులున్నా మదురో, గొంజాలెజ్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఎన్నికల ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్‌లో మదురోపై గొంజాలెజ్ స్పష్టమైన ఆధిక్యం లభించింది. అధికారిక సోషలిస్టు పీఎస్‌యువి పార్టీని మార్చాలని తాము భావిస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు.



## జమ్మూకాశ్మీర్‌లో
# పేలుడు
### నలుగురు మృతి!

**శ్రీనగర్, జులై 29:** జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో సోమవారం పేలుడు సంభవించింది. సోపోర్ పట్టణంలోని షేర్ కాలనీలో స్క్రాప్ డీలర్ దుకాణంలో జరిగిన ఈ పేలుడు ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు నజీర్ అహ్మద్ నద్రో(40), మహమ్మద్ అజర్ (25), ఆజమ్ అష్రఫ్ మీర్(20), ఆదిల్ రషీద్ భట్(23)గా స్థానిక అధికారులు గుర్తించారు. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయితే స్క్రాప్ డీలర్, మరికొంతమంది ట్రక్కు ఉంచి కొన్ని పదార్థాలను దించుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఇద్దరు సంఘటన స్థలంలోనే చనిపోగా మరో ఇద్దరితీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు అధికారులు వెల్లడించారు.


# బడ్జెట్‌పై రాహుల్ వ్యాఖ్యలతో దుమారం!



**న్యూఢిల్లీ, జులై 29:** బడ్జెట్‌పై ప్రసంగం వేళ రాహుల్‌గాంధీ చేసినవ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. బడ్జెట్‌పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు దేశంలోని మౌలిక సదుపాయలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్త పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. రాహుల్‌కు సభనియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్ అధికార పక్షనేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు.గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో భయానకవాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈ భయం వ్యాపిస్తోందన్న రాహుల్.. బీజేపీ ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్.. వీరి పింఛనుకోసం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. 'వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్రంలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హతమార్చారు. చక్రవ్యూహంలో హింస,భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకుని బలైపోయాడు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు.

# అగ్నివీరులపై ప్రకటనలకు రెడీ

## రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం!



**న్యూఢిల్లీ, జులై 29:** అగ్నివీర్ చక్రాయుధంలో యువత చిక్కుకున్నారని, అగ్ని వీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విపక్ష నేత ఎప్పుడు కోరినా సభలో సమగ్ర ప్రకటనకు తాను సిద్ధమన్నారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ.. అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.'జాతీయ భద్రత అంశం చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు అగ్నివీర్ అగ్నివీర్ స్కీమ్స్‌పై అంశంపై సభలో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను' అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరులు నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూ కశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్సూరెన్స్ ఇచ్చారే కాని, ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉండని,రైతులు భయపడుతున్నారని అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోదీ, అమిత్‌షా, మోహన్‌భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ.. 'మీరు కోరితే ఎన్‌ఎస్‌ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను' అని అన్నారు.

## బీహార్‌లో రైలు ప్రమాదం విడిపోయిన బోగీలు

**పాట్నా, జులై 29:** బీహార్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. ట్రైన్ ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్తిపూర్ జిల్లాలోని ఖుదీరామ్ బోస్, కర్పూరి గ్రామ్ రైల్వే స్టేషన్ మధ్య సోమవారం ఉదయం10 గంటలకు ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. రైలు ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ప్రమాద సమయంలో రైలు తక్కువ వేగంతో వెళుతున్నట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సుమారు గంటపాటుశ్రమించి విడిపోయిన బోగీలను ఇంజిన్‌కు కనెక్ట్ చేసినట్లు తూర్పు మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తెలిపారు.

## లెబనాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు

**బీరుట్, జులై 29:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజా నగరాలు సర్వనాశనమవుతున్నాయి. ఇప్పటివరకు గాజాకు పరిమితమైన ఈ యుద్ధం.. ఇప్పుడు లెబనాన్ కూడా పాకనుందన్న భయం పశ్చిమాసియాను వణికిస్తోంది. ఇజ్రాయెల్‌పై 'హెజ్‌బొల్లా' దాడి చేయడమే ఇందుకు కారణం. ప్రతిస్పందనగా లెబనాన్‌పై ఏక్షణమైనా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ అప్రమత్తమైంది. లెబనాన్‌లో ఉంటున్న భారతీయులు జాగ్రత్తగా ఉండాలని.. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని పేర్కొంటూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. 'ఈ ప్రాంతంలో తాజాగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. లెబనాన్‌లోని, లెబనాన్‌కు ప్రయాణించాలనుకునే భారతీయులు జాగ్రత్తగా ఉండాలి. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలి' అని లెబనాన్‌లోని భారత్ ఎంబసీ అడ్వైజరీలో పేర్కొంది.

# రిజర్వేషన్లపై నితీశ్‌కు 'సుప్రీం'లో ఎదురుదెబ్బ!

## హైకోర్టుపై బీహార్ పిటిషన్‌కు తిరస్కృతి



**పాట్నా, జులై 29:** ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కోటా పెంపు విషయంలో బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ నితీశ్‌కుమార్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై స్టే విధించాలన్న బీహార్ ప్రభుత్వం అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తిరస్కరించింది. రిజర్వేషన్లను పెంచుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి గతేడాది నవంబరులో బీహార్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అయితే, ఇది రాజ్యాంగ విరుద్ధమని పాట్నా హైకోర్టు జూన్ 20 తీర్పు వెలువరించింది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించింది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను వ్యతిరేకించినా వివిధ వర్గాల జనాభా నిష్పత్తిపై రాష్ట్రం ముందుకు సాగింది అని హైకోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టిన నితీశ్ సర్కార్ వాటిఆధారంగా ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, ఇబీసీల రిజర్వేషన్లనుపెంచాలని నిర్ణయించింది. దీంతో గత యేడాది నవంబరు 21న రిజర్వేషన్లను 50శాతం నుంచి 65 శాతానికి పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఇది, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,16లను రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఉల్లంఘిస్తోందని పలువురు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణచేపట్టిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఇది చట్టముందు అందరూ సమానులే, సమాన అవకాశాలు అనే రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. అయితే, తాము కులగణన ఆధారంగానేరిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకున్నామనే వాదనను హైకోర్టు అంగీకరించలేదు. జనాభాలో కులాల శాతాన్ని బట్టి రిజర్వేషన్ పెంచలేదని, తగినంత ప్రాతినిథ్యం లభించని కులాలకు న్యాయంచేసేలా వాటిని పెంచామని ప్రభుత్వంవాదించింది. అయితే దీనిని హైకోర్టు తిరస్కరించింది. పిటిషనర్ల వాదనలతో ఏకీభవించిన కోర్టు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.

## బీహార్‌లో కూలిన వంతెనలపై ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు!

**పాట్నా, జులై 29:** బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. ఇటీవల రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. బ్రిడ్జిలు కూలిన ఘటనలపైదాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవల పదుల సంఖ్యలో వంతెనలు కుప్పకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై ప్రజావ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

## చైనాతో సరిహద్దు వివాదంపై
# మూడో దేశం జోక్యం అక్కరలేదు
### విదేశాంగమంత్రి జైశంకర్ స్పష్టీకరణ



**టోక్యో, జులై 29:** భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని జైశంకర్ ప్రస్తావించారు. 'అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాలవైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదు' అని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీతో తన భేటీని జైశంకర్ గుర్తు చేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్చలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

## నడుములోతు నీటిలోకి కిమ్ లగ్జరీ కారు
### వరదలతో ఉత్తర కొరియాలో ఎమర్జెన్సీ



**ప్యాంగ్యాంగ్, జులై 29:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన ఖరీదైన బ్లాక్ లగ్జరీ కారుతో ఏకంగానడుములోతు నీటిలోకి వెళ్లారు. ఇదంతా ఎందుకంటారా? దేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వచ్చిన వరదల పరిస్థితిని అంచనా వేసేందుకు ఆయన అలా చేయాల్సి వచ్చింది. గత కొన్ని రోజులుగా ఉత్తర కొరియాలో కుంభవృష్టి కురుస్తోంది. దీంతో వేల మంది నిరాశ్రయులయ్యారు. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఎమర్జెన్సీ ప్రకటించారు. చైనా సమీపంలోని సినూయిజు, యుజు అనే పట్టణాలు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 10 విమానాల్లో దాదాపు 4,200 మందిని తరలించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా చెబుతోంది. దీంతో కిమ్ ఆ ప్రాంతాల పర్యటనకు వెళ్లారని పేర్కొంటూ.. నడుములోతు నీటిలో ఉన్న బ్లాక్ లెక్సస్ కారు, అందులోని కిమ్ చిత్రాలను స్థానిక మీడియాలో ప్రచురించారు. అధ్యక్షుడే నేరుగా ఈ ప్రకృతి విపత్తు సహాయక చర్యల్లో భాగస్వామి అయ్యారని ఆ కథనాల్లో పేర్కొన్నారు. విమానాలు, హెలికాప్టర్లు ఉండగా.. కిమ్ కారులోనే ఎందుకు నీటిలోకి వెళ్లాల్సి వచ్చిందని ఈ చిత్రాలను చూసిన వారు చర్చించుకుంటున్నారు. ఈ నెలలో కుసాంగ్ నగరంలో 18.2 సెంటీమీటర్ల వర్షం ఒక్క రోజులో కురిసింది. 29 యేళ్లలో ఉత్తర కొరియాలో ఈ స్థాయి వర్షపాతం ఎప్పుడు చూడలేదని దక్షిణ కొరియా వాతావరణ శాఖ చెబుతోంది.

## ఈ యేడాదిలో రూ.185 లక్షల కోట్లకు కేంద్రం అప్పు!

**న్యూఢిల్లీ, జులై 29:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.185 లక్షల కోట్లకు చేరనుంది. విదేశీ రుణాలతో కలుపుకుని ప్రస్తుత ధరల వద్ద ఈ మొత్తానికి చేరవచ్చని కేంద్రం అంచనా వేసింది. ఇది దేశ జీడీపీలో 56.8 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. 2024 మార్చి చివరి నాటికి కేంద్రం అప్పు రూ.171.78 లక్షల కోట్లుగా ఉందని పంకజ్ చౌదరి వెల్లడించారు. జీడీపీలో ఈ మొత్తం 58.2 శాతానికి సమానమని పేర్కొన్నారు. లోక్‌సభ సభ్యుడు అడిగిన ఓ ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వరల్డ్ ఔట్ లుక్ ప్రకారం 2024 ఏప్రిల్ నాటికి స్థిర ధరల వద్ద దేశ జీడీపీ 3.57 ట్రిలియన్ డాలర్లు దాటిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014ను అనుసరించి వెనుకబడిన ఏడు జిల్లాలకు రూ.2100 కోట్లు సాయం అందించాలని నీతి ఆయోగ్ సూచించిందని పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఒక్కో జిల్లాకు రూ.300 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించిందని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఏపీలోని వెనుకబడిన జిల్లాలకు ఇప్పటి వరకు రూ.1750 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రత్యేక సాయం కింద కొన్ని రాష్ట్రాలకు ఈ తరహాలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లను బడ్జెట్‌లో అందచేస్తుందని చెప్పారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నాధ్యేయం

### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అగనంపూడి, జూలై 29, ప్రభాతవార్త

అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ విద్యార్థులకు ఈ ఏడాది నుండే ప్రభుత్వం అందజేసిన బుక్స్ ను ముఖ్య అతిథి పల్లా శ్రీనివాసరావు అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ స్థానిక నాయకులు ఉక్కు నిర్వాసితుల త్యాగ ఫలితంతో ఈ కాలేజ్ ఆవిర్భవించిందని తమ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నారు కావున విద్యార్థులు చెడు వ్యసనాలకి బానిస కాకుండా బాగా చదువుకొని మీ ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసుకోవాలి ఇంటర్ పరీక్షల్లో విజయం పొందాలని తెలియజేశారు. ప్లాస్టిక్ కుర్చీలకు ఆశ రాజా ఫైనింగ్ సొసైటీ కార్య దర్శి పులుసుర్తి ఆశాలత 5వేల రూపాయలు చెక్కును పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా కాలేజ్ ప్రిన్సిపాల్ జి సుధాకరరెడ్డికి అందచేసారు. ఈ కార్యక్రమంలో ఏడిసి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు కోసూరి తాతారావు జనసేన పార్టీ నాయకులు నారశెట్టి అప్పలరాజు కూటమి నాయకులు సింగిడి సింహాచలం నున్న చంద్రశేఖర్ వెంకటకిరణ్ కుమార్ పల్లెల నాగేశ్వరరావు తలారి సన్యాసిరావు గల్లా సాయికుమార్ గొల్లపల్లి కనక భూషణ పులుసుర్తి ఆశాలత, జి సత్యవతి పాల్గొన్నారు.

## వర్షాకాలం వ్యాధుల లక్షణాలు నివారణ

### ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు సూచనలు



మధురవాడ, జూలై 29, ప్రభాతవార్త

వర్షాకాలము పంటలు పండించడానికి అనువైన కాలము అలాగే మరొక వైపు దోమలు వైరస్‌లు వృద్ధి చెందుటకు అనువైన కాలం దీనివలన ప్రజల ఆరోగ్యం దెబ్బతిని నిత్యము ఏదో ఒక అంటువ్యాధి వస్తుందని ప్రజలలో ఆందోళన వచ్చింది. ఒక ప్రక్కన అంతుచిక్కని కరోనా వైరస్ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే మరోపక్క సీజనల్ అంటువ్యాధుల రూపంలో డెంగ్యూ టైఫాయిడ్ జ్వరము మలేరియా చికెన్ గునియా, డయేరియా జీర్ణకోశ వ్యాధులు స్వైన్‌ఫ్లూ వ్యాప్తిచెందుట మొదలైనవి జ్వరము కలరా ఫ్లూ,ప్రజలను కలవరపెడుతున్నాయి అందుకు ముఖ్యమైన కారణాలు ఏమనగా కలుషిత ఆహారం నీరు గాలి స్వచ్ఛత లేకపోవడం వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత లోపించడం రోడ్ల మీదు బండ్లమీద అమ్మిన కలుషిత ఆహారం తినడం వలన ముందుజాగ్రత్త లేకపోవడం వలన ఈ వ్యాధుల వస్తాయి సాధారణ ప్రజల కంటే బాలింతలు వృద్ధులు చిన్న పిల్లలకు మరింత ప్రమాదం ఎక్కువ పరిశుభ్రత లోపించడం రోడ్ల మీద బండ్ల మీద అమ్మిన కలుషిత ఆహారం తినడం వలన ముందుజాగ్రత్త లేకపోవడం వలన ఈ వ్యాధుల వస్తాయి పైన చెప్పిన వివరాలు కేవలం అవగాహనకు మాత్రమే సంబంధించినవి.

## ఆగస్టు 3నుంచి 6వరకు కేరళ ఆయుర్వేద శిబిరం



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు ఆగస్టు 3నుండి 6వరకు కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహి స్తున్నట్లు వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినేష్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కె చంద్రన్ ఉన్ని కృష్ణన్ నాయర్ 40ఏళ్ల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. పక్షవాతం, వెన్నెముక, మెడ, ఆర్థరైటిస్ సైనసైటిస్ సోరియాసిస్, పక్షి, ఈఎన్‌టి సమస్యలు, హైపర్ టెన్షన్ ఆర్థరైటిస్ (కీళ్లవ్యాధులు) నడుం నొప్పి స్పాండిలైటిస్ మానసిక వత్తిడి, నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలకు పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొనదలచిన వారు డాక్టర్ ఉన్ని అందుబాటులో ఉంటారని తెలిపారు. మురళీనగర్ క్రీడా పార్క్ సమీపంలోగల తమ కేంద్రంలో నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

## ముగిసిన శిక్షా సప్తాహ్ శుభదిన్ భోజన్ కార్యక్రమం



అగనంపూడి, జూలై 29, ప్రభాతవార్త

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పినమడక, పర వాద మండలం అనకాపల్లి జిల్లా పాఠశాలలో ప్రభుత్వం శిక్షా సప్తాహ్ కార్యక్రమం జూలై 22నుంచి జూలై 29వ తారీఖు వరకు నిర్వహించడం జరిగింది. సోమవారం శిక్షా సప్తాహ్ శుభదిన్‌భోజన్ కార్యక్రమం ముగిసింది. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంతోపాటు అదనంగా కొన్ని ప్రత్యేక వంటకాలు తయారు చేసి పెట్టడం జరిగింది. కార్యక్రమం దాత ఆండిబోయిన మంగరాజు పినమడక, ప్రధానోపాధ్యాయులు జి శివాజీ, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామసభ్యులు హాజరు కావటం జరిగింది.

## కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులకు గీతం ఎఫ్‌డిపి



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సుల అధ్యసిస్తున్న అధ్యాపకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) సోమవారం ముగిసింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, గీతంలెర్నింగ్ ఫర్ కంప్యూటింగ్ మిషనరి సంయుక్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎస్‌ఇ విభాగ డీన్ ప్రొఫెసర్ శాంతి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ బోధించే అధ్యాపకులు నిరంతరం నూతన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(బెంగళూరు) ప్రొఫెసర్ విజయకుమార్ మాట్లాడుతూ కోడ్ చెక్, ఫైథాన్ ట్యూటర్ కోపైలెట్ రెఫ్యూట్ కోడ్ కృత్రిమ మేధ వంటి అంశాలపై అధ్యాపకులకు నూతన పరిజ్ఞానాన్ని బోధించారు. సిఎస్‌ఇ విభాగం అదనపు డాక్టర్ లక్ష్మీశ్రీ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ హైమా పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

అనకాపల్లి, జూన్ 29,ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్'లో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైనపరిష్కారం చూపాలని సూచించా రు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ సమా వేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షత జరిగింది. కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యల ను అడిగితెలుసుకొని, వారి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వ్యవస్థ ద్వారా వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లాకలెక్టర్ తెలిపారు. కాగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ కార్యక్రమంలో 283 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వాటిలో రెవెన్యూ శాఖకు (సిసిఎల్ఎ)కు చెందినవి 166,పోలీసు శాఖకు సంబంధించి 15, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధించి 16, పంచాయతీరాజ్ శాఖకు 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి 4, రూరల్ డెవలప్‌మెంట్ కు సంబంధించి 7 ఉన్నాయని, అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 83 వినతులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి శ్రీభరత్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

విశాఖ లోకసభ సభ్యులు శ్రీభరత్ జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. తొంభై వంద మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ అక్రమాని విజయనిర్మల జిల్లా ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ శ్రీనివాస్‌రావు గండి వంశీ గొంప సత్యనారాయణ కార్పొరేటర్లు తదితర జిల్లా నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.


న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తియున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ల లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

విశాఖసిటీ పరిధిలోని సిరిపురం, సీతమ్మధార, కలెక్టరేట్, కంచెరపాలెం, ఏయు, ఎంవిపి, మద్దిపాలెం, ఎన్.ఎ.డి, అశీల్‌మెట్ట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-07-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం: 91774 30534, 9848306312, 9394123457


## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బ్లడ్ బ్యాంకులతో సమీక్షా సమన్వయ సమావేశం



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

జిల్లా స్థాయి బ్లడ్ బ్యాంకులతో సమీక్షా సమన్వయ సమావేశం జిలా లవైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. బ్లడ్ సెం టర్స్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్స్ ప్రభుత్వ, ప్రైవేటు బ్లడ్ బ్యాంకులు పాల్గొ న్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వారికి కావలసినవిధంగా బ్లడ్ అందించాలని ప్రతి ఒక్కరూ రాష్ట్ర విధివిదానాలను బ్లడ్ బ్యాంకులు పాటిం చాలని డా.శంకరప్రసాద్ డిసిహెచ్ఎస్ తెలియజేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం సిపిఎం ఉమామాహేశ్వరరావు జిల్లా సూపర్వైజర్ బద్రి మార్నింగ్‌ట్రింగ్ అండ్ ఎవల్యూషన్ కృష్ణ పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులకు విసిబి నగదు బహుమతులు ప్రదానం



జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త

విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్‌లో వారు సమాజంలో కీలకపాత్ర పోషించాలనే ఆశయంతో ది విశాఖపట్నం కో ఆపరేటివ్‌బ్యాంకు ప్రతి సంవత్సరం తమ సభ్యులు, బ్యాంకు ఉద్యోగులు పిల్లల కృఓత్సాహక నగదు బహుమతులు అందచేస్తున్నారు. ఈ ఏడాది కూడా 479 మంది విద్యార్థులకు రూ.29.75 లక్షల విలువగల నగదు బహుమతులు ప్రకటించారు. మద్దిలపాలెం సమీపంలోని కాకతీయ ఫంక్షన్ హాల్ల జరిగిన కార్యక్రమంలో నగదుబహుమతులను విద్యార్థులకు అందచేసారు. ఎంపికైన టెన్త్, ఇంటర్, ఎంసెట్, ఐఐటి, నీట్ తదితర పరీక్షల్లో ప్రతిభ కనబరిచి న విద్యార్థులకు బాలాజీ ఎడ్యుకేషన్స్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మండవ రవికుమార్ నగదుబహుమతులను అందచేసారు. విసిసి చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, డైరెక్టర్లు, సిఇఒ పి.వి.నరసింహమూర్తి బోర్డు సభ్యులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

## కొండలింగంపర్తిలో ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవాలు



రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త

చికిలింత పంచాయతీ కొండలింగంపర్తిలో గ్రామంలో సోమవారం ప్రత్యేక పారిశుద్య పక్షోత్సవాల కార్యక్రమాన్ని వార్డ్‌మెంబరు దబ్బా సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్లుకు ఇరుప్రక్కల చెత్తను సుదూరంగా తరలించారు. ఆరోగ్య పరిరక్షణకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దూరిపల్లి రత్నరాజు, దబ్బా రాజ్‌మోహన్ అన్నారు. మండలంలో అన్ని పంచాయతీలో నాలుగో రోజున రోడ్లు శుభ్రత, చెత్త తొలగింపు చేయడం జరిగిందని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు వెల్లడించారు. చికిలింత పంచాయతీలో అన్ని గ్రామాల్లో కార్యక్రమాలను చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కోనేటి రాంబాబు తెలిపారు.

## ఆర్థిక లావాదేవీలు అన్ని ఆన్‌లైన్‌లోనే చేయాలి : జీసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త

ఆర్థిక లావాదేవీలు అన్నీ న్యూఆన్‌లైన్‌లో చేస్తున్నట్లు జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మివెల్లడించారు. సోమ వారం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో సేల్స్ మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లుతో సమావేశాన్ని నిర్వహిం చారు. విజయలక్ష్మి మాట్లాడుతూ డిపోలు నుండి సబ్సిడీపై ఇచ్చే నిత్యావసర వస్తువులను సకాలంలో అందించాలన్నారు. మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, సేల్స్‌ఉమెన్లు ప్రమీలారాణి, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్ లోతా చిన్నయ్య, సేల్స్‌ఉమెన్లు లోసుల లక్ష్మి, సంకురు సుభాషిణి, డిఇఓ వీరభద్రరావు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల నుంచి స్వీకరించే వినతులపై తక్షణ పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో ఎనిచేయాలని కోరారు. ముఖ్యంగా సమస్యతో వచ్చిన వృద్దుల పట్ల అదికారులు దిగువ స్థాయి సిబ్బంది అమర్యాదగా ప్రవరి_స్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఇకపై అటువంటివి పునరావృత్తం కారాదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ అసుపత్రులు కార్యాలయాలకు సమస్యతో విచ్చేసి వృద్దులతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారిని కూర్చోబెట్టి సావదా నంగా విని సమస్యను పరిస్కరించాలని సూచించారు. ఇది ప్రతి ప్రభుత్వకార్యాలయానికి వర్తిసుందని ఆ దిశగా అధికారులు దిగువస్థాయి సిబ్బంది నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ అద్యక్షతన జరిగింది. అందులో భాగంగా ప్రజల నుంచి 250వినతులను స్వీకరించిన కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు సూచనలు జారీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని కావున జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాతకంగా నిర్వహిస్తున్నందున తొలి ప్రాధ్యానతను ఇస్తూ నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అర్జీదారు సంతృప్తితో రీ-ఓపెన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కాగా సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబందించి 79జివిఎంసి సంబందించి 73, పోలీసు శాఖకు సంబందించి 21 ఇతర శాఖలకు సంబందించి 77వెరసి 250విజ్ఞప్తులు అందాయి ఈకార్యక్రమంలో జాయింట కలెక్టర్ కె మయూర్ అశోక్ ప్రత్యేక ఉప కలెక్టర్ టి సీతారామమూర్తి రెవిన్యూడివిజనల అదికారి డి హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ పోలీస్ అదికారులు వివిద శాఖల జిల్లా స్థాయి అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా చెత్త తరలింపుకు టబ్బులు సిద్ధం : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త

ప్రతీ ఇంటా రోజు వారీ నిత్యవసరాలకు వినియోగించగా వచ్చిన చెత్తను సుదూర ప్రాంతాలకు వేసుకోవడానికి వీలుగా టబ్బులు వచ్చి సిద్ధంగా ఉన్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేసుకునే అవకాశం ఉందన్నారు. మండల కేంద్రానికి 12,300 టబ్బులు వచ్చినట్లు వెల్లడించారు. మండలంలో 19 పంచాయతీల్లో 12,350 గృహాలు ఉన్నాయన్నారు. 2011 సం.జనాభా లెక్కలకు 10 శాతం అధనంగా కలిపితే 44,437 మంది జనాభా ఉన్నట్లు వివరించారు. పంచాయతీలు వారీగా వివరాలు గృహాలు ఇలా ఉన్నాయి. గడుటకుర్తి 480 గృహాలు, చికిలింత 634 గృహాలు, జెడ్డంగి 1,024, అమీనాబాద్ 534, కింద్ర 705, కిర్రాబు 320, రాజవొమ్మంగి 2,212, లోదొడ్డి 325, వాతంగి 525, శరభవరం 521, కొండపల్లి 222, మారేడుబాక 477, వంచంగి 480 గృహాలు, చెరుకుంపాలెం 676, తంటికొండ 885, బడదనాంపల్లి 642, దూసరపాము 718, లాగరాయి 440 ఉన్నారన్నారు.

## పారిశుధ్య కార్మికులకు హెల్మెట్, రైన్‌కోట్‌లు అందజేస్తున్న సర్పంచ్



మాకవరపాలెం జూలై 29 ప్రభాతవార్త :

పంచాయితీ పాలనలో పారిశుధ్యకార్మిలు అందిస్తున్న సేవలకుగాను ఎంత సహకరించినా తక్కు వేనని సర్పంచ్ పోతల రామలక్ష్మి అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని లచ్చన్నపాలెం పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రైన్‌కోట్ హెల్మెట్ చేతులకు బ్లౌజులు బూట్లు అందజేసారు. ఈసందర్బంగా లచ్చన్నపాలెం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ పోతల రాంబాబు మాట్లాడుతూ పంచాయితీపాలనలో పారిశుధ్యకార్మికులు సేవలకు విలువ కట్టలేమన్నారు. పంచాయితీలో మురుగుకాలువలు నిరంతరం పూడిత తీయడమే కాకుండా చెత్తాచెదారం ఎటువంటి అలసత్వం లేకుండా చిత్తశుద్ధితో కార్మికులు పనిచేయడం జరుగుతుందన్నారు. పారిశుద్య పనుల్లో భాగంగా చెత్తాచెదారం చేకరించే క్రమంలో ఎంతటి దుర్గంధం వెదజల్లుతున్నా అంకితభావంతో పారిశుధ్య కార్మికులు తీరును రాంబాబు అభినిందించారు. పంచాయితీ కార్యదర్శి గుణ గ్రామపెద్దలు పోతల రాదాకృష్ణ.

## పేదలకు డాక్టర్ సాయి చేతుల మీదుగా అన్నదానం



ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఆర్ఎంపీ డా॥ సాయికుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవ కాలనీలో ఉన్న పాక గుడిసెల్లో డా॥ సాయికుమార్ పేదలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి గుడిసెల్లో ఉన్నవారిని చూసి స్వయంగా ఆయనే ఆహారాన్ని తినిపించారు. అనంతరం వారందరికీ వైద్యపరీక్షలు చేసి ఉచితంగా రోగికి తగ్గట్టుగా మందులు అందజేశారు. ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు పేదవాడి ఆకలి తీర్చడానికి ఒక పూట అయినా భోజనం పెట్టమని దాతలను కోరారు.

## తాను మరణించి ... మరో ముగ్గురిలో జీవించాడు



ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

విశాఖ జిల్లాకు చెందిన రామునాయుడు అనే వ్యక్తి తాను చనిపోతూ మరో ముగ్గురి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వేళ్తే ఈ నెల 27వ తేదీన విశాఖ జిల్లా నాతయ్యపాలెంలో నివాసముంటున్న జె. రామునాయుడు (68) అనే వ్యక్తికి తీవ్రంగా బ్రెయిన్‌లో రక్తస్రావం జరిగి స్పృహా కోల్పోవడంతో అతన్ని నగరంలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పటల్‌కి తరలించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు. కానీ దురదృష్టవశాస్తూ శనివారం బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ తర్వాత అవయవదా నంపై వైద్య బృందం వారి కుటుంబసభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు. అనంతరం అవయవదానం చేసేందుకు వారు అంగీకరిం చడంతో కిడ్నీలు (మూత్రపిండాలు), లీవర్ (కాలేయము)ను దానం చేశారు. చనిపోతూ మరో ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో అవసరం ఉన్న చోటికి, లీవర్, కిడ్నీలు తరలించన ట్లు జీవందాన్ స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రాంబాబు తెలిపారు. ఈ అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబసభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు.

## తగ్గుముఖం పడుతున్న వరద ఉధృతి



చింతూరు జూలై 29 ప్రభాతవార్త

గత 15రోజులుగా వరద ఉధృతి కారణంగా అనేక గ్రామాల్లో జలదిగ్బంధంలో చిక్కుకోగా, కొన్ని గ్రామాలు నీటమునిగాయి.ఎక్కడ రహదారి సౌకర్యం లేకున్నా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌తో పాటు,కూనవరంలో సూరజ్‌గనోరే.ఎటపాకలో అభిషేక్‌గౌ డ, వి.ఆర్.పురంలో ప్రశాంత్‌కుమార్ ఈ నలుగురు ఐఎయస్ అధికారులతో పాటు చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య, స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు,తాశీల్దార్‌లు,విద్యుత్,రెవెన్యూ, పోలీసు, వైద్యఆరోగ్యశాఖతో పాటు క్రింది స్థాయి ఉద్యోగులు సైతం వరదల్లో ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల నాలుగు మండలాల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వినిపిస్తున్నాయి.కాని గతంకు భిన్నంగా ఇప్పటికే వరదలో 15 రోజులుగు గడిచిపోగా ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితి.అయినా అధికారులంతా తమదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. గురువారం వరద ఉధృతి కాస్త తగ్గుముఖం పడుతున్నా జాతీయ రహదారులతో పాటు,నాలుగు మండలాలను కలిపే అన్ని రహదారులు వరదనీటిలోనే ఉన్నాయి.చింతూరు నుంచి జిల్లా కలెక్టర్ ఎ.యస్.దినేష్‌కుమార్ కూనవరం,వి.ఆర్.పురం మండలాలకు వెళ్ళి ముంపు భాధిత గ్రామాల్లో వరద సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించటానికి రోజు పడవలపైనే ప్రయాణం చేయాల్సి వస్తుంది. సోమవారం జిల్లా కలెక్టర్ వి.ఆర్.పురం మండలంలోని ముంపు గ్రామాల్లో పర్యటించి పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ప్రజలతో మాట్లాడిన ఆయన వారి సమస్యలను అడిగితెల్సుకున్నారు. వరదల్లో ఇబ్బంది పడుతున్న వి.ఆర్.పురం మండలానికి చెందిన 8నెలల గర్భిణిని యన్.డి.ఆర్.యఫ్ బలగాలు మొదట కూనవరంకు, ఆ తరువాత జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చింతూరుకు తరలించారు. తల్లిబిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండటంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 14 నుంచి వరద ఉధృతి ప్రారంభం కాగా 18 నుంచి రహదారులు నీటమునిగి అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ఇప్పటి వరకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 54అడుగులు మాత్రమే.అయినా ముఖ్యమంత్రి చొరవతో ముంపు గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉండి వరదసహాయక చర్యలను ముమ్మరం చేస్తు ఎటువంటి సమస్యలుకాని,ఇబ్బందు లు కాని ప్రజలు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను చేపడుతున్నారు.

## ఆత్మీయంగా విశాఖ జిల్లా క్రైస్తవ నాయకుల సమావేశం



జగదాంబ, జూన్ 29,ప్రభాతవార్త

రానున్న రోజుల్లో దేవుని రాజ్య విస్తరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే సమావేశాలు, సేవకుల సదస్సు, ఐక్య కార్యాచారణకోసం బాప్టిస్ట్ మిషనరీ, సీనియర్ దైవ సేవకుడు రెవరెండ్ డా.గరి కిముక్కల పాల్‌విక్టర్ ఆహ్వానం మేరకు 'విశాఖ జిల్లా క్రైస్తవ నాయకుల సమావేశం' నగరంలోని డాల్ఫిన్ హోటల్లో సమావేశంను నిర్వహించారు.పాస్టర్లు డా.నల్లశా మ్యూల్, డా.ఎ న్.డేవిడ్‌రాజ్, బిషప్ జార్జిబాబు, ఎం.అబ్రహాం, బిషప్. జాన్ మేరి, డా.భాస్కర్ రాజు,బిషప్ కె.పద్మకుమార్, వై.పాల్ ఐజక్, డా.అనల్ చోప్రా, అభిషేక్‌రాజ్, ఎస్‌విపిడి. ప్రభాకర్,డి.జాన్ విక్టర్,సిస్టర్ సునీత తదితరులు పాల్గొని వారి అభిప్రాయాలను, సూచనలు తెలియచేసారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన సురక్షా డయాగ్నోస్టిక్

ఆరిలోవ, జూలై 29, ప్రభాతవార్త

సురక్షా డయాగ్నోస్టిక్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ని (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. దీని ప్రకారం సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 1,91,89,330 వరకు ఈక్విటీ షేర్లును ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. సోమనాథ్ చటర్జీ, దివంగత కిషన్‌కుమార్ కేజ్రీవాల్ 1992లో కోల్‌కతా కేంద్రంగా సురక్షా బ్రాండ్ పేరట సమగ్ర డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఇది పాథాలజీ, రేడియాలజీ టెస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సర్వీసెస్ మొదలైనవి అందిస్తోంది. మార్చి 31 2024 నాటికి కంపెనీకి పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, మేఘాల యాలో 8 శాటిలైట్ ల్యాబరేటరీలు, 194 కస్టమర్ టచ్‌పాయింట్లు ఉన్నాయి. 2,300 పైచిలుకు టెస్టుల సేవలు అందిస్తోంది. 2024 ఆర్థిక సంవత్స రంలో సుమారు 11.4 లక్షల మంది పేష ంట్లకు 59.8 లక్షల టెస్టులు నిర్వహించింది.

## పప్పల చలపతిరావును పరామర్శించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

యలమంచిలి, జూన్ 29,ప్రభాతవార్త

మాజీ ఎంపి సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు పప్పల చలపతిరావు ఇటీవల అనారోగ్యంతో కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన విషయం తెల్సుకున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీస్పీకర్ అయ్యన్నపాత్రుడు సోమవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తాను పప్పలచల పతిరావు 1985 నుండి క్రియాశీలక రాజకీయాల్లో నిర్వహించామని ప్రతి వ్యవహార ంలో తనకు తోడుగా ఉండే వారన్నారు. ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు స్పీకర్ పదవి ఇవ్వడం అనంతరం తాను పార్టీలకు అతీతంగా అందరికీ అసెంబ్లీ సమావేశాల్లో తమ నియోజకవర్గాల్లో సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నానని, వైఎస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని నియోజకవర్గాల్లో గల సమస్యలను లేవనెత్తాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే అసెంబ్లీలో అడిగి తెల్సుకోవచ్చని సంబంధిత మంత్రులు మీరు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు స్పీకర్ పదవి ఇవ్వడంతో తాను హుందాగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యేలందరూ ఏ పార్టీకి సంబంధం లేకుండా అందరిని ఒకే విధంగాచూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శిధూళి రంగనాయకులు, దీన్‌బాబు, కరణంరవి, ఆడారి రమణబాబు, ఆడారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అనకాపల్లి, జూలై 29, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 50ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల లో ఆస్తీ తగాదాలు, కుటుంబ తగాదాలు, కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అదనపుఎస్పీ నేరుగా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారులు నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను తర్వితగతిన పరిష్కరిస్తామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఎం దీపిక హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ ఎస్పై వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
Central Bank of India
1911 से आपके लिए "केंद्रित" "CENTRAL" TO YOU SINCE 1911

**సుజాతనగర్ బ్రాంచ్**

**సాధారణ నోటీసు**

గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1153/1991 తేది: 10.10.1991 ద్వారా వెలగల భైరవ రెడ్డి, తండ్రి: శ్రీ. వెలగల పుల్లా రెడ్డి ఎగ్జిక్యూట్ చేయడం ద్వారా ఆస్తి యజమానిగా శ్రీమతి శీశెట్టి భారతి, భర్త: (లేటు) శీశెట్టి రామచంద్రరావు గారి పేరున రిజిష్టర్ అయినది. ఇప్పుడు వారి నుండి శ్రీమతి సిరిపురపు నిరీషా, భర్త: సబ్బం కార్తిక్ మరియు శ్రీ. సబ్బం కార్తిక్, తండ్రి: సబ్బం రామునాయుడు గార్లు ఆస్తి కొనుగోలు నిమిత్తం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుజాతనగర్ బ్రాంచ్‌ను ఋణసౌకర్యములను అడిగారు. మేము ఈ దిగువ ఆస్తిని తనఖాపెట్టుకోవడం ద్వారా వారికి ఋణసౌకర్యాలు ఇవ్వదలచినామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. దాని తాలుకా లింక్ డాక్యుమెంట్ నెం. 108/1982 శ్రీ పెద్దాడ ఉదయానంద కృష్ణ, తండ్రి: పెద్దాడ రామబ్రహ్మం చేత ఎగ్జిక్యూట్ చేయబడినది. **సదరు లింక్ డాక్యుమెంట్ 108/1982 శ్రీమతి శీశెట్టి భారతి వద్ద పోయినది.**

ఎవరికైనా క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిపై హక్కు, క్లెయిమ్ ఉన్నట్లయితే, మేము తనఖాపెట్టుకునేందుకు ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల దిగువ సంతకందారునికి ఈ ప్రచురణ అయిన 7 రోజులలోపు తెలియజేయవలెను. ఈ ప్రచురణ తేది నుండి 7 రోజులలోపుగా ఎటువంటి అభ్యంతరాలు/క్లెయిమ్‌లు రానట్లయితే, మేము దిగువ షెడ్యూలు ఆస్తిని తనఖాపెట్టుకుని ఋణం ఇవ్వదలచామని మరియు తరువాత లేవనెత్తే ఏ క్లెయిమ్ మా బ్యాంక్‌ను బంధించజాలవు.

**షెడ్యూలు ఆస్తి వివరములు:**

విశాఖపట్నం-530051, కృష్ణరాయపురం, సర్వే నెం.36 భాగం, డి.నెం. 6-20, పాత డి.నెం. 2-78/A, ఫ్లాట్ నెం. 42 లోని **266 చ॥గ॥ విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.41, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 43, **ఉత్తరం:** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** 30 అ॥ వెడల్పు రోడ్డు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుజాతనగర్ బ్రాంచ్
ఇ-మెయిల్: bmvisa4186@centralbank.co.in
బ్రాంచ్ హెడ్‌ను సంప్రదించవలిసిన ఫోన్ నెం. 6304906713


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Saragadam Appa Rao** S/O Saragadam Ramunaidu, R/O D.NO. 2-57, Atcherla, Kasimkota, Anakapalli, changing my name from Saragadam Appa Rao to Saragadam Suri Appa Rao S/O Saragadam Ramunaidu henceforth being called as **Saragadam Suri Appa Rao** for all purposes.
**(Ro.No.17548)**

★ I, **HUSSAIN** S/O SHAIK ABDUL, R/O D.NO.31-37-37, NEW RASALAMMA COLONY, KURMANNAPALEM, VIZAG changing my name from HUSSAIN to SHAIK HUSSAIN S/O SHAIK ABDUL henceforth being called as **SHAIK HUSSAIN** for all purposes.
**(Ro.No.17550)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ. దూపగుంట్ల రమేష్ మరియు శ్రీమతి. దూపగుంట్ల రాధిక** వారిని నోటీసులో ఉదహరించబడిన అకౌంట్ నెం. 10566011001872 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం తేది. 30.04.2024 నాటికి **రూ. 68,23,034.60 (అక్షరాల అరవై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై పైసలు)** ((ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 01.05.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **30.04.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 30.12.2023న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **26-07-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 30.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ. 68,23,034.60 (అక్షరాల అరవై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై పైసలు)** + తేది. 01.05.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**శ్రీ. దూపగుంట్ల రమేష్ మరియు శ్రీమతి. దూపగుంట్ల రాధిక** పేరునగల ఆస్తి: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు జాయింట్ ఎస్ఆర్ఒ, కప్పరాడ గ్రామం, సర్వే నెం. ¾ భాగం, డోర్ నెం. 39-6-71, మొత్తం 4452.11 చ॥గ॥ లేదా 3722.54 చ॥మీ॥ స్థలంలో 1522.60 చ॥గ॥ లేదా 1273.09 చ॥మీ॥లలో **అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 30 చ॥గ॥ లేదా 25.083 చ॥మీ॥ల వాటాతో** 'మెలోడికా'', సెమీ కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, 7వ అంతస్తులో ప్లింత్ ఏరియా 2400 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని), సబ్-సెల్లార్‌లో (రెసిడెన్షియల్ ఏరియా దిగువున) 100 చ॥అ॥ ఒక కారు పార్కింగ్ కలిగి శ్లాబ్ లెవల్ వరకు నిర్మించిన **ఫ్లాట్ నెం. 701. ఫ్లాట్ ఆస్తికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం 702, **పడమర:** ఉమ్మడి లాబీ మరియు లిఫ్ట్, **ఉత్తరం:** శూన్యాకాశం. **మెలోడిక అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** బొత్స స్క్వేర్ కాంప్లెక్స్, **దక్షిణం:** కమర్షియల్ టవర్ ఎక్సోటికా, **పడమర:** డ్రెయిన్‌తో రోడ్డు, **ఉత్తరం:** డిల్లేశ్వరరావు & కృష్ణారావుకు చెందిన స్థలం.

**తేది: 26.07.2024**
**ప్రదేశం: విశాఖపట్నం**

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# ఘనంగా ఎంపీ శ్రీభరత్ జన్మదిన వేడుకలు


6లో




ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య జి.శశిభూషణరావు సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య శశిభూషణరావును అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభినందించారు. యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)

మాజీ ఎంపీ సీనియర్ తెదేపా నాయకులు పప్పల చలపతిరావుకి

# అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పరామర్శ


6లో



పట్టాదారు పాసుపుస్తకాలపై తన బొమ్మ వేసుకుని తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడిన గత పాలకుడి తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. తాత, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులపై ఎవరి బొమ్మా ఉండకూడదనేది ప్రజా అభిప్రాయం అందుకే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని నాటి అహంకార పెత్తందారీ పోకడలు ప్రజా ప్రభుత్వంలో ఉండవని ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడి వారి ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# స్థాయి సంఘానికి 19 దరఖాస్తులు



ఇంకా సంఖ్య పెరిగే అవకాశం -పెరుగుతున్న ఉత్కంఠ

9లో

అర్జీలు పునరావృతం కాకుండా

# అధికారులు చర్యలు తీసుకోవాలి



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 283 విజ్ఞప్తులు: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

6లో

జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల

# పరిష్కార వేదిక కార్యక్రమానికి 50 ఫిర్యాదులు


6లో

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే

విశాఖ సిటీ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 102 ఫిర్యాదులు : నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



9లో

# జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 116 వినతులు

జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్


9లో

# విశాఖలో దారుణం..!



ఒంటరి మహిళ దారుణ హత్య -మర్డర్ ఫర్ గేయిన్‌గా భావిస్తున్న పోలీసులు

9లో

# పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

వృద్ధుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి -అర్జీదారుల నుండి 250 వినతుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్


6లో

ఘనంగా గ్రాండ్ కరాటే నేషనల్ ఓపెన్-2024

# ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ఆవిష్కరణ

యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలి
-ఏపి టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్


9లో

# విద్యారంగానికి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

నాణ్యమైన విద్యాబోధన కోసం 16వేల టీచర్ పోస్టుల భర్తీ -తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలి -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


9లో

# వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం శుభ్రపరచండి..

వ్యాపార ఆక్రమణలు తొలగించండి -జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్


9లో

లేఅవుట్ల అనుమతులు..

# మంజూరు విధివిధానాలపై సమీక్ష


9లో

# తగ్గుముఖం పడుతున్న వరద ఉధృతి

ఇంకా జలదిగ్బంధంలోనే జాతీయ రహదారులు -ఐఎఎస్ అధికారులంతా పడవల్లోనే ప్రయాణం -అధికారుల పనితీరుపై సర్వత్రా హర్షం


6లో

# విశాఖ పోలీసులపై పెరుగుతున్న దాడులు

తాజాగా ఎంవిపి బ్లూ కోట్ కానిస్టేబుల్‌పై దాడి

9లో

# బొత్స రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది

తెదేపా జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

బొత్సా రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలతో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బొత్స మాట్లాడిన మాటలు ఎవరికి అర్థం కావు, జగన్ తమ మాట వినడం లేదని స్వయానా బొత్స చెబుతున్నారని అన్నారు .బొత్సా ఉపాధ్యాయుల బదిలీలలో కొన్ని కోట్ల రూపాయలను వసూలు చేశారు. పిఏలను పెట్టి ఉపాధ్యాయులు నుంచి డబ్బులు వసూలు చేసిన బొత్స ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారు. అని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయులు నుంచి వసూలు చేసిన డబ్బులు వెంటనే తిరిగి ఇచ్చేయాలి అని డిమాండ్ చేశారు. బొత్స గతంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో టిడిఆర్ ల పై ప్రభుత్వ విచారణ చేస్తుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హాయాంలో విశాఖలో జరిగిన భూ కుంభకోణాలుపై సిట్ వేసి చర్యలు తీసుకోవాలి వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఒక కంటైనర్ ద్వారా విశాఖకు డ్రగ్స్ తీసుకువచ్చారు. డ్రగ్స్‌తో పట్టుబడిన కంటైనర్ దగ్గరకు పోలీసులను రానివ్వలేదు అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో విశాఖ లో డ్రగ్స్ రవాణా, వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయింది. ప్రభుత్వం మారడంతో వైసీపీ నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడింది అని చెప్పారు.వైసీపీ నాయకులు చేసిన పనులు అందరూ చేస్తారు అనుకోవడం తప్పు అని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నుంచి బయటకు తీసుకురావడానికి చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపల్ శాఖలో బొత్స అవినీతి ఎక్కువ కావడంతో ఆయన శాఖను మార్చారు. బొత్స రాజకీయాలు నుంచి తప్పుకుంటే మంచింది అని హితవు పలికారు. సమావేశంలో జిల్లా ఉపాద్యక్షులు గొంపా సత్యనారాయణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వరద ఉధృతికి ఇంటిపై కూలిన భారీ వృక్షం, ఇల్లు ధ్వంసం



**వి.ఆర్.పురం, జూలై, 29, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వరద ఉధృతికి ఎర్రం భవాని అనే మహిళ ఇంటి పై భారీ టేకు వృక్షం కూలింది. దీంతో భారీ వృక్షం ధాటికి భవాని అనే బాధిత మహిళ ఇల్లు నేల మట్టమైంది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళను పరామర్శించారు. ప్రభుత్వం వరద విపత్తు నష్టం క్రింద, బాధితురాలికి నష్ట పరిహారం చెల్లించి,ఆదుకోవాలని సర్పంచ్ సంతోష కుమార్ డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు ఈ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది



**వి.ఆర్.పురం, జూలై, 29, ప్రభాతవార్త**

గోదావరి వరద బాధితులను ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ,ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని,వి.ఆర్.పురం జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి వరద బాధితులకు భరోస ఇచ్చారు. సోమవారం రేఖపల్లి సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని,జడ్.పి.టి.సి రంగారెడ్డిల చేతుల మీదుగా, రేఖపల్లి వాసులకు భరకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి.ఆర్.ఒ మడకం దూలయ్య, టిడిపి మండల ప్రధాన కార్యాదర్శి బురకా కాన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు,మామిడి రాజు, వైసిపి నాయకులు చిక్కాల బాలు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు పునరావాసం ప్యాకేజీ అందించాలి



**ఎటపాక, జూలై, 29, ప్రభాతవార్త**

ఇటీవల వచ్చిన వరదల వల్ల విలీన మండలాల్లో సుమారుగా నూట డెబ్బై గ్రామాలు జల సమాధయ్యాయని జె.కె.సి ట్రస్టు ఫౌండర్ ఆయుర్వేదిక్ వైద్యులు జమల్ ఖాన్ పేర్కొన్నారు. జె.కె.సి ట్రస్టు ద్వారా ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించి వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. వరద బాధితులు జామల్ ఖాన్ స్థానికంగా ఉన్న అనేక సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువెళ్లారు. కూటిమి ప్రభుత్వం అయిన నిర్వాసితులను శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరారు.

## స్వచ్ఛంద సంస్థల వారు వరద బాధితులను ఆదుకోండి



**ఎటపాక, జూలై, 29, ప్రభాతవార్త**

స్వచ్ఛంద సంస్థల వారు వరద బాధితులను ఆదుకోవాలని గన్నవరం సర్పంచ్ భద్రమ్మ , ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ)ఎంపీటీసీ కంటే రాజు లు పేర్కొన్నారు. ఏటపాక మండలం గన్నవరం లో వరద బాధిత కుటుంబాలని సందర్శించి మాట్లాడారు. ఇళ్లు మునిగిపోయి ఉన్నామని స్వచ్ఛంద సంస్థలు అయిన జామాల్ ఖాన్ ట్రస్ట్, గూంజ్, లయన్స్, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలన్నారు. ఎటపాక మండలం లో ఒక్క గ్రామాన్నీ ముంపులో చేర్చలేదని ఈ మండలాలలోని 90శాతం భూములకు పరిహారం కోసం ఒక నోటిఫికేషన్ ఇచ్చి యున్నారు. ఒక్క ఎకరానికి గానీ, ఒక్క గ్రామానికీ కూడా పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జమాల్ ఖాన్ గారు వరదల్లో ఇల్లు మునిగి పూరి గుడిసెలలో వున్న వారికి రేకులు సహాయం చేయాలని కోరారు.

## వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు



**ఎటపాక, జూలై, 29, ప్రభాతవార్త**

వరద బాధితులకు ఎక్కడికక్కడ వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఎటపాక మండలంలోని గుండాల తదితర గ్రామాలలో జాయింట్ కలెక్టర్ పర్యటించారు. ఎటపాక మండలం సీతారాంపురం జడ్పీహెచ్ స్కూల్లోనే వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించి వరద యోగక్షేమాలు జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ,తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శానిటైజర్ చేయించిన ఉపసర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్



**దేవీపట్నం, జూలై, 29, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీ పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురై గోకవరం కృష్ణుని పాలెం వద్ద నిర్వాసిత గిరిజన ఇతరులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించారు. ఈ కాలనీలో అపరశుభ్రత ఎక్కువగా ఉండటం చేత చిన్న రమణయ్యపేట పంచాయతీ ఉప సర్పంచ్ ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ఆయన ఆధ్వర్యంలో క్లోరినేషన్ చేయించారు. ఇలా చేయడం వల్ల నిర్వాసిత గ్రామాల ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

## వెల్లంకి వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని ఎమ్మెల్యే గంటాకు వినతి



**ఆనందపురం, జూలై, 29, ప్రభాతవార్త**

జాతీయ రహదారి పక్కన ఉన్న వెల్లంకి గ్రామం వద్ద ఆర్టీసి బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ భీమిలి ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావుకు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. బస్టాప్, షెల్టర్ నిర్మాణం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పదాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు పార్టీ ఉపాధ్యక్షుడు గోవింద్ రావు, బిలి చెన్నా నర్సింగ్ రావు, భీమిలి చెన్నా రాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, కంటిమహంతి శివప్రసాద్ రావు పాల్గొన్నారు.

## దేశ నాయకుల పేర్లతో విద్యా పథకాలు పేర్లు మార్పు అభినందనీయం

**మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్**



**అనకాపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

విద్య రంగంలో విశేష సేవలందించిన భారత మాత ముద్దు బిడ్డల పేర్లను ఆ యా పథకాలకు నామకరణం చేసి సముచితంగా గౌరవించడం ముదావహం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడం ఆదర్శ నీయమని మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో నూతన పథకాల పేర్లను ప్రకటించడం అభినంద నీయమని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పథకాలకు దేశ నాయకుల పేర్లను ప్రకటించి విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచారని నాగ జగదీష్ అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ద కాశి విశ్వేశ్వర రావు, కాంగ్రెస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లోని పశు సంరక్షణ చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**వి.ఆర్.పురం, జూలై, 29, ప్రభాతవార్త**

ముంపు మండలాల్లోని పశువుల సంరక్షణ చర్యలు తీసుకుంటామని,రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని,జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టరుకు వి.ఆర్.పురం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బొర్రా నరసింహారావు, కో.ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్ రావులు, వరద అనంతరం ముంపు మండలాల్లోని పశువుల పరిస్థితిని కలెక్టర్ కు వివరించారు.పర్యటనలో కలెక్టర్ వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, వి.ఆర్.పురం తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపిడిఒ ఫణీంద్ర, ఏటపాక సిఐ రామారావు, ఎస్.ఐ కె.నాగరాజు వివిధ శాఖ అధికారులు,సిబ్బంది,వరద బాధితులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఒలింపిక్స్‌లో భారత్ విజయ పతాకం ఎగరవేయాలి

**కలెక్టరేట్లో సెల్ఫీ పాయింట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

పారిస్ వేదికగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు విజయాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఒలింపిక్ క్రీడలపై ప్రజల్లో అవగాహన, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు గాను చీర్ ఫర్ భారత్ పేరుతో సెల్ఫీ పాయింట్ ను కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం ప్రారంభించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సెల్ఫీ పాయింట్ ను కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, ఎల్.వి. రమణ, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన శిక్షా సప్తాహ్...

**నక్కపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

గొడిచర్ల హైస్కూలు లో సోమవారం విద్యార్థులు కు శుభతిథి భోజనాలు ఘనంగా నిర్వహించారు. వారంరోజులుగా నిర్వహించిన కార్యక్రమాలలో ప్రతీరోజూ ఒకొక్క అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం దాతలు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ను సమీకరించి పెద్ద ఎత్తున.విద్యార్థులు కు ముగింపు రోజున శుభతిథి భోజనాల పేరుతో రుచికరమైన వివిధ పదార్ధాలను తయారు చేయించి విద్యార్థులు కు వడ్డించారు. హైస్కూలు లో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఈ శుభతిథి భోజనాలకు తమవంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి నాయకులు నారాయణరావు, కొయ్య రాజబాబు ,వారాగాంధీ, కొంత సతీష్, తూము శివ , జనసేన నాయకులు నల్లల రత్నాజీ ,గర్లంక దివాణం, బోను బాబి, నల్లల సాయి, వైబోయిన గంగాధర్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువు

**వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం:**



**పాడేరు, జూలై, 29, ప్రభాతవార్త**

ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి హత్యా రాజకీయాలు పెరిగిపోతున్నాయని.. మహిళలకు కనీస భద్రత కూడా కరువైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు , పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పెరిగిపోతున్న దాడుల నేపథ్యంలో పాడేరులోని ఆమె క్యాంపు కార్యాలయంలోని అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం తో కలిసి సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతల నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై ఆమె మండిపడ్డారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం లో ఆంధ్రరాష్ట్రంలో అరాచకాలు,దౌర్జన్యాలు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ex చైర్మన్లు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముంపు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు:

**సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ జి గౌరీ శంకర్ :**



**పాడేరు, జూలై, 29, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి మరియు రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి ముంపు ప్రాంతాలకు గురైనటువంటి నివాసాలకు సుమారు 950 టార్పన్లను మరియు దోమ తెరలను అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు పాల్గొని సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాయకమని ఇంకా ఇటువంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవా కార్యక్రమాలు అందించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి కోరుతూ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రాసుల్ సీనియర్ అధ్యాపకులు ఇతర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ లోహిత ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు కృపాకర్ జగపతి పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రధాన మంత్రి శుభదిన్ భోజన్ కార్యక్రమం



**పాడేరు, జూలై, 29, ప్రభాతవార్త**

కొత్తపాడేరు గ్రామములో MPP, స్కూల్, ఆనందలహరి డేమో స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం ప్రతిష్టత్మకంగా ప్రధాన మంత్రి శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు భోజనంతో పాటు, స్వీట్స్, ఆపిల్స్, అరిటిపండ్లు, విద్యార్థులకు గ్రామ పెద్దల సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ రోజు శుభదిన్ భోజన్ ధాత సల్ల రామకృష్ణ, ఉపాధ్యాయులు మాధవరావు,పాంగి శ్యామల , గ్రామ పెద్దలు కురుస రాజారావు, గంగపూజారి దేవేంద్ర, డూరు శివప్రసాద్ సత్యనారాయన్న, సల్ల అరుణ్, నాగరాజు, రాంబాబు, కొండబాబు, గుండన్నా,సిబంది కాంతమ్మ, చిల్కమ్మ, సత్యవతి పాల్గొని కార్యక్రమం విజవంతం చేసారు

## ఆర్. అండ్.ఆర్. ప్యాకేజీ -శాశ్వత పునరావాస పరిష్కారం కోసం. బిజెపి కృషి : జిల్లా బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు



**చింతూరు, జూలై, 29, ప్రభాతవార్త**

విలీన మండలాలు అయిన చింతూరు, కూనవరం మండలా ల్లోని వరద బాధితులను బిజెపి జిల్లా నాయకులు పాంగి రాజారావు సాయకత్యంలో 8 మంది సభ్యులు సోమవారం పర్యటించారు. చింతూరులో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చంద్రబాబు. వైద్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని రాజారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల బిజెపి అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య , ఉడుముల వెంకటరమణ,తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, , జనసేన నాయకులు తీగల రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు



**నక్కపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

ఉద్దండపురం, పెదబోదుగల్లం హైస్కూలు లో సోమవారం విద్యార్థులు కు శుభతిథి భోజనాలు ఘనంగా నిర్వహించారు. గత వారంరోజులుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ప్రతీరోజూ ఒకొక్క అంశంపై అవగాహన కల్పించారు. ఉద్ధండపురం లో హెచ్. ఎమ్ డి.సత్యారావు, పెదబోదుగల్లం లో హెచ్. ఎమ్. సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దాతలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ను సమీకరించి పెద్ద ఎత్తున.విద్యార్థులు కు ముగింపు రోజున శుభతిథి భోజనాల పేరుతో రుచికరమైన వివిధ పదార్థాలను తయారు చేయించి విద్యార్థులు కు అందించారు. పెదబోదుగల్లం హైస్కూలు లో ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఈ శుభతిథి భోజనాలకు తమవంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఉద్ధండపురం లో సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు , మాజీ సర్పంచ్ బొల్లం రమణ, కమిటీ చైర్మన్ వెలంశెట్టిశ్రీను, లు తమవంతు ఆర్థిక సహకారాన్ని అందించారని హెచ్.ఎమ్. డి.సత్యారావు అన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కల్వర్టు పునర్నిర్మాణానికి అధికారుల చర్యలు



**ఆనందపురం, జూలై, 29, ప్రభాతవార్త**

మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ గొట్టిపల్లి వారి కల్లాలు వద్ద శిథిలావస్థలో ఉన్న కల్వర్టు పునర్నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారని టీడీపి నాయకుడు బంటుపల్లి శ్రీనివాసరావు చెప్పారు. ఈ మేరకు శిధిలమైన కల్వర్టును ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్ పరిశీలన చేశారు. నిర్మాణానికి 20 లక్షల వరకు వ్యయమవుతుందని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

## శుభంగా శుభతిథి భోజనాలు - మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్

**నక్కపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**



విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని స్థానిక కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. సోమవారం డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకంలో దాతలు ద్వారా శుభతిథి భోజనాలను అందించడం ఇదొక శుభపరిణామం అని ఆయన అన్నారు. స్థానిక హైస్కూలు హెచ్. ఎమ్. రాణీలలిత పూర్వ విద్యార్థులు, స్థానిక దాతలను సమీకరించి వారిద్వారా శుభతిథి భోజనాలకు పెద్ద ఎత్తున కార్యక్రమం జరిపించిన సంధర్భంగా , స్థానిక నాయకులు, మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తదితరులు ఆమెను ఘనంగా సత్కరించారు. పాఠశాల చైర్మన్ లోవ కన్నబాబు, కొల్నాటి తాతాజీ,ప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు, కుమారి, లు కార్యక్రమంలో తమవంతు ఆర్థిక సహకారాన్ని అందించారు.స్థానిక కూటమి నాయకులు మీగడ సత్తిబాబు, కోసూరి శ్రీను, కక్కిరాల సురేష్ ,అద్దూరి లోవరాజు, అల్లాడ తాతారావు ,కొప్పిశెట్టి వీరబాబు, అద్దూరి చిన్న, నగి రెడ్డి వెంకటరమణ ,సతీష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు ,కొత్త శీను, ఉపాధ్యాయులు టి.వి.రమణ, సత్యవతి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం పెన్షన్లు పంపిణీ జరగాలి .. నిర్లక్ష్యం గా ఉండకండి "ఎండిఓ"



**నక్కపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

ఆగస్టు మొదటి తేదీ వస్తుంది కనుక ఇప్పటినుంచి ఒక ప్రణాళిక ప్రకారం నోటికి నూరు శాతం గ్రామాల్లో పెన్షన్ పంపిణీ జరిగేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని ముందడుగు వేయాలని ఎండిఓ వి శ్రీనివాసరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో ఆగస్టు నెల పెన్షన్లకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. గురువారం ఉదయం 6 గంటలకు అన్ని గ్రామాల్లో పెన్షన్ పంపిణీలో నిమగ్నం కావాలని కోరారు. నక్కపల్లి మండలం మొదటి రోజే పూర్తి చేసే విధంగా ఇప్పటినుంచి సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జి తాసిల్దార్ సత్యనారాయణ, ఈవో పి ఆర్ డి సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఆర్డబ్ల్యూజేఈ నాగభూషణం ,ఎంఈఓ నరేష్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి జూనియర్ అసిస్టెంట్ మూర్తి తదితరులు ఉన్నారు.

# జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**రంపచోడవరం, జూలై, 29, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ మరియు రంపచోడవరం ఏ.ఎస్.పి ఆదేశాల మేరకు రంపచోడవరం సీఐ వాసా వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో ఏజెన్సీలో పలు ప్రమాదకర జలపాతాల ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. రంపచోడవరం మండలం సీతపల్లి వాగు ఐ.పోలవరం వాగు భూపతిపాలెం ప్రాజెక్టు, జలపాతాల ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా దేవీపట్నం మండలంలోని గండి పోచమ్మ గుడి, దండంగి గ్రామంలో తుఫాను కారణంగా గోదావరి నది పొంగి ప్రవహిస్తూ ఉండడంతో అక్కడ కూడా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరదలు కారణంగా టూరిస్టులు ఎవరు జలపాతాలలో దిగవద్దని వరదలు తగ్గేవరకు చేపల వేట కూడా నిషేధించడం అయినదని తెలిపారు. వరదలు తగ్గేవరకు అత్యవసరం తప్ప కాలువలు వాగులు దాటవద్దని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## లింగంపేటలో కారు దగ్ధం ప్రమాదమా లేక అగంతకుల పనా.. పోలీసులు విచారణ



**గొలుగొండ జూలై, 29, ప్రభాతవార్త**

మండలంలో లింగంపేట గ్రామంలో ఆదివారం రాత్రి కారు దగ్ధమైంది. ఈ సంఘటనపై కారు యజమాని పాసినపల్లి ప్రసాద్ కృష్ణ దేవి పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్సై ఉపేంద్ర క్షుణ్ణంగా పరిశీలించి సమాచారం అందించారు. రాత్రి 11: 30 సమయంలో కారు నుండి మంటలు వ్యాపించాయని చుట్టుపక్కల వారు వచ్చి లేపి విషయం తెలియజేయడంతో పరిగెత్తు వెళ్లి చూసేసరికి కారు ఇంజిన్ భాగంలో వ్యాపించే అన్నారు. చుట్టుపక్కల వారి సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఇంజన్ భాగం మొత్తం కాలిపోయిందని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై విచారిస్తున్న పోలీసులు క్లూస్ టీమ్ కూడా వచ్చి విచారం చేసిన అనంతరం వివరాలు వెల్లడవుతాయని తెలిపారు. అయితే ఏపీ 39 జిసి 5689 నెంబర్ గల కారు దగ్ధంపై కేసు నమోదు చేశామని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్కిల్ కాలేజీ లో ఫుడ్ అవుట్ లేట్, హౌస్ కీపింగ్ మేనేజర్ల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం



**అరకులోయ, జూలై, 29, ప్రభాతవార్త**

అరకులోయ స్కిల్ కాలేజీ ( వై టి సి ) లో ఫుడ్ అవుట్ లేట్ మేనేజర్ హౌస్ కీపింగ్ మేనేజర్ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కిల్ కాలేజీ ప్రిన్సిపల్ కిరణ్ వర్మ తెలిపారు. సోమవారం విలేకరు లతో ఆయన మాట్లాడుతూ స్కిల్ కాలేజీ లో ఫుడ్ అవుట్ లేట్ మేనేజర్ మరియు హౌస్ కీపింగ్ మేనేజర్ శిక్షణ కొరకు దరఖాస్తులు కోరుచున్నామన్నారు. ట్రైనింగ్ సమయంలో ఉచిత భోజన వసతి సౌకార్యం కల్పించి, యునిఫారం రెండు జతలు ,బూట్లు ,కేప్ ,బ్యాగ్ ,ట్రైనింగ్ మెటిరియల్ ఇస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులకు 5 నెలలు పాటు ట్రైనింగ్ కల్పించి ఉద్యోగం కల్పిస్తున్నామని .ఆసక్తి కలిగిన అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే వారు ఏదైనా డిగ్రీ పాసై ఉండాలని, 20 నుండి 35 ఏళ్ళ లోపు వయసు కలిగి ఉండాలని అన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ యొక్క విధ్యా అర్హత ధ్రువికరణ పత్రాలతో వచ్చే నెల 8 వ తేదీన తేది న స్థానిక స్కిల్ కాలేజీ (వై .టి.సి ) లో హాజరు కావలెనని కోరారు . వివరాలకు 6303511674, 7337004515 నెంబర్లను సంప్రదించాలన్నారు.



## తిధి భోజనం కార్యక్రమం

**ఎలమంచిలి,జూలై, 29, ప్రభాతవార్త**

ఎలమంచిలి మండలం పేట బయ్యవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో తిధి భోజనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తిది భోజనంకు విరాళా దాత దాసరి రమణారావు అండ్ సన్స్ పండ్లు స్వీట్స్ అందజేశారు. పాఠశాలకు గొన్నబత్తుల నాగేశ్వరరావు మాజీ మండల వైస్ అధ్యక్షులు గెంజి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ బయ్యవరం అందజేశారు ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చేసిన భోజనం సేవలు గురించి పిల్లలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా వృక్షశాస్త్ర దినోత్సవం



**అరకులోయ, జూలై, 29, ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాలకు చెందిన బోటని విభాగం ఆధ్వర్యంలో వృక్ష శాస్త్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకి ఎంతో కీలకమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే బాలరాజు , ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**కూనవరం జూలై, 29, ప్రభాతవార్త**

: టేకులుబోరు గ్రామం నుండి పైదిగూడెం గ్రామంకి వలస వచ్చిన వరద బాధితులకు సోమవారం అన్నదానం నిర్వహించారు.కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు కుష్ణార్జున రావు,సతీమణి దుర్గ భవాని సుమారు చేతుల మీదుగా 200 మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం చిలుకూరి సత్య తులసి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నోముల రామారావు,నోముల శ్రీనివాసరావు, గొల్ల వెంకన్న ,గొల్ల రామకృష్ణ ,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో ప్రత్యేక సమావేశం

**ముంచంగిపుట్టు, జూలై, 29, ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలో గల 23 పంచాయతీలకు సంబంధించిన సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో కిరణ్ కుమార్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆగస్టు నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం 1వ తేదీన సాయంత్రానికల్లా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి చిన్నన్న మండలంలో గల అన్ని సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం



**గర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

**విశాఖపట్నం, జూలై, 29, ప్రభాతవార్త**

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## గుంతలను పూడ్పించండి.....కుక్కలను నిర్మూలించండి

**జెడ్సీ కి టీడీపీ నేత సాధురావు వినతి**

**గాజువాక, జూలై, 29,ప్రభాతవార్త**

గుంతలు పడిన రహదారులను మరమ్మత్తులు చేయాలని,వీధి కుక్కలను నిర్మూలించాలని కోరుతూ గాజువాక జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడుకు 66వ వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నెల్లి సాధురావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సోమవారం జోనల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జెడ్సీని కలిసి సమస్యలను వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో లక్ష్మణరావు, నూకరాజు,చంద్రరావు లు ఉన్నారు.

## డిసెంబరు 8, 9 తేదీలలో నర్సీపట్నంలో సిపిఎం జిల్లా మహాసభలు

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు.**



**నర్సీపట్నం జూలై, 29, ప్రభాతవార్త**

డిసెంబరు 8, 9 తేదీల్లో సీపీఎం అనకాపల్లి జిల్లా మహా సభలు నిర్వహించాలని ఈ నెల 27న అనకాపల్లిలో జరిగిన ప్లేవరీ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని పార్టీ జిల్లా కమిటి సభ్యుడు అడిగర్ల రాజు తెలియజేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ జిల్లా మహాసభలు మొట్ట మొదటిసారిగా నర్సీపట్నంలో జరుగుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత జరుగుతున్న పార్టీ మహాసభలన్నారు. ఏ డిసెంబరులో జరిగే సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం. పార్టీ సీనియర్ నాయుకులు సాపి రెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి, ఎల్ గౌరి, కెవి. మార్యప్రభ, టి.ఈశ్వరరావులు పాల్గొన్నారు.

## వేంపాడు హైస్కూలులో శుభతిథి భోజనాలు



**నక్కపల్లి, జూలై, 29, ప్రభాతవార్త**

ప్రధానోపాధ్యాయుడు మూర్తిరాజు ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడు హైస్కూలు లో శిక్షాసప్తాహ్ ముగింపు వేడుకలు లో భాగంగా డొక్కాసీతమ్మ మద్యాహ్న భోజన పథకంలో భాగంగా శుభితిధి భోజనాలను నిర్వహించారు. గ్రామపెద్దలు అయినంపూడి అప్పలరాజు, గ్రామ సర్పంచ్ ఏడిద నూకరత్నంలో కలసి స్వీట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు.అందరూ డొక్కాసీతమ్మ దాతృత్వ గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ పథకానికి డొక్కాసీతమ్మ పేరు పెట్టడం అభినందనీయమని ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు అన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ దృష్టికి 69వ వార్డ్ సమస్యలు

**గాజువాక, జూలై, 29,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డ్‌లో పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్కుమార్ ని జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి కోరారు. సోమవారం జీవీఎంసీ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ ను కాకి గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా ఆయనను శాలువాతో సత్కరించారు. త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాకి గొవింద రెడ్డి తెలిపారు.

## పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి.



**నర్సీపట్నం జూలై, 29, ప్రభాతవార్త**

పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలె చెల్లించాలని సిఐటీయూ నాయకులు ఈరెల్లి చిరంజీవి కోరారు. సోమవారం మండలంలోని అమలాపురం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమలాపురం పంచాయతీలో కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతినెల కార్మికులకు ఇవ్వాలని కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు.

## విద్యారంగానికి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

భీమిలి, జూలై 29, ప్రభాతవార్త

విద్యారంగానికి కూటమి ప్రభుత్వ పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగానే 16, 347 టీచర్ పోస్టుల భర్తీ ఫైల్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగానే ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ పథకాన్ని పునరుద్ధరించామని వెల్లడించారు. భీమిలి జూనియర్ కాలేజీ విద్యార్థులకు సోమవారం ఉచిత టెస్ట్ పుస్తకాలు నోట్ పుస్తకాలను అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2లోల మంది విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందిస్తున్నామని వైసీపీ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చోరవతో తిరిగి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 2014-19లో విద్యాశాఖ మంత్రిగా ఐఐఎం పెట్రోలియం వంటి పది కేంద్రీయ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకువచ్చానని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం విద్యారంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకమని భవిష్యత్తు లక్ష్యాలను ఈ దశలోనే నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజయం సాధించడానికి కష్టపడడం ఒక్కటే మార్గమని ప్రణాళిక ప్రకారం శిక్షణ తీసుకుంటే అనుకున్నది సాధించవచ్చున్నారు. కాలేజీలో ఉన్న అబ్దుల్ కలాం ప్రతిమను రోజూ చూస్తున్న విద్యార్థులు ఆయన్ని ఆదర్శంగ తీసుకుని చదవుకు అగ్రస్థానం ఇవ్వాలన్నారు ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని ఇదే కాలేజ్ వేదిక మీద కూర్చుని భవిష్యత్తు తరాలను నిర్ధేశించే విధంగా ఎదగాలని హితబోధ చేశారు. టెక్నాలజీ కెరీర్ కోసమే వాడండి ఏదేవానికైనా విద్యార్థులే అసలైన సంపదని యువతే భవిష్యత్ భారత దేశానికి వెన్నెముక అన్నారు. మొబైల్ కంప్యూటర్ టెక్నాలజీని కెరీర్ కోసం వాడుకుని బాధ్యత గల పౌరులుగా ఎదగాలని గంటా పిలుపునిచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఉత్తమమైన టీచింగ్ ఫ్యాకల్టీ ఉంటుందని తనతో పాటు అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదవుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్నామని తెలిపారు. నూరు శాతం ఫలితాలు సాధించి కాలేజీ మంచి పేరు తీసుకురాలన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్ రామానాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాండ్ కరాటే నేషనల్ ఓపెన్-2024 ఛాంపియన్షిప్ ట్రోఫీ ఆవిష్కరణ

గాజువాక, జూన్ 29,ప్రభాతవార్త

యువత క్రీడలపట్ల ఆసక్తి కనబర్చాలని, ఉత్తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఎపి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వర్గీయ అమరపిని శ్రీనివాస్ జ్ఞాపకార్థం మూడవ జాతీయ ఒపెన్‌కరాటే ఛాయన్సిప్-2024 కరాటే టోర్నమెంట్స్ అమరాపిని నరేంద్ర (నాని) ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేదీన బిసి రోడ్డులో గల అగ్ని కుల క్షత్రియ కళాక్షేత్రంలో జరగనున్నది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా గ్రాండ్ కరాటేనేషనల్ ఒపెన్-2024 ఛాంపియన్‌షిప్ ట్రోఫిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లాశ్రీనివాస్ మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలని, తద్వారా నియోజకవర్గానికి,జిల్లాకుఉ, రాష్ట్రానికి, దేశానికి అంతర్జాతీయంగా పేరు తేవాలని కోరారు. యువత చెడు మార్గాన్ని వీడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజువాక టిడిపి ఇన్‌చార్జి ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ రౌతు శ్రీను, గాజువాక టిడిపి సీనియర్ నాయకులు గోమాడ వాసు, ఆర్గనైజర్స్ గణేష్, గోవింద్, హేమంత్, బాలు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అరకు మార్గంలో గంజాయి రవాణా తగ్గుముఖం పట్టింది : అరకు సీఐ - సిహెచ్ రుద్ర శేఖర్



అరకులోయ, జూలై, 29, ప్రభాతవార్త

అరకులోయ మీదగా గంజాయి రవాణా తగ్గుముఖం పట్టిందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రుద్ర శేఖర్ అన్నారు. సోమవారం అరకు పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఎస్ ఐ ఆర్ సంతోష్ తో కలిసి సీఐ సిహెచ్ రుద్ర శేఖర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సి ఐ మాట్లాడుతూ గంజాయి నివారణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.. పర్యాటకులు జలపాతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మావోయిస్టు వారోత్సవాలు కారణంగా రాజకీయ నాయకులను అప్రమత్తం చేసామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్ర శేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ ప్రాంతంలో నల్ల పసుపు గంజాయి కంటే ఎక్కువ ధరకు అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసిందని విలేకరులు తెలియజేయడంతో, దాని పై ప్రత్యేక దృష్టి పెడతామని సీఐ చెప్పారు.

## మావోలకు సహకరించొద్దు - అభివృద్ధిని ఆపుకోవద్దు

గూడెం కొత్తవీధి, జూలై, 29, ప్రభాతవార్త





సంఘవిద్రోహ కార్యక్రమాలు నిర్వహిస్తున్న మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జీకేవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి అన్నారు. సోమవారం ఆర్వినగర్ వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు.ప్లకార్డులతో మావోయిస్టుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. మావోయిస్టులకు ఎవరు ఆశ్రయం కల్పించొద్దని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. సిఆర్పిఎఫ్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## భీమునిపట్నం జోన్ 1 మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం

భీమునిపట్నం, జూలై, 29, ప్రభాతవార్త



భీముని పట్నం జోనల్ కమిషనర్ కె. కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం జోన్ 1 మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది..భాగంగా మేయర్ హరి వెంకట కుమారి, భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్, రెండవ వార్డ్ కార్పొరేటర్ అక్రమాని రామానాయుడు, 4వ వార్డ్ కార్పొరేటర్ కొండబాబు మరియు జీవీఎంసీ సిబ్బంది. మరియు జీవీఎంసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సికి గర్భిణీ తరలింపు



కూనవరం, చింతూరు జూలై, 29, ప్రభాతవార్త

9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీని ప్రాణాల నుండి కాపాడేందుకు వెంటనే స్పందించి కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు కూనవరం వరదల నోడల్ అధికారి సూరజ్ గనోరే ఆస్పత్రుకు చేర్పించారు. ఈ సందర్భంగా కూనవరం వరదల నోడల్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ వి ఆర్ పురం గ్రామంలోని ముంజువు దుర్గ భవాని భర్త సాయిరాం వయస్సు 28 సంవత్సరాలు ఈమెకు 9 నెలల నుండి నొప్పులతో బాధపడుతున్నట్లు వి ఆర్ పురం నుంచి సమాచారం రావడం జరిగింది వెంటనే స్పందించి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని వి ఆర్ పు రం పంపించి ఆ గర్భిణీ స్త్రీని కూనవరం కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రి కు తరలించడం జరిగింది అదేవిధంగా కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి కొంత దూరం పడవలో కొంతదూరం 108 అంబులెన్స్ లో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది వెంటనే ఆ గర్భిణీ స్త్రీకి ఆపరేషన్ చేసి ఆడ శిశువును దుర్గ భవాని జన్మనివ్వడం జరిగినది అదేవిధంగా తల్లి బేబీ క్షేమంగా ఉన్నారని నోడల్ అధికారి తెలియజేయడం జరిగింది.

## హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష


10 వేలు జరిమానా విధించిన అనకాపల్లి,10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు

కసింకోట జూలై, 29, ప్రభాతవార్త

కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ.19.03.2017 న నమోదైన హత్య కేసులో నిందితుడైన రెడ్డం నరేష్ కుమార్ కు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ శ్రీ ఎం.దీపిక తెలిపారు. ముద్దాయి రెడ్డం నరేష్ కుమార్, 35 సం.,లు, %/% బాబూరావు, రామునాయుడుపేటలో శ్రీ ప్రకాష్ స్కూల్ లో బస్ డ్రైవర్ గా పని చేయుచు అదే స్కూల్లో టీచరుగా పనిచేయుచున్న సూరపు ఇందిర అనే ఆమెతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కొంతకాలంగా సహజీవనం చేస్తూ, మృతురాలు పెళ్లి చేసుకోమని తీవ్రంగా ఒత్తిడి తేవడంతో ముద్దాయి ఆమెను అంతమొందించాలని నిశ్చయించుకొని తేదీ:19.03.2017 న కన్నూరుపాలెంలో గల రాజు గారి లేఔట్ వద్దకు తీసుకొని వెళ్లి అచట ఆమెను విచక్షణ రహితంగా ఛైదంతో కోసి, పెట్రోల్ పోసి తగలబెట్టి అతి కిరాతకంగా చంపినందుకు గాను కశింకోట పోలీసు వారు కేసు నమోదు చేసి ముద్దాయి ని అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపించారని తెలిపారు. ఈ కేసును అప్పటి అనకాపల్లి రూరల్ సిఐ జి.రామచంద్రరావు గారు నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును రాష్ట్ర డిజిపి వారి ఆదేశాల మేరకు అనకాపల్లి, 10వ అదనపు జిల్లా జడ్జి కోర్ట్ నందు వాదన ప్రతి వాదనలు జరిగిన తర్వాత కేసులోని ముద్దాయి కు అనకాపల్లి జిల్లా జడ్జి సందనవదన శ్రీవిద్య గారు ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధించి తీర్పు ఇచ్చారని ఆమె తెలిపారు ఈ హత్య కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వద్దాది వెంకటరావు వారి వాదనలు సమర్ధిస్తూ గౌరవ 10వ అదనపు జిల్లా జడ్జి కోర్ట్, అనకాపల్లి. ఈ తీర్పును వెల్లడించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ , దర్యాప్తు అధికారి అనకాపల్లి రూరల్ సిఐ జి.రామచంద్రరావు ను, వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వద్దాది వెంకటరావు ని, కశింకోట పోలీసు సిబ్బందిని, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని, నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు పొడిగింపు


అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్



గూడెం కొత్తవీధి, జూలై, 29, ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ ఆగస్టు 5వ తేదీ వరకు పెంచటం జరిగిందని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్ ఒక తెలిపారు.జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదుకు మండలంలో పార్టీ బలోపేతానికి జన సైనికులు కృషి చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు



పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సూటి ప్రశ్నలు

పాడేరు, జూలై, 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగని, చూడని భయానక పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పిందని ఈ వ్యవహారంలో రాష్ట్రపతి. ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితులను చక్కదిద్దాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఈ నివాసంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు.

## ఉద్యానవనం - గిరి గ్రామాలలో ఆనందం : ప్లాంటేషన్ సూపర్వైసింగ్ ఆఫీసర్ చల్లంగి రాంప్రసాద్



గూడెం కొత్తవీధి, జూలై, 29, ప్రభాతవార్త

మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో ఎనిమిది వందల ఎకరాలకు సిల్వర్ఓక్ మొక్కల పంపిణీ చేపట్టడం జరిగిందని ఉద్యానవన సూపర్వైజింగ్ అధికారి చల్లంగి రాంప్రసాద్ అన్నారు. సోమవారం జీకేవీధి మండలం వంచుల పంచాయితీ కొడిసింగి గ్రామంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంపీపీ బోయిన కుమారి సుమారు 40 ఎకరాలకు 29 వేల సిల్వర్ఓక్ మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, వంచుల సర్పంచ్ కాసులమ్మ, ఎంపీటీసీ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి మరియు కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పశువులకు ప్రబలే వ్యాధుల పట్ల రైతులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి.......



ముంచంగిపుట్టు, జూలై, 29, ప్రభాతవార్త

వర్షాకాలంలో పశువులకు ప్రబలే వ్యాధులపై రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారిని ఎం సౌజన్య దేవి రైతులకు సూచించారు. సోమవారం మండలంలో గల కిలగాడ పంచాయతీ కేంద్రంలో పశు వైద్యాధికారిని ఎం సౌజన్య దేవి ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి 77 గొర్రెలు మేకలకు టీకాలు వేశారు. పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న మూగజీవాలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయం పారదర్శకంగా పంపిణీ చేయండి : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

చింతూరు, జూలై, 29, ప్రభాతవార్త


వరద బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి మూడువేల రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయం మంగళవారం నుంచి పంపిణీ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం చింతూరు లో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వరదల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, ముంపు మండలాల అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడారు. , ముందుగా విఆర్ పురం, కూనవరం మండలాల్లో పంపిణీ చేయాలని, మరుసటి రోజు ఎటపాక, చింతూరు మండలాల్లో పంపిణీ చేయాలని ఆదేశించారు. 25 కేజీల ఉచిత బియ్యం కూడా సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆగస్టు ఒకటి నుండి ఫించన్లు పంపిణీ ఉన్నందున ముందుగానే ఆర్థిక సహాయం, ఉచిత బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎటపాక, కూనవరం, విఆర్ పురం, చింతూరు మండలాల వరద నోడల్ అధికారులు డా. ఎం జె అభిషేక్ గౌడ్, సూరజ్ గనోరే, ఎస్ ప్రశాంత కుమార్, వి చైతన్య, జిల్లా అధికారులు, నాలుగు ముంపు మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతూరు సబ్ - డివిజనల్ పరిధిలో చేపల వేట నిలిపివేయాలని హెచ్చరిక

చింతూరు, జూలై, 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు సీలేరు నది, శబరి నదితో పాటూ వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అందువల్ల చింతూరు సబ్ -డివిజనల్ పరిధిలో ఉన్న వాగుల్లో, శబరి నదుల్లో చేపల వేటను నిషేధిస్తున్నాం. సీలేరు మరియు శబరి నదులు ఉధృతంగా ప్రవహిస్తునందున చేపల వేట ప్రమాదకరమని అందువల్ల నదుల ఉధృత ప్రవాహం తగ్గేవరకు చేపల వేట చేయవద్దు అని హెచ్చరించారు.వరదల వలన రహదారులపైనే వరద నీరు ఉన్నందును వాగులు దాటే ప్రయత్నాలు మానుకోవాలి చింతూరు ఏ యస్ పి రాహుల్ మీనా సూచించారు

## పశ్చిమలో అభివృద్ధి పనులపై సమీక్ష



గాజువాక, జూలై, 29,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో సోమవారం శ్రీహరిపురం ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే పి.గణబాబు జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్య లపై అధికారులు, కార్పొరేటర్లు, కూటమి శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరుగుతున్న పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జీవీఎంసీ జోన్-5 జెడ్సీ ఆర్ జి వి కృష్ణ,వివిధ విభాగాల అధికారులు, తెదేపా నాయకులు మజ్జి సోమేశ్,కాకి పోలిరెడ్డి,కోరాడ శ్రీనివాస్ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాల సందర్భంగా వాహన తనిఖీలు ముమ్మరం.......



ముంచంగిపుట్టు, జూలై, 29, ప్రభాతవార్త

జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముంచంగిపుట్టు మండలంలో స్థానిక ఎస్సై కే రవీంద్ర ఆధ్వర్యంలో పోలీస్ తనిఖీలను ముమ్మరం చేశారు. రాత్రి సమయంలో ప్రత్యేక పోలీస్ గస్తీ ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానిత వారి వివరాలను అడిగి తెలుసుకుని విడిచి పడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతిపై దాడి చేసి పరారైన నిందితుడు అరెస్ట్

-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించి నార్త్ ఏసీపీ సునీల్ కుమార్



విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త

విశాఖ నగరంలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో యువతిపై దాడి చేసి పరారైన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేసారు.. సోమవారం సాయంత్రం పీఎంపాలెం పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేసంలో నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ వివరాలను తెలియజేసారు. అనకాపల్లి జిల్లా బైతవరం గ్రామానికి చెందిన బొడ్డు దివ్య అనే యువతి కొమ్మాది సమీపంలోని ఒక వసతి గృహంలో ఉంటూ స్థానికంగా ఉన్నబేకరీలో పార్ట్ టైం జాబ్ చేస్తుంది.. ఈనెల 22వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో కొమ్మాది పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతంలో ఆమె బహిర్భూమికి వెళ్ళింది. అనంతరం హాస్టల్ కి వెళ్తున్న సమయంలో ఆమె పై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి ఆమె సెల్ ఫోన్ ను తీసుకొని పరాయ్యాడు .. దీంతో ఆమె అపస్మారక స్థిలోకి వెళ్లి తిరిగి అరదరాత్రి మెలుకువ రావడంతో గాయాలతోనే హాస్టల్ కు వెళ్ళింది.. వెంటనే వసతి గృహం కు చెందిన వార్డున్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో పాటు ఆమెను కెజిహెచ్ కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టాగా బాధితురాలి ఫోన్ ఆధారంగా సత్తి బాబు నఅనే వ్యక్తిని గుర్తించారు. విచారించగా ఆ ఫోన్ ఇద్దరు వ్యక్తులు తెల్లటి స్కూటీ పై వచ్చి పడేయగా ఆ ఫోన్ పట్టుకొని వచ్చానని సదరు వ్యక్తి పోలీసులకు తెలిపారు. దీంతో సిసి టివి ఫుటేజ్ ల ఆధారంగా ఫోన్ పడేసే వ్యక్తి శ్రీనివాసనగర్ కు చెందిన అప్పన్న గా గుర్తించారు. యువతిపై దానికి పాలపడిన నిందితుడు మధురవాడ ,భగవాన్ దాస్ కాలనీకి చెందిన చేవ్వేటి సురేష్ గా గుర్తించారు. దీంతో నేరస్తుడి అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడిపై పిఎం పాలెం పీఎస్ లో సస్పెక్ట్ షీట్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఎం పాలెం సీఐ వై. రామకృష్ణ, పద్మనాభం సీఐ శ్రీధర్ పాల్గున్నారు

## విధి నిర్వహణలో మానవత్వం చాటుకున్న పోలీసులు



విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త

విధి నిర్వహణలో కాఠిన్యమే కాదు మానవత్వం కూడా ఉందని కంచరపాలెం పోలీసులు నిరూపించారు. సుభాష్ నగర్ కు చెందిన ఓ వ్యక్తి స్థానిక పరమేశ్వరి థియేటర్, రైతు బజార్ ఎదురుగా ఆదివారం మండుటెండలో నడుచుకొని వెళుతుండగా ఒకసారిగా కుప్పకూలిపోయాడు. అటుగా వెళుతున్న పాదచారులు, వాహన చోదకులు చోద్యం చూస్తున్నారు తప్ప, పట్టించుకోకపోవడం విశేషం. అదే సమయంలో అక్కడ విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తున్న కంచరపాలెం ఎస్సై సమీర్, కానిస్టేబుల్ రాంబాబు రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆ వ్యక్తిని చూసి వెంటనే అతనికి సపర్యలు చేశారు. దీంతో సదరు వ్యక్తి కోలుకోవడంతో పోలీసులు వారి బంధువులకి కాల్ చేసి సమాచారం అందించారు. బిపి డౌన్ అవ్వడం వల్ల అతను కుప్పకూలిపోయినట్లు అక్కడికి చేరుకున్న బంధువులు పోలీసులకు చెప్పారు. పోలీసుల సపర్యలతో సదరు వ్యక్తి కోల్పోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జ్ఞానాపురం సోఫియా జూనియర్ కళాశాలలోని చోరీని చేదించిన క్రైమ్ పోలీసులు




విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి జ్ఞానాపురం సోఫియా జూనియర్ కళాశాలలో జరిగిన దొంగతనం కేసును కంచరపాలెం క్రైమ్ పోలీసులు ఛేదించారు. సోమవారం సాయంత్రం కంచరిపాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెస్ట్ క్రైమ్ సీఐ శ్రీనివాసరావు వివరాలను తెలియజేసారు. కళాశాలలో కొద్దిరోజుల క్రితం 5లక్షల 50 వేల రూపాయల చోరీ జరిగింది. ఈ చోరీకి పాల్పడింది బాలాజీగా క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈ మేరకు నిందితుడు బాలాజీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు నుంచి రూ.50 వేలు నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐఫోన్, ఫ్రిడ్జ్ ను క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## భీమిలి జోన్ 3వ వార్డు బౌండరీపై స్పష్టత ఇవ్వండి...!

జోనల్ కమీషనర్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



భీమునిపట్నం జూలై, 29, ప్రభాతవార్త

నిడిగట్టు పంచాయతీని జీవిఎంసీలో విలీనం చేసినా ఇంకా 3,4 వార్డుల బౌండరీపై స్పష్టత లేకపోవడం స్థానిక ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ వార్డు అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా భీమిలి జోనల్ కమీషనర్ కె. కనకమహాలక్ష్మికి గంటా నూకరాజు వినతిపత్రం ఇచ్చారు. అదేవిదంగా గొల్లలపాలెంలో ఉన్న కళ్యాణ మండపం అసంపూర్తిగా ఉందని దానిని మారమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గంటా నూకరాజు కమీషనర్ కి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, కందుల సుందర్ రావు, నొల్లి రమణ, పిళ్ళా తాతారావు, అల్లిపిల్లి సతీష్, రేగాని శ్రీను, అంగరాజు సూర్యనారాయణ రాజు, వాడమొదలు తవుడయ్య ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే

విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో సోమవారం నిర్బహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 102 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్.ఫక్కీరప్ప, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదును సీపీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం శుభ్రపరచండి.

విశాఖపట్నం, జూలై, 29, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల వీధులు, రోడ్లు, కాలువలు నిత్యం పరిశుభ్రపరచాలని, వీధులలో, రోడ్లపై వ్యాపార ఆక్రమణలను వెంటనే తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్-4 , 35 వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తో కలిసి పర్యటించారు.ఈ పర్యటనలో 35 వార్డులో దుర్గాలమ్మ గుడి జంక్షన్ నుండి, ఆయిల్ మిల్ రోడ్డు, ప్రసాద్ గార్డెన్స్, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం రోడ్డు ప్రాంతం, రామకృష్ణ థియేటర్ జంక్షన్, జనతా కాలనీ, గాజుల వీధి, పోలీస్ బ్యారెక్స్ జంక్షన్ వరకు వీధులు, రోడ్లు, కాలువలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆయా ప్రాంతాలలో వీధులను, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు ఎక్కువ సాగుతుండడం వలన కాలువలలో చెత్త పేరుకుపోతుందని, నివాసితులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఎక్కువగా స్క్రాప్ షాప్ లు, స్టేడియం ఎదురుగా ఉన్న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమిస్తున్నారని, పలుచోట్ల మర మత్తుకు గురైన కాలువలను పునర్నిర్మించాలని, ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేయగా కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా చర్యలు చేపడతానన్నారు.అనంతరం పలు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ రోడ్లపై, వీధులలో, నివాసిత ప్రాంతాల్లో పశువులను పెంచరాదని, వెదురు, స్క్రాప్, ఇతర వ్యాపారాలను, ఓల్ సేల్ ఫ్రూట్ మార్కెట్ సమీపంలో అధికంగా ఉన్న వ్యర్థాలను గమనించి వాటిని వెంటనే తొలగించి పరిశుభ్రపరచాలని.., వీధులు, రోడ్లు, కాలువలు ఎక్కువగా వ్యాపారాల ఆక్రమణకు గురయ్యాయని వాటిని తొలగించి,నోటీసులు జారీ చేస్తూ అపరాధ రుసుములు వసూలు చేయాలని, వార్డులో నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ప్రసాద్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ప్రసాద్ గార్డెన్స్ లో ఉన్న కమ్యూనిటీ టాయిలెట్ ను పరిశీలించి నిత్యం పరిశుభ్రపరచాలని కేర్ టేకర్ కు ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం కు ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నిర్మిస్తున్న "అన్నా క్యాంటీన్" పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదర్ రావు, ఇ ఇ సంతోషి, ఏసిపి ఝాన్సీ లక్ష్మి, టిపిఓ వినయ్ ప్రసాద్, డి ఇ ఇ వెంకటేశ్వరరావు, ఏ ఎం ఓ హెచ్ రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో 116 వినతులు

విశాఖపట్నం, జూలై, 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 116 వినతులు వచ్చాయని జివిఎంసి కమీషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో కలిసి ఆయన నిర్వహించారు. మీటింగ్ హాల్ ఆవరణలో పలు సమస్యలపై ఫిర్యాదులతో వచ్చిన దివ్యాంగులైన కొంచాడ శ్రీకాంత్ తన కుటుంబ పోషణకు ఏదైనా పని కల్పించాలని, నిమ్మల అప్పలరాజు తన కుటుంబం తో నివసించేందుకు గృహాన్ని మంజూరు చేయాలనే వినతిపత్రాలను ఆయన పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జివిఎంసికి సంబంధించి 116 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 16, 3వ జోన్ కు 25, 4వ జోన్ కు 19, 5వ జోన్ కు 12, 6వ జోన్ కు 6, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 27 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగమునకు1, రెవెన్యూ విభాగమునకు 8, ప్రజారోగ్య విభాగమునకు 11, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజినీరింగు విభాగమునకు 27, ఉద్యాన వనం విభాగమునకు 2, యు సి డి విభాగానికి 9 కలిపి మొత్తంగా 116 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కమీషనర్లు డా.వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజినీరు పి.రవిక్రిష్ణం రాజు, చీఫ్ సిటీ ప్లానరు బి.సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ %ఉ% ఎ.ఓ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, సివిఒ డా.ఎన్.కిషోర్, ఎసిపి లు, ఆర్.పి.ఒ హనుమంతురావు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ల అనుమతులు.. మంజూరు విధివిధానాలపై సమీక్ష

విశాఖపట్నం, జూలై, 29, ప్రభాతవార్త

వీఎంఆర్‌డీఏ సమవేశ మందిరంలో లేఅవుట్ల అనుమతులు.. మంజూరు విధివిధానాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్ విశ్వనాధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్షలో లే అవుట్లు ,భవన నిర్మాణాలకు సంభందించిన అనుమతులు..వాటి మంజూరు విషయంలో పరిమితులు, విధివిధానాలను మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాధన్ చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్న కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రవీంద్ర , ప్రణాళికాదికారులు, సహాయ ప్రణళికాధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాధిదారులనుండి వచ్చిన ద్వారా ఫిర్యాదులను స్వీకరించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు.

## విశాఖలో దారుణం..! - ఒంటరి మహిళ దారుణ హత్య

విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త


విశాఖ నగరంలో రోజుకో దారుణం చోటుచేసుకొంటుంది .. తాజాగా ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరిగా నివాసం ఉంటున్న ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. బంగారం కోసం సొంత వదిననే మరిది హత్య చేసినట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే ఈ సంఘటనను మర్డర్ ఫర్ గేయిన్ గా పోలీసులు భావిస్తున్నారు.మాధవధార, అంబేద్కర్ జె.ఎన్.ఎన్.యు.ఆర్ఎం బాంబే కాలనీ వద్ద బంగారమ్మ( 39 ) అనే వివాహిత నివాసముంటుంది. ఏడేళ్ల క్రితం భర్త చనిపోయినట్టు స్థానికులు చెప్తున్నారు. కుమార్తెకు వివాహం చేసి అత్తవారింటికి బంగారమ్మ పంపించేసి ఒంటరిగా నివాసం ఉంటుంది. అయితే బంగారమ్మకు స్థానికంగా ఉన్న ఇంటితో పాటు విజయవాడలో కూడా ఓ ఇల్లు ఉన్నట్టు స్థానికులు చెప్తున్నారు. ఆ ఇంట్లో మరిది దుర్గారావు ఉంటున్నారు. అప్పుడప్పుడు మరిది దుర్గారావు విజయవాడ నుండి బంగారమ్మ ఇంటికి వస్తూ వెళ్తూ ఉంటారని స్థానికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం మంచం మీద పడుకున్న బంగారమ్మ విగతజీవిగా మారింది. ఉదయం 10గంటలు దాటిన బంగారమ్మ లేవకపోవడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించగా బంగారమ్మ చనిపోయినట్టు గుర్తించారు. ఆమె మెడ పిసికి హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా మృతురాలు ఒంటిపై బంగారం, మొబైల్ ఫోన్ లేకపోవడంతో మర్డర్ ఫర్ గేయిన్ గా క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. మరిది దుర్గారావు హత్య చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు నేతృత్వంలో ఎయిర్పోర్ట్, కంచరపాలెం క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## స్థాయి సంఘానికి 19 దరఖాస్తులు

విశాఖపట్నం, జూలై, 29, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం ఎన్నికలు ఉత్కంఠత రేపుతున్నాయి. సోమవారం నాటికి దాఖలైన దరా?స్తుల సంఖ్య 19 కి చేరింది.స్టాండింగ్ కమిటీ ఎన్నికకు కూటమి అభ్యర్థుల నామినేషన్ వేసే అభ్యర్థుల ఎంపికపై ఇరుపక్షాల్లో ఇంకా కసరత్తు కొనసాగుతూనే ఉంది.జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఫోటీచేసే అభ్యర్థులు లో 7 గురు టీడీపి తరపున, ఒకరు బిజెపి తరఫున సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్టాండింగ్ కమిటీలోని పది స్థానాలకు పోటీచేసేందుకు కూటమికి చెందిన కార్పొరేటర్లు పోటీపడుతుండగా వైసీపీ కూడా అదే ఉత్సాహంతో ఉంది. దీంతో ఎవరికి అవకాశం కల్పించాలనేదానిపై నేతల మధ్య కసరత్తు కొనసాగుతోంది. ఇప్పటికే అటు వైసీపీ ఇటు కూటమి తమ తమ అభ్యర్థులతో జోరుగా మంతనాలు రహస్య భేటీలు ఇప్పటికే జరిపింది. దీనికోసం కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు భేటీ అయి చర్చలు జరిపారు. మరోవైపు వైసీపీ కార్పొరేటర్లు కూడా స్టాండింగ్ కమిటీ ఎన్నికలో పోటీచేసి గెలుపు అందుకునే పట్టుదలతో ఉండడం తో సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. సోమవారం నాటికి వైసీపీ కార్పొరేటర్లు 8 మంది, ఒక బిజెపి, 9 మంది టీడీపి, ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం కూడ మరికొందరు నామినేషన్లు దాఖలు చేస్తారని రెండు పక్షాలు ఆశిస్తున్నాయి.

## విశాఖ పోలీసులపై పెరుగుతున్న దాడులు - తాజాగా ఎంవిపి బ్లూ కోట్ కానిస్టేబుల్ పై దాడి



విశాఖ క్రైమ్, జూలై, 29, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీసులపై దాడులు పెరుగుతున్నాయి .. విధుల్లో ఉన్న ఖాకీలపై గంజాయి,మద్యం మత్తులో ఉండే వాళ్ళు దాడులకు ఎగబడుతున్నారు.. విశాఖ నగరంలో ఈ మధ్య వరుసగా పలు ఘటనలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే .. తాజాగా ఎంవిపి పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ పై వ్యక్తి దాడి చేసాడు.. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎంవీపీ పోలీసుస్టేషన్ పరిధిలో గల ఆదర్శనగర్ లో భార్య భర్తల వివాదం చోటు చేసుకుంది. దీంతో బాధితురాలు కనకమహాలక్ష్మీ 112 కి ఫోన్ చేశారు. కాల్ ఆధారంగా విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ రాజు నాయుడు ఘటనా స్థలానికి చేరుకొని వినయ్ అనే యువకుడిని మందలించాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న వినయ్ కానిస్టేబుల్ రాజు నాయుడును తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఎంవీపీ పోలీసులు వినయ్ ను అదుపులోకి తీసుకున్నారు.

# రామతీర్థం దేవస్థానం అభివృద్ధే లక్ష్యం

## రామతీర్థంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే లోకం మాధవి



నెల్లిమర్ల,జూలై 29 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఆమె సోమవారం దేవస్థానాన్ని సందర్శించారు. అలాగే సీతారాములను, ఉమాసదాశివస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చుట్టూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా పరిశీలించారు. ప్రధానమైన సమస్యగా ఉన్న దుకాణాల సముదాయంతో పాటు ఆక్రమణల విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ స్థానిక పరిస్థితులను ఆమెకు వివరించారు. దేవస్థానం ఎదుట దుకాణాలను దశాబ్దాల కాలం నుంచి నడుపుతున్నారని వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని ఆమెకు సూచించారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రామతీర్థం దేవస్థానానికి చరిత్ర ఉందని అన్నారు. ఏటా లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారని అన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, సర్వే, దేవాదాయ శాఖల అధికారులతో కూడా త్వరలో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి సమగ్రంగా చర్చించనున్నట్లు చెప్పారు. ఆక్రమణలు తొలగించడం ఆవశ్యకమైతే దుకాణ దారులకు అన్యాయం జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలుచేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ నాయకుడు లోకం ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడరవిశేఖర్ టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్య నారాయణ, అవనాపు సత్యనారాయణ,అట్టాడ శ్రీధర్ (బుజ్జి), గురాన చక్రి,జనసేన నాయకులు హరి,రవ్వా నాని, ఎంఎంనాయుడు, అంబళ్ల అప్పలనాయుడు, నల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్వాదీనం.. వ్యక్తి అరెస్టు



సాలూరు, జూలై 29 ప్రభాతవార్త : మండలంలో ఉన్న దళాయివలస గ్రామ శివారులో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని రూరల్ ఎస్.ఐ. ఎం.వెంకటరమణ స్థానిక విలేకరులకు తెలియజేశారు. సోమవారం ఉదయం ఆయన అందించిన వివరాలు ప్రకారం సిబ్బందితో రెగ్యులర్ తనిఖీలలో నిర్వహిస్తుండగా దళాయివలస గ్రామ సరిహద్దుల్లో ద్విచక్ర వాహనంపై మచ్చ జమ్మయ్య అనే వ్యక్తి నాటుసారా తరలిస్తున్నాడని తెలిపారు. అతని వద్ద నుంచి 90 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకుని వాహనాలు సీజ్ చేస్తామన్నార. ఆ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలకు ప్రాధాన్యత



రామభద్రపురం, జూలై 29 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక సిహెచ్‌సి వైద్యాధి కారి డాక్టర్ దిలీప్‌కుమార్ శిరీష అన్నారు. గురు వారం ఆసుపత్రిలో చేరిన వివిధ గ్రామాలకు చెందిన గర్భిణీలు నూకమ్మ గౌరీశ్వరి దీప్తులకు ప్రసవాలు చేయించారు. ఇటీవల పిహెచ్‌సిలో ప్రసవాలు బాగా తగ్గుముఖం పట్టాయని ఆసుపత్రి ప్రసవాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాప్ నర్స్ ఆదిలక్ష్మి, అప్పలకొండ, హెల్ సూపర్‌వైజర్ నడిమింటి వాసుదేవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# తోండ్రంగి పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనం



గరివిడి, జూలై 29 ప్రభాతవార్త : మండలంలోని తోండ్రంగి జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలోని పలువురి దాతల సహకారంతో సుమారు 300 మంది విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడలి రమేష్‌కుమార్ చెప్పారు. గ్రామానికి చెందిన బలగం వెంకటరావు, బలగం శ్రీను, మరికొందరు గ్రామ పెద్దల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు కోడి మాంసం, స్వీట్లుతో తిథి భోజనం ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, హెచ్‌ఎం కడలి రమేష్‌కుమార్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో నెం.85పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి



మక్కువ జూలై 29 ప్రభాతవార్త : ప్రభుత్వ వైద్యుల ఫీజు ప్రవేశం కోసం తెచ్చిన ఇన్సర్వీస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 85పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వ వైద్య సంఘం సోమవారం టీడీపీ అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. జివో నెంబర్ 85ను వెనుక్కి తీసుకుని ఇన్ సర్వీస్ కోటాను మునుపటి లాగానే ఉంచాలని ఇది సాధించేవరకు తాము పోరాడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం, అనకాపల్లి, విశాఖపట్నం, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ ఎంపీ పుట్టిన రోజు వేడుకలు



లక్కవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త : విశాఖ ఎంపి భరత్ పుట్టినోజు వేడుకలు రంగరాయపురం గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాంప్రసాదుల ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కరడ్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కేకు కట్ చేసి శ్రీ భరత్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన నిత్యం సంతోసంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీభరత్ ఎంతో గొప్ప విలువలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు రంగరాయపురం సర్పంచ్ రామలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ఎల్‌కోట జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్.కె ఫిరోజ్, టీడీసీ మండల పార్టీ అధ్యక్షుడు సి.హెచ్ మల్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భోజనాలతో ముగిసిన విద్యా వారోత్సవాలు



మెరకముడిదాం, జూలై 29 ప్రభాతవార్త : మండలంలో శిక్షా సప్తాహ్ (విద్యావారోత్స వాలు)లో భాగంగా బడి పిల్లలకు సోమవారం దాతల సహాయంతో బోజనాలను ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారు. ఈ బోజనాలను నిర్వహించేందుకు అధిక సంఖ్యలో దాతాలు ముందుకువచ్చారు. యదావిధిగా మధ్యాహ్న బోజన పథకం ద్వారా అందించే మెనూతో పాటు దాతాలు ఇచ్చే స్వీట్లు, చెకెన్, పండ్లు, బిర్యాని, పులిహోరాలను విద్యార్థులు అరగించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలలో సహపంక్తి భోజనం చేశారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. పలువురికి గాయాలు

రామభద్రపురం, జూలై 29 ప్రభాతవార్త : మండలంలోని మిర్తివలస గ్రామ శివారులో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడటంతో రోడ్డు ప్రమాదం జరిగింది. మిర్తివలస గ్రామానికి చెందిన గులివిందుల సాయి (20) మోటారు సైకిల్‌పై మిర్తివలస జంక్షన్ వైపు వెళుతుండగా తారాపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పొట్టంగి రామూర్తినాయుడు (22), సింగారపు లక్ష్మీశ్రీపతినాయుడు (18) మరో బైకుపై వస్తూ ఢీ కొనడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అందులో రామూర్తినాయుడు పరిస్థితి విషమింగా ఉండటంతో విజయనగరం మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రణాళికలు సిద్ధం చేయాలి : ఎమ్మెల్యే కళా వెంకట్రావు



చీపురుపల్లి, జూలై 29 ప్రభాతవార్త : గ్రామీణ రోడ్లు నీటి సరఫరా అభివృద్ధి పనులపై ప్రణాళిక సిద్ధం చేయాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అధికారులను ఆదేశించారు. సోమవారం చీపురుపల్లిలో రహదారులు నీటి సరఫరాకి సంబందించిన అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పని చేయాలని కోరారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో అన్ని గ్రామాలకు సంబందించి రహదారులు ఏవిధంగా ఉన్నాయి, రహదారులు నిర్మించాల్సి న గ్రామాలను, తక్షణమే గుర్తించి, దారుల నిర్మాణానికి అవసరమైన నిధులు అంచానాలను, ప్రనాఇకలను సిద్ధం చేయాలని కిమిడి కళా వెంకట్రావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ, డిఈలు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ 12 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే

బొబ్బిలి, జూలై 29 ప్రభాతవార్త : బొబ్బిలినియోజకవర్గం తెర్లాం మండలం నెమలాంగ్రామంకు చెందిన బాదితునికి సిఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు చేతులు మీదుగా అందజేసారు. నేడు అమరావతి సెక్రటేయిట్‌లో ఎమ్మెల్యే బొమ్మరిల్లు శ్రావన్‌కుమార్‌కి శస్త్రచికిత్స అవసరం అగు 12లక్షలరూపాయులు చెక్కు తన తండ్రి బొమ్మరిల్లు చంద్రమౌళికి బేబినాయన అందజేసారు. ఈవిషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించి 12లక్షలు మంజూరిచేసినందకు అభినందన తెలియజేసారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి : జిల్లా జడ్జి



మెంటాడ, జూలై 29 ప్రభాతవార్త : మండలంలోని సోమవారం విద్యార్థులు మంచి సత్ప్రర్తనతో పాటు నైతిక విలువలు పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యా సేవా అధికారిణి కె.విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన మెంటాడలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు వ్యవసనాలకు బానిసై తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని విద్యార్థులకు సూచించారు. మంచిని గ్రహించాలని మోరల్ వాల్యూస్ నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో కె.మోహనరావు, జిసిడిఒపి మాలతి, పి.శారద, పాఠశాల ప్రత్యేక అధికారిణి అడ్వకేట్లు వాగ్దేవరావ్, వాసు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన వంటలు పెట్టాలి



దత్తిరాజేరు, జూలై 29 ప్రభాతవార్త : దత్తిరాజేరు ప్రభుత్వ ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదివి విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాలు వండి పెట్టాలని మండలంలోని అనిన ప్రభుత్వ పాఠశాలలో టీడీపీ నాయకులు వైసిసి నాయకులు పాల్గని పథకాన్ని ప్రారంభించారు. పిల్లలకు స్వీట్లు పెంచిపెట్టి వారితో కలిసి కూర్చొని భోజనాలు చేశారు. పెదమానాపురం హైస్కూలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, టీడీపీ మహిళా అధ్యక్షురాలు గేదెల మంగవేణి, ఇంగిలాపల్లి యూపి స్కూల్లో శిక్ష సప్తాహ్ ఏడవ రోజు కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల యూనిట్ ఇన్‌చార్జి డాక్టర తాడ్డి రవి వైసీపీ నాయకులు గర్బాపు శ్రీనివాస్ విద్యార్థులకు స్వీట్లు తినిపించి శుభదిన్ భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెరుగైన వ్యవసాయ సాగుకు అవగాహన సదస్సులు



పాచిపెంట, జూలై 29 ప్రభాతవార్త : మెరుగైన వ్యవసాయ సాగుకు అవగాహన సదస్సు లు ఎంతో దోహదపడతాయని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని చోడి పంటపై పొలంబడి నిర్వహణపై పెద్ద కందూరు, శతాబి, రాయివలస, ఇప్పలవలస గ్రామాలలో 30 మంది రైతులకు 14 వారాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. చోడిపంటపై ఖర్చులు తగ్గిస్తూ అధిక దిగుబడులు సాధించే విధంగా శిక్షణ ఉంటుందన్నారు. పొలంబడిలో పాల్గొన్న రైతులకు ఇండి గాప్ సర్టిఫికేట్లు జారీ చేయడమే కాకుండా అసైన్డ్ మార్కెటింగ్ విధానాన్ని కూడా నేర్పించి రైతులను ఆయా పంటలు పండించడంలో నిష్ణాతులుగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎలు భారతి, కిరణ్, ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, రాజు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్ భగ్నం : సిపిఐ, సిపిఎం నేతల అరెస్టు



పార్వతీపురం, జూలై 29 ప్రభాతవార్త : శివ్వాం గ్రామానికి సంబందించిన దళితుల భూ సమస్య పరష్కారం చేయాలని దళితులపై దాడి చేసిన పెత్తందారులను అరెస్టు చేయాలని కోరుతూ జులై 15వ తేఈ నుంచి జూలై 28వ తేదీ వరకు 15 రోజులు పాటు ప్రజాసంఘాల ఆర్యంల రిలే నిరాహారీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో సోమవారం ప్రజా సంఘాలు సిపిఎం సిపిఐ నాయకులు మద్దతుతో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి అనుమతులు లేవని పోలీస్‌శాఖ సంఘం నాయకులను, సీపీఎం, సిపిఐ నాయకులను అడ్డుకుని అరెస్టు చేయడం జరిగిందని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో గిరిజనులు, దళితులు, బీసీ వర్గానికి చెందిన రైతులు భూ సమస్య చాలా త్రీవంగా ఉందని కాబట్టి వెంటనే రెవెన్యూ అధికారులకు స్పందించి జిల్లాలో భూ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వస్తున్న తమ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం ఆర్డీవో హేమలత నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చూస్తామని హామ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ ప్రజా సంఘ నాయకులు, సిఐటియు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలి



చీపురుపల్లి, జూలై 29 ప్రభాతవార్త : ప్రాథమిక స్థాయి నుంచి ప్రతి విద్యార్థి పాఠశాలల వారీగా ఉత్తమ ఫలితాలను కనబరచాలని చీపురుపల్లి మండల గొల్లలములగాం పంచాయతీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గడి సన్యాసప్పలనాయుడు కోరారు. సోమవారం నాడు గొల్లల ములగాం పాఠశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పథకాలను అందజేయనున్నామన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉత్తమ ఫలితాలను కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వారోత్స వాల్లో భాగంగా మధ్యాహ్న భోజనంలో స్వీట్లు, పండ్లు అందజేసి విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు గడే సత్యనారాయణ, గంట్యాడ శ్రీను, కక్కి బీమరాజు, గొర్లె బోగియ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సహపంక్తి భోజనాల సందడి



గజపతినగరం, జూలై 29 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఈ నెల 22 నుంచి జరుగుతున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమాలు ముగిశాయి. చివరి రోజైన సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో సహపంక్తి థిథి భోజనాలు సందడిగా సాగాయి. స్తానిక ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సహపంక్తి భోజనాలలో ఎంఇఒ ఎస్.విమలమ్మ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. అలాగే విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఈ సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిప్పాడ రమేష్‌కుమార్,మీసాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# కూటమి ప్రభుత్వంలో అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది

## - దన్నానపేట సంఘటనను ఉదహరించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, జూలై 29 ప్రభాతవార్త ప్రతినిధి : కూటమి ప్రభుత్వంలో అధికారులపై ఒత్తిడి పెరుగుతోందని, పర్యవసానంగానే వైసిపి సానుభూతి పరులపై దాడులు జరుగుతున్నాయని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. ఇందులో భాగంగానే నెల్లిమర్ల మండలం దన్నాన పేటలో జరిగిన సంఘటనను ఆయన ఉదహరించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ఇలాంటి కక్ష సాధింపు చర్యలను ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. భయపెడితే భయపడి పారిపోవమని స్పష్టం చేశారు. కిందిస్థాయి అధికారులు స్థానిక నాయకుల ఒత్తిళ్ల మేరకు వైసిపి సానుభూతి పరులపై దాడులకు తెగబడుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉద్యోగాలు తీసేస్తున్నారని, అనైతికంగా బదిలీలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఏ అధికారిని అడిగినా తాము చేయగలిగింది ఏమీ లేదని, ఒత్తిళ్ల మేరకే ఇదంతా చేస్తున్నామని చెబుతున్నారని చిన్నశ్రీను పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు, ఉదంతాలు ఎప్పుడూ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన సంఘటనలు ఎప్పుడూ లేవని పేర్కొన్నారు. కనీసం ఇప్పటికైనా ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని ఆదేశించాల్సిందిగా చిన్నశ్రీను ఉమ్మడి జిల్లా కలెక్టర్లను కోరారు.

# సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే



కురుపాం, జూలై 29 ప్రభాతవార్త : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం ఎంపిపి శెట్టి పద్మావతి అధ్యక్షతన వెలుగు కార్యాలయం వద్ద జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపిటిసిటిలు పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని పెచ్చులు పడుతూ వర్షానికి కారుతున్నాయని వాటిలో విద్యార్థులు చదువులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చదివించాల్సి వస్తుందని వాటి స్థానంలో నూతన భవనాలు మంజూరు చేయాలని ఎంఈఒక కోరారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు మాట్లాడినప్పుడు ఎమ్మెల్యే జగదీశ్వరి గుమ్మడిగెడ్డ కెనాల్ జంగిల్‌ను ఎప్పుడు తొలగిస్తారని ఇంతవరకు కాలువలో పూడికలు తొలగించకపోతే ఎప్పుడు రైతులకు నీరు అందుతుందని ప్రశ్నించారు. గుజ్జవాయి సర్పంచ్ గుజ్జువాయి డ్యాం ద్వారా 200 ఎకరాలకు సాగునీరందుతుందని నేటికీ 70 సంవత్స రాలు అవుతున్నప్పటికీ డ్యాంల కనీసం పూడిక తీతలు కూడా తీయలేదని షట్టర్లుపాడైన మరమ్మతులు చేపట్టకపోవడం నీరు అనేది అక్కడ నిల్వ ఉండక రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. వర్షకాలం నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో ఎక్కువ మలేరియా, టైపాయిడ్ వ్యాధులతో ప్రజలు బాధపడుతూ మరణాలు కూడా జరుగుతున్నాయని కాబట్టి ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలు వ్యాదులు బారిన పడకుండా ఉండేలా వైద్య సిబ్బందిని చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఎస్.అప్పారావు, జడ్పీటీసీ జి.సుజాత, జిల్లా కోప్షన్ సభ్యుడు షేక్ నిషార్, వైస్ ఎంపిపిలు అన్నాజీరావు, రంగారావు, అన్ని శాఖ మండల అధికారులు మండలంలో గల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



శృంగవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త : కాలుష్య కోరల్లో దేశం కూరుకుపోయిందని అందువల్ల పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీశాఖాధికారి దాసరి సత్యం తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని మమంతి కౌముది గ్లోబల్ పాఠశాల అధినేత శాంతి మోహంతీ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ కౌముది పాఠశాల నుంచి దేవిబొమ్మ జంక్షన్ వరకు విద్యార్థులతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంరద్భంగా ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని ప్లాస్టిక వస్తువులను నిషేధం జలవనరులను కాపాడుకుందామని, గ్రీన్ ఇండియా సెప్ ఇండియా తదితర అంశాలతో కూడిన ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ భరత్‌కుమార్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కొళాయి పనులకు శంకుస్థాపన



లక్కవరపుకోట, జూలై 29 ప్రభాతవార్త : మండలంలోని ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. సోమవారం ఎల్.కోట మండలం రంగరాయపురం గ్రామంలో ఇంటింటి కొళాయి పనులకు ఆమె టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 90 కోట ఖర్చుతో తాటిపూడి నీటిని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా అందించేందుకు జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇప్పటికే పలు మండలాల్లో పనులు ప్రారంభమయ్యాయని ఎల.కోట మండలంలో 15.60 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపార. రంగారాయపురం, వెంకన్నపాలెం గ్రామాలకు మొత్తంగా 41.8 లక్షలు ంటింటి కొళాయిలకు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.రామలక్ష్మి, గ్రామ పెద్దలు జగన్నదొర, రామలాల్, వైస్ సర్పంచ్ జి.శ్రీను, వార్డ్ మెంబర్స్ వివిధ మండలాల టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ



మెంటాడ, జూలై 29 ప్రభాతవార్త : మండలపరిషత్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షుడు రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయానికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు, ఇకెవైసిపై అడిగి తెలుసుకున్నారు. వ్వసాయశాఖ అధికారినిపై సభ్యుల ఫిర్యాదు మేరకు మందలించారు. జల జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సౌకర్యాలు సిసి రోడ్లు, బిటి రోడ్లు, హౌసింగ్, విద్యుత్‌శాఖ అలసత్వంపై, ఆరోగ్యశాఖ, శానిటేషన్ గ్రామాలలో పారిశుద్ధ్య పనులు వివిధ శాఖల పనితీరుపై అడగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ సమస్లఉ ఎక్కువగా ఉన్నాయని విద్యుత్‌శాఖ అసమర్థత వలన కొందరు ప్రాణాలు పోవడం జరిగిందని కొనిన గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని వాటిని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. మంత్రి గుమ్మిడి సంద్యారాణి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేపట్టామన్నారు. మండలంలో ముఖ్యంగా తాగునీరు, రహదారుల నిర్మాణాలను జరిగే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరి ఇబ్బందులు తలెత్తినా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధఒఉడు పి.దుర్గా, సారిక ఈశ్వరరావు, జడ్పీటీసీ లంక సన్యాసప్పలనాయుడు, ఎంపిటిసిలు, ఎంపిడిఒలు, పంచాతీ అధికారి విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి : డిఎల్‌పిఓ



**సంతబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయం పరిధిలోని ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి. రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలపై ఆయా పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించి మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, హౌస్ టాక్స్ ప్యూరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. సంతబొమ్మాళి, నౌపడ మేజర్ గ్రామపంచాయతీలతో పాటు బోరుభద్ర, హెచ్‌ఎన్‌పేట పంచాయతీలలో పారిశుధ్యంను మెరుగు పర్చడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి ఎ.గోపాలరావు పంచాయతీ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, ఏ.మధుకేశ్వరరావు, కె.పి.సి.హెచ్.వి.బి.రాజు, జి.విజయ్ కుమార్, ఎస్.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**పాతపట్నం, జూలై 29 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఆగస్టు 4, 5 తేదీల్లో జరగనున్న కారణంగా పాటపట్నం ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నందు ఆదివారం జూనియర్ సాఫ్ట్ టెన్నీస్ ఎంపిక జరిగింది. ఈ ఎంపికలు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎంపికల్లో వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు 30 మంది బాలురు, 25 మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో ఎంపికైన వారు కె.వంశీ, ఆర్.బాలాజీ, వి.మహేష్, జె.వికాస్, జె.రాము, బి.ఋషి, జి.పవన్, ఆర్.హరిప్రసాద్, పి.యోగి, ఆర్.హారిక, ఎం.త్రివేణి, టి.యమున, పి.నాగమణి, వి.త్రివేణి, నాగు, కె.దీక్షత, ఐ.కావ్య, లక్ష్మీప్రియ, బి.గోపమ్మలు ఎంపికైనట్లు టెన్నీస్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఎంపికల సెలక్షన్‌లో అసోసియేషన్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వై.శేఖర్‌బాబు, జె.కృష్ణ, జె.శ్రీను, బి.లోకేష్, సుజాత, దుర్గమ్మ, అధ్యక్షులు జి.అప్పన్న, డి.లక్ష్మీనారాయణ, డి.లక్ష్మణరావు, కె.రాంబాబులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య ఎంతో కీలకం : ఎమ్మెల్యే బెందాళం



**ఇచ్ఛాపురం, జూలై 29 ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ దశలో విద్య ఎంతో కీలకమని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, నియోజకవర్గానికి పేరు తీసుకు రావాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. కాలేజీ ఆవరణలో ఖాళీస్థలంలో ఆకతాయిలు కుర్ర చేష్టలు చేస్తుండడంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు, అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, జనసేన నాయకులు దాసరి రాజు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, 3వ వార్డు కౌన్సిలర్ తెలుగుదేశం యువ నాయకులు పత్రి తవిటయ్య, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, కాళ్ల జయదేవ్ యాదవ్, తిప్పన దుర్యోధనరెడ్డి, నాగరాజుపాత్రో, లోపింటి పద్మనాభం, సాడి సహదేవ రెడ్డి, రెయ్యి జానకిరావు, దక్కత కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెస్ట్ లెక్చరర్లను, కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యే అశోక్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఓ పక్క వైద్యం.. మరోపక్క సమాజ సేవ..!

### - ట్రూ హ్యాండ్స్ స్థాపించి నిరుపేదలకు వెలలేని సేవలు

### - రెండింటికి న్యాయం చేస్తున్న డాక్టర్ కృష్ణంరాజు



**కంచిలి, జూలై 29 ప్రభాతవార్త :** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కంచిలి, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో వైద్యపరంగా, సేవాపరంగా ఆయన పేరు తెలియని వ్యక్తులు ఎవరూ లేరు. కొంతకాలం క్రితం కంచిలి గ్రామానికి వచ్చి చిన్న గదలో వైద్య ప్రాక్టీస్ చేపట్టారు. తర్వాత రాను రాను కొంత మంది నిరుపదేలకు వైద్యపరంగా తనవంతు సాయం చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. అలా కొంత కాలంలో నిరుపేదలకు ఆయన దేవుడిగా కొలవబడ్డారు. తర్వాత వైద్య వృత్తి కాకుండా సమాజ సేవపై దృష్టి సారించి ట్రూ హ్యాండ్స్ పేరిట ఒక సేవా సంస్థ స్థాపించి ఎక్కడైనా ఏ విధంగానైనా ఆర్థిక సహాయం కావాలంటే వెంటనే తోటి మిత్రులతో కలిసి ఆ గ్రామంలో పెద్దల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇప్పటి వరకు చాలా మండలాల్లో ఎంతో మొత్తంలో స్నేహితులతో కలిసి ఆర్థిక సాయం చేస్తూ ప్రతి ఒక్కరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. నిరుపేదలకు అత్యవసర వైద్యం నిమిత్తం ఉచితంగా అంబులెన్స్‌లు కూడా ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ మందితో కలిసి సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన 'ప్రభాతవార్త'తో తెలిపారు.

## చోడవరం ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తహ కార్యక్రమం



**జలుమూరు/నరసన్నపేట, జూలై 29 ప్రభాతవార్త :** నరసన్నపేట మండలం చోడవరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం హెచ్‌ఎం రాజాపు దమయంతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైంది. శిక్షా సప్తహ కార్యక్రమం చివరిరోజు సామాజిక భాగస్వామ్య దినోత్సవంగా జరుపుకున్నారు. శుభదిన్ భోజన్ దాత అడపా రజనీకాంత్ మరియు గ్రామ సర్పంచ్ ప్రతినిధి అడపా రవి హాజరయ్యారు. రజనీకాంత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు మా ఆర్థిక సహాయ సహకారాలు ఎప్పుడూ పాఠశాలకు ఉంటాయని అన్నారు. భోజనాలకు మరియు విద్యార్థుల నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లుకు సుమారు 16వేల రూపాయలు ఖర్చు చేశారు. పిల్లల చదువు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఏవైనా ఉంటే మేము తప్పనిసరిగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది కూడా హాజరయ్యారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు, ఏకో క్లబ్ సభ్యులు, యూత్ 200 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా రజనీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి 300 రూపాయలు విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల ఇచ్చారు. అడపా రవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలతో పాఠశాలకు మంచి సత్సంబంధాలు ఏర్పడతాయన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షా సప్తహ్ కార్యక్రమాలు



**సంతకవిటి, జూలై 29 ప్రభాతవార్త :** మండలంలోని సిరిపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం శిక్షా సప్తహ్ ఏడు రోజుల కార్యక్రమంలో అఖరి రోజున పాఠశాలలో తిథి భోజనం ఏర్పాట్లు గ్రామంలోని దాతల యొక్క సహకారంతో శుభదిన భోజన కార్యక్రమం 110 మంది విద్యార్థులకు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సిహెచ్.భాస్కరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పులిహోర, చికెన్, అరటిపండు, స్వీటు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బచ్చ జానకిరావు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సర్వసిద్ధి గౌరీ, మాజీ సర్పంచ్ అరుణకుమారి, విశ్వేశ్వరరావు, పదపాక రమణ పాల్గొన్నారు. ఈ తిథి భోజనానికి దాతలు దాల తిరుపతిరావు, మోయి నారప్పడు, అదపాక ప్రకాశరావు, పోరాడ సింహాచలం, తదితరులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతం కావాలి



**వీరఘట్టం, జూలై 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని ఆ దిశలోనే ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుభదిన్ భోజనాలలో భాగంగా శిక్షా సప్తాహ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ విద్యావిధానంలో భాగంగా విద్యాభివృద్ధికి శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన చెబుతూ, పాలకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు మండలంలో అన్ని చోట్ల తమ కేడర్లంతా పాల్గొని స్వచ్ఛందంగా దాతలుగా మారి విద్యార్థులకు వార తల్లిదండ్రులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం యధావిధిగా కొనసాగుతూ దానితో పాటు అదనంగా దాతలు సహకారంతో బిర్యాని, చికెన్, పులిహోర, స్వీట్లు, పండ్లు వారికి సరఫరా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో అన్ని పాఠశాలలకు జామి లక్ష్మీనారాయణ సొంతంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు బల్ల హరిబాబు, టీడీపీ నాయకులు తూముల రమేష్, పాఠశాల హెచ్‌ఎం సుంబురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీపై రాపిడ్ సర్వే : సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్



**ఆముదాలవలస, జూలై 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజా పంపిణీ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆముదాలవలస సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ డి.అమర్నాథ్ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజాపంపిణీపై నూతన ప్రభుత్వం పలు మార్పులు, చేర్పుల్లో భాగంగా ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ, వాటిలో లోపాలు గుర్తించి సరిదిద్దడానికి ఈ అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల నుంచి రాపిడ్ సర్వే జరుగుతుందన్నారు.

## డీజీపురంలో విద్యార్థులతో టీచర్స్ సహపంక్తి భోజనాలు



**సంతబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త :** శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా 7వ రోజు తిథి భోజన కార్యక్రమం మండలం లోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సహపంక్తి భోజనాలు చేయడం విశేషం. 292 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో రోజువారీ మెనూ ప్రకారం కూరగాయల పులావ్, కోడిగుడ్డు కూర, చక్కితోపాటు కొమ్ము శనగలు కూర, అరటి పండు అదనంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పెట్టారు. అదనపు కూర అరటిపండు ఖర్చును పాఠశాల క్రాఫ్ట్ టీచర్ మార్కండేయులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నా రావు, మురళీధర రాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, రోజా పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో ఘనంగా శిక్షా సప్తహ్



**ఇచ్ఛాపురం, జూలై 29 ప్రభాతవార్త :** మండలం, మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో శిక్షా సప్తహ్ కార్యక్రమం నిర్వహించారు. టి.బరంపురం పంచాయతీ కె.శాసనాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైల కళావతి తన జన్మదినం సందర్భంగా శిక్షా సప్తహ్ విద్యా వారోత్సవాల్లో భాగంగా 7వ రోజు సామాజిక భాగస్వామ్య దినోత్సవం కావడంతో 300 మందికి మధ్యాహ్న బోజనంలో భాగంగా పాయసం అందజేశారు. హెచ్‌ఎం విశ్వనాథం కృతజ్ఞతలు తెలియజేశారు. పంజావీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సహపంక్తి భోజనంలో కాళ్ల శ్రీనివాసరావు విద్యార్థులకు ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నరేంద్రనాద్‌పట్నాయక్, ఉపాధ్యాయులు జ్యోతి, రేణుక, పద్మావతి, వాణి, దేవకి, శ్రీనివాస్‌పూండి, స్వప్నరాణి, మినూచంద్రమండల్, నిలీప్‌పాడి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు కొత్త బస్సులు : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, జూలై 29 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలకు కొత్త బస్సులు కల్పించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం శ్రీకాకుళం నుంచి బత్తిలికి నూతన పల్లెవెలుగు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తామని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా మహిళలక ఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి కొత్త బస్సులను వేయడం జరుగుతుందన్నారు. పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నాటికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అన్న క్యాంటీన్‌ను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూన భానోజీరావు, సంపదరావు మురళీరావు, ఎండ అప్పలనాయుడు, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని నాని, రాడా విజయ్‌కుమార్, జనసేన నాయకులు వీరగొట్టపు బాలమురళి, కూన అప్పలనాయుడు, శెట్టి పద్మ, జీడి ప్రసాద్, బొడ్డేపల్లి లక్ష్మణరావు, ఆర్టీసీ 1వ డిపో మేనేజర్ శర్మ, రెండవ డిపో మేనేజర్ మల్లికార్జున, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నలంద పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి పరీక్షలు



**మెళియాపుట్టి, జూలై 29 ప్రభాతవార్త :** నలంద పబ్లిక్ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికార డాక్టర్ అలేఖ్య మండల విద్యాశాఖాధికారి దేవేందరరావు మరియు పద్మభూషణరావు, స్థానిక ఎస్సై రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 52 మందికి శంకర్ ఫౌండేషన్ వారు ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో నలంద పబ్లిక్ స్కూల్ సిబ్బంది, మండల అధికారులు శంకర్ ఫౌండేషన్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో శుభ దిన్ భోజన్



**జలుమూరు, జూలై 29 ప్రభాతవార్త :** మండలంలోని జలుమూరు కెవిఎన్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, లింగాలవలస, జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్, పాగోడు ఎంపిపి స్కూల్, కెజిబివి పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శుభదిన్ భోజన్ సహపంక్తి భోజనం విజయవంతంగా జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు, సూర్యనారాయణ తెలిపారు. ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ప్రసాదరావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. జలుమూరు పాఠశాల గణిత ఉపాధ్యాయిని కె.నీలవేణి తండ్రి కె.లచ్చుమయ్య, తమ్మినాయుడు పేటకు చెందిన విద్యార్థులకు నాలుగు రకాలైన వంటకాలు, పండ్లు భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రాజాంకు రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని కోరిన ఎంపీ కలిశెట్టి



**రాజాం, జూలై 29 ప్రభాతవార్త :** రాజాం పట్టణం వాణిజ్యపరంగా, పరిశ్రమలు పరంగా చాలా అభివృద్ధి చెందింది. రవాణా విషయంలో ఎగుమతులు దిగుమతులు చేయడంలో ముందున్న ప్రాంతం. ఈ ప్రాంతానికి గత 25 ఏళ్లుగా రైల్వే సౌకర్యానికి నోచుకోలేదు. గతంలో కేంద్రం మంత్రి, రైల్వేబోర్డు స్టాండింగ్ కమిటీ సభ్యులు కింజరాపు ఎర్రన్నాయుడు హయాంలో చాలా సార్లు ఈ ప్రతిపాదన పార్లమెంట్లుఓ ప్రవేశపెట్టారు కానీ అమలు కాలేదు. తర్వాత పార్లమెంటరీ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో కూడా చాలా సార్లు ఈ రైల్వేలైన్ గురించి ప్రస్తావించినా పనులు జరగలేదు. ప్రస్తుతం దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఇప్పుడు జరుగుతున్న వర్షాకాల లోక్‌సభ సమావేశాల్లో విజయనగరం పార్లమెంటరీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శూన్యం గంటా సమయంలో రాజాంకు సంబంధించి రైల్వేలైన్‌పై గళం విప్పారు. అలాగే పాత్రికేయులకు రాయితీ రైల్వేపాస్ సౌకర్యం, టోల్‌గేట్ చార్జీలు మినహాయించాలని ఈ సందర్భంగా కోరారు.

## డ్రగ్స్, మత్తు పదార్థాలపై చర్యలు తీసుకోవాలి

### - ఏఐవైఎఫ్ పోరాటానికి పోలీసులు మద్దతు



**ఆముదాలవలస, జూలై 29 ప్రభాతవార్త :** అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఆముదాలవలస నియోజకవర్గంలో జరుగుతున్న మాదక ద్రవ్యాల వ్యాపారాన్ని అరికట్టాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాలవలస ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలు అరికట్టడంలో చేస్తున్న ఏఐవైఎఫ్ పోరాటానికి మేము సైతం ముందుండి అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని, ఈ మాఫియా పట్ల ప్రజలు, విద్యార్థులు, యువకులు చైతన్యవంతమై సహకరించాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు మాట్లాడుతూ అనేక మార్గాలు, ప్రాంతాల ద్వారా ఆర్టీసీ బస్సుల్లో, ఆటోలలో గంజాయి, మత్తు పదార్థాలు వంటి ప్రమాదకరమైన వ్యాపారం అనేక చోట్ల జరుగుతున్నప్పటికీ వీటిపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టి పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సింహాచలం, కూర్మయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు పంపిణీ



**కోటబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త :** మండలం వంశధార విద్యా సంస్థలో చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థులకు విద్యాసంస్థల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు సోమవారం ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల ప్రథమశ్రేణిలో మార్కులు వచ్చిన వారికి మంచి పారితోషికం ఇస్తానని, కష్టపడి చదివి మంచి భవిష్యత్తును పొందాలని దీవిస్తూ ఈ దస్తులను కానకగా ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డి.వి.రమణమూర్తి, కోట సింహాచలం, శ్రీనివాసరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి మత్స్యకారులు క్షీరాభిషేకం



**రాజాం, జూలై 29 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో హామీ అమలులో భాగంగా మత్స్యకారుల జీవనోపాధికి గుదిబండగా మారిన 217 జీఓ రద్దుపై రాజాం పట్టణంలో చిన్న చెరువు గట్టుపైన మత్స్యకారుల మండల అధ్యక్షులు బెహరా తవుడు ఆధ్వర్యంలో మత్స్యకారులు సంబరాలు చేస్తూ చంద్రబాబు, అచ్చెన్నాయుడు, కొండ్రు మురళీమోహన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ నాయకులు ఉరిటి సురేంద్ర పాల్గొన్నారు.

## రమణమూర్తి దంపతులకు ఘనంగా పౌరసన్మానం



**సంతబొమ్మాళి, జూలై 29 ప్రభాతవార్త :** గ్రామంలో ఐక్యత పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషి, పలు సేవా కార్యక్రమాలు చేసిన సామాజిక కార్యకర్త తంగి రమణమూర్తి దంపతులకు సోమవారం పౌరసన్మానం ఘనంగా జరిగింది. మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన రమణమూర్తి పలు సేవా కార్యక్రమాలు ముందుండి నడిపారు. ఇటీవల స్థానిక కెజిబివి పాఠశాలకు నెలరోజులకు పైగా తాగునీటిని తన సొంత ఖర్చులతో ఉచితంగా అందించారు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌కు తదితర అంశాలలో గ్రామస్తులు సహకారంతో పూర్తి చేయించారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ పౌర సన్మానంలో మండల విద్యాశాఖాధికారులు చిన్నవాడు, అర్జునుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రమణమూర్తి సేవలు మరువలేనివన్నారు. ఈ పాఠశాల కోసం మరో అదనపు గది ఏర్పాటుకు కృషి చేయాలని ఎంఈఓలు కోరారు. దీనిపై సన్మాన గ్రహీత స్పందించి మాట్లాడుతూ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి ఈ సమస్య తీసుకుని వెళ్లి గ్రామస్తుల సహకారంతో అదనపు గది నిర్మాణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోనే లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, బి.సావిత్రమ్మలు, గేదెల శివారెడ్డి, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 30న అకుమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ ఐపీఓ

**గార, జూలై 29 ప్రభాతవార్త :** అకుమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా కంపెనీ ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) జూలై 30న ప్రారంభమై ఆగస్టు 1న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ తేదీ జూలై 29గా ఉంటుంది. ఈ ఇష్యూకి సంబంధించి ఒక్కో షేరు ధర శ్రేణి రూ.646 నుంచి రూ.679 వరకు ఉంటుంది. కనీసం 22 షేర్లకు అటుపైన 22 షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఈ ఇష్యూలో భాగంగా రూ.680 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రస్తుత షేర్ హోల్డర్లు 1,73,30,435 షేర్ల వరకు విక్రయించనున్నారు. అలాగే అర్హత గల ఉద్యోగుల కోసం రూ.15 కోట్లు విలువ చేసే షేర్లు కేటాయించబడ్డాయి. తాజాగా జారీ చేసిన షేర్ల ద్వారా సేకరించిన నధులను నిర్దిష్ట రుణాలను తిరిగి చెల్లించేందుకు, అనుబంధ సంస్థలైన మ్యాక్స్‌క్యూర్ న్యూట్రావెడిక్స్ లిమిటెడ్ మరియు ప్యూర్ అండ్ క్యూర్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ రుణాల చెల్లింపునకు, కంపెనీ అంతర్గత వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, ఇతరత్రా సంస్థల కొనుగోలు ద్వారా వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు, ఇతరత్రా కార్పోరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించుకోంది.

30-7pg10.qxd:30-7pg10.qxd 1/1/02 5:38 AM Page 1






# మేజర్ లీగ్ క్రికెట్ విజేత వాషింగ్టన్ ఫ్రీడం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక మేజర్ లీగ్-2024 ఎడిషన్ టైటిల్‌ను వాషింగ్టన్ ఫ్రీడం కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై 96 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఫ్రీడం ఘన విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ప్లేయర్లు స్టీవ్ స్మిత్ 52 బంతుల్లో 88 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సర్లను చేసి మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేసింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 22 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, 4 సిక్సర్లతో ఆఖర్లో చెలరేగి ఆడాడు. సీజన్ ఆద్యాంతం భీకర ఫామ్‌లో ఉండిన ట్రవిస్ హెడ్ ఈ మ్యాచ్‌లో 9 పరుగులకే ఔటయ్యాడు. ఆండ్రిన్ గౌస్ 14 బంతుల్లో 21 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, ముక్తార్ అహ్మద్ 9 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్ చేసి నాటౌట్‌గా ఫర్వాలేదని పించారు. యూనికార్న్స్ బౌలర్లలో కమిన్స్ 2 వికెట్లు, హసన్ ఖాన్, హారీష్ రోఫ్, డ్రైసన్‌డేల్ తలో వికెట్ పడగొట్టారు. కాగా 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యూనికార్న్స్ మార్కో జన్సెన్ (4-1-28-3), రచిన్ రవీంద్ర (4-0-23-0), ఆండ్రూస్ టై (2-0-12-2), సౌరభ్ నేత్రావల్కర్ (4-0-33-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి 16 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది.

## గ్లోబల్ టి 20 టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం

**ఢిల్లీ:** గ్లోబల్ టీ 20 కెనడా టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో అదరగొట్టాడు. కెనడాలో సోమవారం జరిగిన ఈ టోర్నీలో సర్రే జాగ్వర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న స్టోయినిస్ టోరంటో నేషనల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాట్‌తోను, ఆతర్వాత బంతితో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జాగ్వర్స్ స్టోయినిస్ హాఫ్ సెంచరీతో 37 బంతుల్లో 57 పరుగులు, 3 ఫోర్లు, 4సిక్సర్లు చేసి రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. జాగ్వర్ ఇన్నింగ్స్‌లో కైల్ మేయర్స్ 27 పరుగులు, విరన్‌దీప్ సింగ్ 23 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు స్కోరు చేయగా, సునీల్ నరైన్ 2 పరుగులు, బ్రాండన్ మ ఎక్‌ముల్లెన్ 18 పరుగులు, శ్రేయస్ మొవ్వ 4 పరుగులు, మొహమ్మద్ నబీ 13 పరుగులతో పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. టోరంటో బౌలర్లలో రోహిద్ ఖాన్, జునైద్ సిద్దిఖీ తలో 2 వికెట్లు, రొమారియో షెపర్డ్, జతిందర్ పాల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టోరంటో స్టోయినిస్ (3-1-19-3), సునీల్ నరైన్ (3-0-3-3), మొహమ్మద్ నబీ (2-0-6-2), టెన్ లిస్టర్ (3-0-14-1), హర్మీత్ సింగ్ (2.1-0-18-1) దెబ్బకు 17.1 ఓవర్లలో 81 పరుగులకు ఆటౌట్ అయింది. టోరంటో ఇన్నింగ్స్‌లో ఉన్ముక్త్ చంద్ 21 పరుగులు, డస్సెన్ 15 పరుగులు, కిర్టన్ 11 పరుగులు, రోహిత్ పాడెల్ 10 పరుగులతో రెండంకెల స్కోరు మాత్రమే చేయగలిగారు.

## కొత్తగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్

**ఢిల్లీ:** భారత్‌లో త్వరలో మరో కొత్త టోర్నీ ప్రారంభం కాబోతోంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ పేరిట టోర్నీని ఆరంభించనున్నట్లు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అగస్టు ద్వితీయార్థ భాగంలో ఈ లీగ్‌ను మొదలుపెట్టనున్నట్లు పేర్కొంది. మ్యాచ్‌లన్నీ అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపింది. మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నంగా ఢిల్లీ తమ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించనుంది. ఈ టోర్నీలో పురుషులతో పాటు, మహిళా జట్లకు కూడా అవకావం ఇవ్వనుంది. మొత్తంగా 40 మ్యాచ్‌ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేస్తామని వివరించింది. ఇందులో 33 మెన్, 7 వుమెన్ క్రికెట్ మ్యాచ్‌లు ఉంటాయని వెల్లడించింది. ఇక ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తంగా ఆరు జట్లు (మెన్) ఉంటాయని, వీటి కోసం ఫ్రాంచైజీలు 49.65 కోట్ల రూపాయల మేర ఖర్చు చేయవచ్చని పేర్కొంది. ఇందులోని టాప్ 4 బిడ్డర్లు మహిళా జట్లను ఆటోమేటిక్‌గా కైవసం చేసుకుంటాయని వెల్లడించింది, కాగా ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల క్రికెట్ బోర్డులు సైతం టీ 20 లీగ్‌లు నిర్వహిస్తూ స్థానిక ఆటగాళ్ల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమిళనాడు ప్రీమియర్ లీగ్, ఉత్తరప్రదేశ్ టీ 20 లీగ్, ఆంధ్ర ప్రీమియర్ లీగ్, కర్నాటక, పంజాబ్, వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లు పుట్టుకొచ్చాయి.

# మరో కాంస్య పోరులో ఫైనల్‌కు మనూ జోడీ

### రైఫిల్‌లో షూటర్ రమిత, అర్జున్‌కు నిరాశ
### టెన్నిస్‌లో బోపన్న జోడీ ఔట్
### బ్యాడ్మింటన్‌లో అశ్వనీ పొన్నప్ప జోడీ ఓటమి
### పారిస్ ఒలింపిక్స్‌లో కొనసాగుతున్న పతకాల వేట




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం జరిగిన షూటింగ్ ఈవెంట్‌లో భారత్‌కు మరో పతకం దక్కే ఛాన్స్ అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే భారత్‌కు తొలిసారి మహిళల షూటింగ్ సింగిల్స్‌లో కాంస్య పతకాన్ని అందించిన మనూ భాకర్ తాజాగా మిక్స్‌డ్ జోడీలోనూ మరో పతకానికి చేరువలో నిలిచింది. తాజాగా జరిగిన 10 మీటర్ల పిస్టల్‌మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో భారత్ షూటర్స్ మను భాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీ 580 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకుని కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది. ఈ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ మనూ పతకాన్ని సొంతం చేసుకుంటే ఒలింపిక్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును సృష్టించినట్లవుతుంది. కాగా క్వాలిఫికేషన్ పోరులో టాప్-4లో నిలిచిన వారే ఈ ఫైనల్ పతక పోరుకు అర్హత సాధించారు.ఇందులో మొదటి రెండు స్థానాల్లోన ఉన్నవారు గోల్డ్ మెడల్ కోసం పోటీలో దిగుతారు. అక్కడ ఓటమిపాలైతే ఆ ప్లేయరు రజతాన్ని అందుకుంటారు. ఇకమూడు, నాలుగు స్థానాల్లో వచ్చిన వారు కాంస్య పోరు కోసం పోటీ పడతారు. ఇందులో భాగంగా ఈ నెల 30న మనూ జోడీ సౌత్ కొరియా ద్వయంతో పోటీ పడనుంది. అయితే ఇదే విభాగంలో మరో భారత్ జోడీ రిథమ్-అర్జున్ చీమా మాత్రం పదో స్థానానికి పరిమితమైంది.

**రమితకు నిరాశ**

మరోవైపు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో పాల్గొన్న భారత్ షూటర్ రమిత జిందాల్‌కు నిరాశ తప్ప లేదు. సోమవారం జరిగిన ఫైనల్ ఈవెంట్‌లో ఆమె ఏడో స్థానానికి పరిమితమై పతకాన్ని కోల్పోయింది.

**బ్యాడ్మింటన్‌లో అశ్వనీ జోడీ ఓటమి**

ఇక బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీశా జోడీ కూడా ఓటమి పాలైంది. గ్రూప్ దశలో జపాన్ ద్వయం చేతిలో వరుస గేములు కోల్పోయి ఈ విభాగం నుండి పతకాల పోటీ నుండి నిష్క్రమించింది.

**షూటింగ్‌లో అర్జున్ చేతిలో తృటిలో పతకం మిస్**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు తృటిలో మరో పతకం చేజారింది. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్‌లో భారత్ షూటర్ అర్జున్ బాబుటా నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో పతకానికి 1.1 పాయింట్ దూరంలో అర్జున్ నిలిచిపోయాడు. ఓ దశలో గోల్డ్‌మెడల్ రేసులో ఉన్న అర్జున్ ఒత్తిడిలో తప్పిదాలు చేస్తూ 208.4 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయాడు. క్రొయేషియా షూటర్ మిరాన్ మారిసిచ్ 209.3 పాయింట్లతో మూడో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

**టెన్నిస్‌లో నిరాశ పరచిన బోపన్న జోడీ**

ఒలింపిక్స్‌లో టెన్నిస్ విభాగంలో భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న, శ్రీరామ్ బాలజీ జోడీ మొదటి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టింది. సోమవారం జరిగిన తొలి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్, ఎడ్వర్డ్ రోజర్-వాసెలిన్ జోడీ చేతిలో 7-5, 6-2 తేడాతో బోపన్న-శ్రీరామ్ జంట ఓటమి పాలైంది. టెన్నిస్ మెన్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లో నిష్క్రమించడంతో అందరి ఆశలు రోహన్ బోపన్న, శ్రీరామ్‌లపై ఉండేవి. ఇప్పుడు వీరిద్దరూ కూడా వరుస సెట్లలో ఓడిపోయి నిరాశపరిచారు. తొలి సెట్‌లో ఫ్రెంచ్ జోడీకి బోపన్న, బాలాజీ గట్టి పోటీని అందించగా, రెండో సెట్‌లో భారత్ జోడీ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది.

# హాకీ థ్రిలర్

## అర్జెంటీనాతో మ్యాచ్ డ్రా




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హాకీలో థ్రిలర్ చోటు చేసుకుంది. సోమవారం అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో 58వ నిముషంలో కెప్టెన్ హన్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేయడంతో ఇండియా డ్రా చేసుకుంది. చివరి వరకూ వెనుకబడి ఉన్న భారత్‌కు కెప్టెన్ తన గోల్‌తో ఆశను రేపాడు. ఆఖరి నిముషంలో ఇండియా స్కోర్ చేయడంతో 1-1 తేడాతో మ్యాచ్‌డ్రా అయింది. పూల్ బీ హాకీ మ్యాచ్‌లో లాస్ట్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి ఇండియా ముందు భారీ ఆశలు ఉంచాడు. మరో రెండు నిముషాల్లో ఆట ముగుస్తుందన్న సమయంలో ఈ అద్భుతం చోటు చేసుకుంది. ఆరంభంలో అర్జెంటీనా తరపున 22వ నిముషంలో లుకాజ్ మార్టినేజ్ గోల్ చేశాడు. మొదటి నుండి రెండు జట్లు తీవ్రంగా గోల్ కోసం పోటీ పడ్డాయి.కానీ ఓదశలో ఇండియావెనుకంజలో ఉండగా, అర్జెంటీనా దూకుడుగా ఆడింది. ఇండియాకు పెనాల్టీ కార్నర్‌లు వస్తున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది, ఇక ఆట 5 నిముషాల్లో ముగుస్తుందన్న సమయంలో ఇండియా గోల్ కీపర్ శ్రీజేశ్ కూడా రంగంలోకి దిగాడు. కాగా ఈ నెల 27వ తేదీన జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం జరిగిన మ్యాచ్ డ్రా అయిన తర్వాత మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, బెల్జియంతో ఇండియా ఆడనుంది.

**బ్యాడ్మింటన్‌లో క్వార్టర్స్‌కు సాత్విక్-చిరాగ్ జోడీ**

ఒలింపిక్స్‌లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి అదరగొట్టారు. పురుషుల డబ్లుల్స్ క్వార్టర్స్‌లో ఈ జంట అడుగు పెట్టింది. తద్వారా ఓ అరుదైన ఘనతను ఈ స్టార్ జోడీ తమ పేరిట లిఖించుకున్నారు. ఇండోనేషియాకు చెందిన అల్ఫియన్-ఫజార్ చేతిలో 21-13, 21-10 తేడాతో ఫ్రెంచ్ ద్వయం లాబర్-కోర్వీ ఓడిపోవడంతో సాత్విక్-చిరాగ్ క్వార్టర్స్ బెర్త్ ఖరారైంది. కాగా సోమవారం నాటి రెండో మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ జర్మనీ జంట మార్విన్ సీడెల్-మార్క్ లామ్స్ ఫస్‌తో తలపడాల్సి ఉంది. అయితే మార్క్ మోకాలి గాయం కారణంగా ఈ జర్మనీ ద్వయం పోటీ నుండి తప్పుకుంది. ఈ నేపధ్యంలో మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ క్రమంలో క్వార్టర్ ఫైనల్‌కు భారత్ జోడీ చేరాలంటే ఈ నెల 30వ తేదీన ఇండోనేషియా జంటపై తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**దూసుకుపోతున్న లక్ష్యసేన్**

ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ దూసుకుపోతున్నాడు. వరుసగా సోమవారం రెండో గ్రూపు స్టేజి మ్యాచ్‌లో విజయం సాధించాడు. బెల్జియంకు చెందని జూలియన్ కరాగీని వరుస గేమ్‌లలో ఓడించాడు. తొలిసారి ఒలింపిక్స్‌లో ఆడుతున్న లక్ష్యసేన్ గ్రూప్ ఎల్ మ్యాచ్‌లో కరాగీపై గెలుపొందాడు. తొలి సెట్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. ఆఖరిలో పుంజుకున్న లక్ష్య 21-19తో తొలి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. అనంతరం రెండో సెట్‌ను 21-14 తేడాతో అలవోకగా సేన్ కైవలం చేసుకున్నాడు. తన తర్వాత మ్యాచ్‌లో జోనాథన్ క్రిస్టీతో తలపడనున్నాడు.

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం సరికొత్త రికార్డులకు చేరి చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. బ్యాంకింగ్, ఎల్‌అండ్‌టి షేర్ల అండతో ఉదయం దూసుకెళ్లిన సూచీలు, ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 81,908 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,999.75 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీరణకు దిగడంతో చివరికి సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 81,679 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,135.91-81,908.43 పాయింట్ల మధ్య కదలాడింది. అంటే ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడింది. చివరికి 23.12 పాయింట్లు పెరిగి 81,355.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.25 పాయింట్లు పెరిగఇవ 24,836.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.74గా ఉంది.




ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, టెక్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.26 డాలర్లు, బంగారం ఔన్సు 2391 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి.

## ఇపిఎఫ్ఒ-టాటా మోటార్స్ వార్..ఢిల్లీ హైకోర్టులో విచారణ

**న్యూఢిల్లీ, జూలై 29:** ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన ఉద్యోగుల భవిష్య నిధిని ఇపిఎఫ్ఒకు బదిలీ చేసే అంశంపై చట్టపరమైన వివాదంలో చిక్కుకుంది. గతంలో కంపెనీ చెల్లించిన ఇపిఎఫ్ఒ పెన్షన్ ఫండ్‌ను తిరిగి సంస్థ అకౌంట్‌లో జమ చేయాలని కోరుతుంది. అయితే సంస్థలోని ఉద్యోగులు, కంపెనీ ఆర్థికస్థితికి సంబంధించి వివరణాత్మక డాక్యుమెంటేషన్ సమర్పించాలని ఇపిఎఫ్ఒ తెలిపింది. దీనిపై ఇరు సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. ఢిల్లీ హైకోర్టులో ఆగస్టు 8న విచా రణ జరగనుంది. టాటా మోటార్స్ 2019-20, 2020-21, 2021-22 వరుసగా మూడు సంవత్సరాలు నష్టాలను చవిచూసింది. దాంతో యాక్చురియల్ వాల్యుయేషన్ (ఆస్తులు, ఖర్చులను పోల్చి చూసే విశ్లేషణ పత్రం) ద్వారా పెన్షన్ ఫండ్ చెల్లింపులను రద్దు చేయాలని కోరింది. 2019లో కంపెనీ మినహాయింపు పొందిన పెన్షన్ ఫండ్‌ను సరెండర్ చేయడానికి ఇపిఎఫ్ఒకు దరఖాస్తు చేసింది. భవిష్యనిధికి సంబం ధించిన కార్పస్ బదిలీకి ఇపిఎఫ్ఒ అంగీకరించింది. కానీ అధికారులు పెన్షన్ స్కీమ్ వివరాలను కోరుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల పెన్షన్ కార్పస్‌కు సంబంధించిన పత్రాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని అందించాలని ఇపిఎఫ్ఒ కోరుతోంది. గతంలో కంపెనీ సమర్పించిన నగదు బదిలీని అనుమతించడానికి అనవరమయ్యే నిర్దిష్ట ఖాతాల సమాచారం. అస్పష్టంగా ఉందని పేర్కొంది. ఈ అంశం ఆగస్టు 8న ఢిల్లీ హైకోర్టులో విచారణకు రానుంది.




## హెచ్‌డిఎఫ్‌సి కొత్త క్రెడిట్ కార్డ్ రూల్స్..




**ముంబై, జూలై 29:** మధ్యతరగతి బడ్జెట్‌పై ప్రభావం చూపే కొన్ని ఆర్థికపరమైన మార్పులు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎల్‌పిజి సిలిండర్ ధర, క్రెడిట్ కార్డు రూల్స్ వంటివి అందులో ఉన్నాయి. ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి క్రెడిట్ కార్డు నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఇకపై క్రెడ్, చెక్, మోబిక్విక్, ఫ్రీఛార్జ్ వంటి వేదికల ద్వారా అద్దె చెల్లిస్తే ఒకశాతం ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. రూ.15వేలు పైబడి చేసే ఫ్యూయర్ చెల్లింపులకూ ఒక శాతం చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డు హోల్డర్లు ఇకపై టాటా న్యూ యుపిఐ ఐడీతో చేసే లావాదేవీలపై 1.5శాతం కాయిన్లను అందుకుంటారు. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తూ ఉంటారు. గత నెల 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించారు. అంతర్జాతీయంగా ధరలు తక్కువగా ఉండడంతో మరోసారి తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. గూగుల్ మ్యాప్స్ ఫీజు 70శాతం మేర తగ్గించింది. ఈ తగ్గింపు డెవలపర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. సాధారణ పౌరులకు ఈ తగ్గింపు వల్ల ప్రయోజనమేమీ ఉండదు. డాలర్ స్థానంలో రూపాయిలతో చెల్లించే విధానాన్నీ ఆగస్టు 1 నుంచి అమలు చేయబోతోంది. దేశీయంగా ఓలా సంస్థ మ్యాప్స్‌ను ఆవిష్కరించిన వేళ ఈ తగ్గింపు చేపట్టడం విశేషం.

## అదానీ విల్మార్ నికర లాభం రూ.323కోట్లు

**ముంబై, జూలై 29:** అదానీ గ్రూప్ ఎఫ్ఎంసిజి కంపెనీ అయిన అదానీ విల్మార్ తన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ కార్పొరేట్ ఫలితాలు ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నింపాయి. ఎఫ్ఎంసిజి రంగంలో వ్యాపారం నిర్వహిస్తున్న అదానీ విల్మార్ తన ఫలితాలతో అందరికీన అబ్బురపరిచింది. జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ఏకంగా 323 కోట్ల భారీ లాభాన్ని నమోదు చేసింది. అయితే గత యేడాది ఇదే కాలానికి కంపెనీ రూ.38.44 కోట్ల నష్టాన్ని నివేదించిన విషయం విదితమే. వాస్తవానికి అదానీ గ్రూప్ ఈ వ్యాపారాన్ని జాయింట్ వెంచర్ రూపంలో నిర్వహిస్తోంది. ఇది అదానీ ఎంటర్‌ప్రైజెస్, విల్మార్ ఇంటర్నేషనల్ మధ్య కొనసాగుతున్న జాయింట్ వ్యాపారం. దేశంలో అదానీ గ్రూప్ కంపెనీ వంటనూనె విక్రయాలను అదానీ విల్మార్ పేరు కింద నిర్వహిస్తోంది. ఈ బ్రాండ్ కింద సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయాబీన్ నూనె, ఆవాల నూనెను మార్కెట్లో విక్రయిస్తోంది. ప్రస్తుతం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.13,750.04 కోట్లుగా నిలిచింది. ఇది గత యేడాది ఇదే సమయంలో రూ.12,378.83 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ ఎడిబుల్ ఆయిల్ ధరల్లో స్థిరత్వం కారణంగా ఎబిటా అత్యధికంగా యేడాదికి 375 శాతం పెరిగి రూ.619 కోట్లుగా నమోదైంది. ఇక అమ్మకాల విషయానికి వస్తే అదానీవిల్మార్ వంటనూనెల విక్రయం యేడాది ప్రాతిపదికన 12శాతం బలమైన వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికంలో ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల వంటనూనె విక్రయాలను అధిగమించింది. ఆహార అండ్ ఎఫ్ఎంసిజి విక్రయాలు రూ.1500 కోట్లను దాటాయి. కంపెనీ సానుకూల ఆర్థిక ఫలితాలను ప్రకటించడంతో ఇంట్రాడేలో అదానీవిల్మార్ కంపెనీషేర్ల ధర ఎన్ఎస్ఇలో 5.95శాతం పెరిగిరూ.344.45 వద్ద కొనసాగుతోంది. ఇదే క్రమంలో అదానీకి చెందిన అదానీ టోటర్ గ్యాస్, ఎసిసి సిమెంట్స్ షేర్లు కూడా ఫలితాలకు ముందు లాభాల్లో ట్రేడింగ్ కొనసాగించాయి.




## తయారీ కేంద్రంగా భారత్!

**న్యూఢిల్లీ, జూలై 29:** వారానికి 72గంటల పని గురించి చెబుతూ సోషల్ మీడియాలో హాట్ టాఫిక్‌గా నిలిచిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. చైనాను భారత్ అధిగమిస్తుందని పలువురు నిపుణులు చెబుతుంటే, తయారీ రంగంలో ఇండియా చైనాని దాటాలంటే అనేక సవాళ్లను ఎదుర్కోవాలని 'ఇఎల్‌సిఐఎ టెక్ సమ్మిట్ 2024'లో పేర్కొన్నారు. ఇండియా సామర్థ్యం మీద సందేహంగా ఉంది. ఇప్పటికే చైనా ప్రపంచ కర్మాగారంగా మారింది. ఇతరదేశాల్లోని సూపర్ మార్కెట్లు, హోమ్ డిపోలలోని దాదాపు 90 శాతం వస్తువులు చైనాలో తయారైనవే ఉన్నాయి. అవన్నీ భారత్ జిడిపికి ఆరు రెట్లు. కాబట్టి ఈ సమయంలో మన దేశం చైనాను అధిగమిస్తుందని చెప్పడమే సాహసమనే చెప్పాలిఅని నారాయణ మూర్తి అన్నారు. ఐటి రంగ ఎగుమతుల్లో భారత్ వృద్ధి సాధిస్తుండగా, తయారీ రంగం మాత్రం దేశీయ సహకారం, ప్రభుత్వ మద్దతు వంటి వాటి మీద ఆధారపడి ఉంది. కాబట్టి ఇక్కడ లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వాల పాత్ర చాలా కీలకమని నారాయణ మూర్తి అన్నారు. ఇది మెరుగుపడాలంటే ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమాచారం లోపాలను తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపార వేత్తలు మార్కెట్ పరిస్థితులను మెరుగ్గా అంచనా వేయాలి.



## ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జూలై 29:** ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ కంపెనీ షేర్లు 90శాతం ప్రీమియంతో సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపిఒ ఏకంగా రూ.199.50 ధర వద్ద లిస్టింగ్ చేయబడింది. గ్రేమార్కెట్లో ప్రీమియం ధరకు అనుగుణంగా బలమైన అరంగేట్రం జరపడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. ఈ క్రమంలో వాస్తవ గరిష్ట ధర బ్యాండ్ ఇష్యూ ధరను గమనిస్తే రూ.105గా ఉంది. ఆర్ఎన్ఎఫ్ఐ సర్వీసెస్ లిమిటెడ్ ఐపిఒ ఇష్యూ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జులై 22న ప్రారంభమై జులై 24 బెట్టింగ్ వేసేందుకు అందుబాటులో ఉంది. కంపెనీ షేర్లు బిఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో సోమవారం పేలుటు లిస్టింగ్ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో షేర్లు ప్రాఫిట్ బుకింగ్ వల్ల 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ క్రమంలో కొద్దిసేపటికే షేర్ ధర తగ్గి రూ.189.55 వద్దకు పడిపోయింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.70.81 కోట్లను మార్కెట్ నుంచి విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించగా ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనేందుకు కనీసం రూ.1,26,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఐపిఒ 221.49 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ విభాగం 142.62 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత విభాగంలో 140.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో పెద్ద యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.20.03 కోట్లను సమీకరించింది. 2015లో స్థాపించబడిన కంపెనీ ఫైనాన్షియల్ టెక్నాలజీ వ్యాపారంలో ఉంది. భారతదేశం అంతటా బ్యాంకింగ్, డిజిటల్ అండ్ గవర్నమెంట్-టు-సిటిజన్(జిఇసి) సేవలను అందించడంపై దృష్టిపెడుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.